


www.aksharamtelugudaily.com

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

గురువారం 16 నవంబర్ 2023 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా


పేజీలు : 12+12 సంపుటి : 06 సంచిక : 239 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

### ఛత్తీస్‌గఢ్‌లో రేపు రెండో విడత 70 అసెంబ్లీ స్థానాల్లో ఎన్నికలు



## కాంగ్రెస్ అనాలోచిత నిర్ణయం వల్లే 58 ఏండ్లు గోస పడ్డాం : సీఎం కేసీఆర్



**ఎల్లారెడ్డి :** ఉన్న తెలంగాణను ఊడగొట్టిందే కాంగ్రెస్.. ఆ పార్టీ అనాలోచిత నిర్ణయం వల్లే 58 ఏండ్లు గోస పడ్డామని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. ఉద్యమ సమయంలో ఒక్క కాంగ్రెస్ ఎమ్మెల్యే కూడా రాజీనామా చేయలేదు. ఉద్యమంలో మనతో కలిసి రాలేదు. అసెంబ్లీలో రూపాయి కూడా ఇవ్వను అని కిరణ్ కుమార్ రెడ్డి అంటే రోషంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు రాజీనామా చేశారు. కానీ కాంగ్రెస్ ఎమ్మెల్యే ఒక్కడు కూడా రాజీనామా చేయలేదు. వారు నోరు మూసుకున్నారు కాబట్టే 58 ఏండ్లు తెలంగాణ నాశనం కావాల్సి వచ్చింది. మళ్లీ ఇవాళ పెద్ద ప్రమాదం పొంచి ఉంది. అందుకే ఆషామాషీగా ఓటు వేయొద్దు అని కేసీఆర్ అన్నారు.

**ఐదు ఎకరాలు ఉన్న రైతు కోటీశ్వరుడు అయిపోతుండు**

ధరణి, రైతుబంధు ఎత్తేస్తాం.. 24 గంటల కరెంట్‌కు బదులు 3 గంటల కరెంట్ ఇస్తామని కాంగ్రెస్ నేతలు అంటున్నారు... 2లో...

## వాంఖడేలో విరాట్ విశ్వరూపం..

### - సచిన్ రికార్డు బ్రేక్.. వన్డే క్రికెట్లో సరికొత్త చరిత్ర



**ముంబయి :** సచిన్ రికార్డులను బ్రేక్ చేయడం సాధ్యమా..? బ్రేక్ సంగతి పక్కనబెట్టి కనీసం ఆ దరిదాపుల్లోకి అయినా ఎవరైనా వస్తారా..? అన్న అనుమానాలను పటాపంచలు చేస్తూ విరాట్ కోహ్లీ సరికొత్త చరిత్ర సృష్టించాడు. ప్రతిష్టాత్మక వాంఖడే స్టేడియం వేదికగా న్యూజిలాండ్‌తో జరుగుతున్న సెమీఫైనల్ మ్యాచ్‌లో కోహ్లీ.. తాను ఎంతగానో ఆరాధించే సచిన్ టెండూల్కర్ ఎదుటే అతడి రికార్డును బ్రేక్ చేశాడు. వన్డేలలో సచిన్ పేరిట ఉన్న 49 శతకాల రికార్డు (వన్డేలలో) ను ఇటీవలే సమం చేసిన విరాట్.. నేడు మాస్టర్ బ్లాస్టర్ ఎదురుగానే ఆ రికార్డును తుడిచేసి 50వ శతకాన్ని నమోదుచేశాడు. నెల రోజులుగా భారత్‌లో జరుగుతున్న ఈ మెగా టోర్నీలో కోహ్లీ రెండు సెంచరీలు చేసినా మరో రెండు సార్లు దానికి దగ్గరగా వచ్చి ఔటయ్యాడు. ముంబైలో జరుగుతున్న మ్యాచ్‌లో రోహిత్ నిష్క్రమించిన తర్వాత క్రీజులోకి వచ్చిన కోహ్లీ.. ఒక్కో పరుగు కూడగడుతూ 59 బంతుల్లో అర్థ సెంచరీ పూర్తిచేశాడు. అనంతరం దూకుడు పెంచాడు. 2లో...

## రాబోయే రోజుల్లో ప్రాంతీయ పార్టీలదే హవా..

### - 2024 తర్వాత దేశంలో సంకీర్ణ ప్రభుత్వమే : సీఎం కేసీఆర్



**నిజామాబాద్ :** రాబోయే రోజుల్లో ప్రాంతీయ పార్టీలదే హవా ఉంటుంది.. ఈ జాతీయ పార్టీల హవా ఉండదు అని ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టం చేశారు. 2024 తర్వాత దేశంలో వచ్చేది సంకీర్ణ ప్రభుత్వమే.. ఏక పార్టీ ప్రభుత్వం రాదు. అన్ని ఎంపీలు మనం గెలుచుకుంటే బీఆర్ఎస్ తడాఖా అప్పుడు ఢిల్లీలో చూపెడుదాం అని కేసీఆర్ చెప్పారు.. 2లో...

## నాలుగంతస్తుల భవనంలో అగ్నిప్రమాదం.. రెండో ఫ్లోర్ నుంచి కొడుకును విసిరేసిన తండ్రి..!



**న్యూఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలోని శకార్‌పూర్ ఏరియా లక్ష్మినగర్‌లో ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. గత అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో నాలుగంతస్తుల భవనంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. గ్రౌండ్ ఫ్లోర్‌లో మొదలైన మంటలు క్రమంగా నాలుగో ఫ్లోర్ వరకు పాకాయి. ఈ ఘటనలో ఓ 55 ఏళ్ల వృద్ధురాలు ప్రాణాలు కోల్పోయింది. మరో 9 మంది తీవ్రగాయాలతో ఆస్పత్రి పాలయ్యారు. భవనంలో చిక్కుకున్న 25 మందిని అగ్నిమాపక సిబ్బంది సురక్షితంగా వెలికి తీసుకొచ్చారు.అయితే, రెండో అంతస్తులోని కమల్ తివారీ (40) కుటుంబం ఘటన జరిగినప్పుడు గాఢ నిద్రలో ఉంది. వెంటనే తేరుకుని బయటికి వెళ్లేందుకు ప్రయత్నించారు. కానీ మెయిన్‌డోర్ అప్పటికే మంటల్లో చిక్కుకుంది. దాంతో ఇంట్లో ఉన్న నీళ్లు చల్లి తమ పోర్షన్‌లోకి మంటలు రాకుండా అపేందుకు ప్రయత్నించారు. అరగంట ప్రయత్నించినా మంటలు తగ్గకపోగా మరింత పెరిగాయి. దాంతో వేరే దారిలేక కమల్ తివారీ తన మూడేండ్ల కొడుకు బ్లాంకెట్‌లో చుట్టి కిందకు విసిరేశాడు. అనంతరం 12 ఏళ్ల కొడుకును, భార్య ప్రియాంక (36)ను కిందకు దూకమని, ఆఖరికి తను కూడా దూకేశాడు.ఈ ఘటనలో నలుగురికి గాయాలయ్యాయి. కమల్ తివారీకి, అతని కొడుకులు ఇద్దరికీ తీవ్ర గాయాలు కాగా, ప్రియాంక స్వల్ప గాయాలతో తప్పించుకుంది. తీవ్రంగా గాయపడిన ముగ్గురిలో కమల్ తివారీ బ్లాంకెట్‌లో చుట్టి విసిరేసిన చిన్న కొడుకు పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉందన్నారు.

## మధ్యప్రదేశ్‌లో సీఎం ప్రచారాన్ని నిలిపేసిన కేంద్ర ఎన్నికల సంఘం




**భోపాల్:** మధ్యప్రదేశ్‌లో ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారాన్ని కేంద్రం ఎన్నికల సంఘం నిలిపేసింది. శుక్రవారం పోలింగ్ ఉన్నందున బుధవారం సాయంత్రం 6 గంటల తర్వాత ప్రచారానికి అనుమతి లేదని ఈసీ నిబంధనలు కచ్చితంగా చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో సాయంత్రం 6 గంటలు కావస్తున్నా సీఎం తన ప్రచారాన్ని ఇంకా ముగించకపోవడంతో ఈసీ అధికారులు అడ్డుకుని నిలిపేశారు. బుధవారం సాయంత్రం 5 గంటలు దాటినా సీఎం శివరాజ్‌సింగ్ చౌహాన్ ఇంకా అసెంబ్లీ ఎన్నికల ప్రచారాన్ని కొనసాగిస్తుండటంతో కాంగ్రెస్ పార్టీ నేతలు కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. దాంతో సీఎం ప్రచారం జరుగుతున్న ప్రాంతానికి చేరుకున్న ఈసీ అధికారులు క్యాంపెయిన్‌ను నిలిపివేయాలని ఆదేశించారు. సాయంత్రం 6 గంటల తర్వాత ప్రచారానికి సంబంధించిన ఎలాంటి ఆనవాళ్లు కనిపించకూడదని ఆదేశాల్లో పేర్కొన్నారు. కాగా, మధ్యప్రదేశ్‌లో ఈ నెల 17న అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరగనుంది. మొత్తం 230 స్థానాలకు ఒకే విడతలో పోలింగ్ నిర్వహించనున్నారు... 2లో...

## యాసిడ్ దాడిలో మహిళ మృతి.. పదేళ్ల తర్వాత నిందితుడ్ని హత్య చేసిన ఆమె సోదరులు



**లక్నో:** మహిళపై యాసిడ్‌తో దాడి చేసి ఆమె మరణానికి కారణమైన నిందితుడిపై ఆమె సోదరులు పగతీర్చుకున్నారు. పదేళ్ల తర్వాత అతడ్ని దారుణంగా నరికి చంపారు... 2లో...

# మధ్యప్రదేశ్‌లో గెలిచేదెవరో?

ప్రచారానికి తెర.. రేపు ఎన్నికలు

ఒకే విడతలో 230 నియోజకవర్గాలకు పోలింగ్

బీజేపీ డబుల్ ఇంజిన్ సర్కారుపై తీవ్ర వ్యతిరేకత

కాంగ్రెస్‌కు 'ఇండియా'కూటమి పార్టీల దెబ్బ!

**భోపాల్, నవంబర్ 15:** మధ్యప్రదేశ్ అసెంబ్లీ



## మధ్యప్రదేశ్‌లో సీఎం ప్రచారాన్ని నిలిపేసిన కేంద్ర ఎన్నికల సంఘం

(మొదటీ పేజీ తరువాయి )

గత ఎన్నికల్లో అక్కడ కాంగ్రెస్ పార్టీ గెలిచింది. కమల్‌నాత్ నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యింది. అయితే సీఎం పదవిని ఆశించి భంగపడ్డ యువ నాయకుడు జ్యోతిరాధిత్య సింథియా తన వర్గానికి చెందిన 22 మంది ఎమ్మెల్యేలతో కలిసి బీజేపీ పంచన చేరారు. దాంతో కమల్‌నాథ్ సర్కారు కూలిపోయి, శివరాజ్‌సింగ్ చౌహన్ సీఎంగా బీజేపీ ప్రభుత్వం ఏర్పాటయ్యింది. సింథియాకు మంత్రి పదవికి దక్కింది.

## యాసిడ్ దాడిలో మహిళ మృతి.. పదేళ్ల తర్వాత నిందితుడ్ని హత్య చేసిన ఆమె సోదరులు

(మొదటీ పేజీ తరువాయి )

మృతదేహాన్ని బైక్‌పై తరలించి కాలువలో పడేశారు. ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. పిప్రి ప్రాంతానికి చెందిన ఉమేష్ చౌహాన్ పదేళ్ల కిందట ప్రేమను నిరాకరించిన యువతిపై యాసిడ్ పోశాడు. చికిత్స పొందుతూ ఆమె చనిపోయింది. యాసిడ్ దాడిలో యువతి సోదరుడు కూడా గాయపడ్డాడు. కాగా, సోదరిపై యాసిడ్ పోసి ఆమె మరణానికి కారణమైన నిందితుడు ఉమేష్ చౌహాన్‌పై ప్రతీకారం తీర్చుకోవాలని యువతి సోదరులు భావించారు. దీపావళి రాత్రి వేళ గొడ్డలితో నరికి అతడ్ని హత్య చేశారు. అనంతరం మృతదేహాన్ని బైక్‌పై తరలించి సమీపంలోని కాలువలో పడేశారు.మరోవైపు ఉమేష్ కనిపించకపోవడంతో అతడి కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దర్యాప్తు చేసిన పోలీసులు యాసిడ్ దాడి వల్ల చనిపోయిన యువతి ఇద్దరు సోదరులను అదుపులోకి తీసుకున్నారు. వారిని ప్రశ్నించగా ఉమేష్‌ను తామే హత్య చేసినట్లు ఒప్పుకున్నారు. ఈ నేపథ్యంలో వారిద్దరిని అరెస్ట్ చేశారు. కాలువలో పడేసిన మృతదేహం కోసం ఎస్డీఆర్ఎఫ్ బృందాల సహాయంతో గాలిస్తున్నారు.

## వాంఖడేలో విరాట్ విశ్వరూపం..

(మొదటీ పేజీ తరువాయి )

సౌథీ వేసిన 30వ ఓవర్లో సిక్సర్ బాదిన విరాట్.. తర్వాత బౌల్ట్, ఫిలిప్స్, సౌథీలు వేసిన ఓవర్లలో ఫోర్లు కొట్టాడు. బౌల్ట్ వేసిన 36వ ఓవర్లో మరో ఫోర్ కొట్టి సెంచరీకి చేరువయ్యాడు. 90లలోకి వచ్చాక కాస్త నెమ్మదించిన కోహ్లీ.. ఫెర్గూసన్ వేసిన 42వ ఓవర్లో డబుల్ తీసి 50వ శతకాన్ని పూర్తిచేశాడు. వన్డే క్రికెట్‌లో సచిన్.. 462 ఇన్నింగ్స్‌లలో 49 సెంచరీలు చేయగా కోహ్లీ మాత్రం 279 ఇన్నింగ్స్‌లలోనే సెంచరీల అర్థసెంచరీలు చేయడం గమనార్హం.

వన్డేలలో అత్యధిక సెంచరీలు సాధించిన టాప్-5 బ్యాటర్లు: విరాట్ కోహ్లీ (50.. 279 ఇన్నింగ్స్‌లలో) సచిన్ టెండూల్కర్ (49.. 462 ఇన్నింగ్స్) రోహిత్ శర్మ (31.. 253 ఇన్నింగ్స్) రికీ పాంటింగ్ (30.. 365 ఇన్నింగ్స్) సనత్ జయసూర్య (28.. 433 ఇన్నింగ్స్) అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక సెంచరీలు (టాప్-5): సచిన్ : 100 కోహ్లీ : 80 పాంటింగ్ : 71 సంగక్కర : 63 కలిస్ : 62

# కాంగ్రెస్ అనాలోచిత నిర్ణయం వల్లే 58 ఏండ్లు గోస పడ్డాం : సీఎం కేసీఆర్

(మొదటీ పేజీ తరువాయి )

ఈ మూడు ఎత్తేస్తే రైతాంగం తీవ్రంగా నష్టపోతారు. ఈ మూడింటింతో రైతుల ముఖం తెల్లవడుతుంది. గ్రామాలకు వాపస్ వచ్చి వ్యవసాయం చేస్తున్నారు. హైదరాబాద్ నుంచి కూడా గ్రామాలకు వస్తున్నారు. అంతకు ముందు 20 ఎకరాలు భూమి ఉన్నోడికి పిల్లను ఇవ్వలేదు. చప్రాసీ నౌకరి ఉన్నోడికి పిల్లను ఇచ్చారు. ఇవాళ అడుగుతున్నారు.. భూమి ఉంటే పిల్లను ఇస్తున్నారు. ఇప్పుడు అలా భూమి విలువ పెరిగింది. ఎక్కడికి పోయినా ఆదిలాబాద్ బోర్డర్‌లో కూడా ఎకరా భూమి ధర 25 లక్షలు ఉంది. ఐదు ఎకరాలు ఉన్న రైతు కోటీశ్వరుడు అయిపోతుండు. ఎల్లారెడ్డిలో మూడు ఎకరాలు ఉంటే కోటీశ్వరుడు అయితుండు అని సురేందర్ చెబుతున్నాడు. వ్యవసాయ స్థీరికరణ జరిగి రైతులు కుదుటపడ్డారు. ఒక ఐదు, పదేండ్లు ఇవన్నీ అమలవుతే బాధ లేకుండా పోతది. మొండిపట్టుగా ఇవన్నీ చేశాను. రైతుల బాధలు నాకు తెలుసు అని కేసీఆర్ అన్నారు.

**30 లక్షల 10 హెచ్‌పీ మోటార్లు కొనాలంటే ఎవడు కొనివ్వాలి**

24 గంటల కరెంట్ బంద్ చేస్తాం.. 3 గంటల కరెంట్ ఇస్తాం. కాబట్టి 10 హెచ్‌పీ మోటార్లు పెట్టుకోవాలని రేవంత్ రెడ్డి అంటుండు. రైతుల వద్ద 10 హెచ్‌పీ మోటార్ ఉంటదా..? 3 హెచ్‌పీ, లేదంటే 5 హెచ్‌పీ పెట్టుకుంటాం. నీళ్లు బాగా ఉంటే 5 హెచ్‌పీ పెట్టుకుంటాం. ఒకటి కాదు రెండు కాదు 30 లక్షల పంపు సెట్లు ఉన్నాయి తెలంగాణలో. 30 లక్షల 10 హెచ్‌పీ మోటార్లు కొనాలంటే ఎవడు కొనివ్వాలి. అందుకు రూ. 30 వేల కోట్లు కావాలి. అంత డబ్బు ఎవడు ఇవ్వాలి నాకు అర్థం కాదు అని కేసీఆర్ మండిపడ్డారు.

**ఎవర్ని బంగాళాఖాతంలో వేయాలో ప్రజలు నిర్ణయించాలి**

ధరణి, రైతుబంధును బంగాళాఖాతంలో వేస్తామని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. మరి ఎవర్ని బంగాళాఖాతంలో వేయాలో ప్రజలు నిర్ణయించాలి. తెలంగాణ ప్రజలు క్షేమంగా ఉండాలంటే పార్టీల నడవడిక, చరిత్ర గురించి ఆలోచించి ఓటేయాలి. కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే రైతాంగం నష్టపోతారు. కాబట్టి రైతులు నిర్ణయం తీసుకోవాలి. అనాలోచితంగా ఓటు వేయొద్దు. ఈ విషయాలపై చర్చ చేయండి. ఎల్లారెడ్డి, కామారెడ్డికి రెండేండ్లలో బ్రహ్మాండంగా ఒక ఎకరం కూడా మిగలకుండా పారించే బాధ్యత నాది అని కేసీఆర్ స్పష్టం చేశారు.

# రాబోయే రోజుల్లో ప్రాంతీయ పార్టీలదే హవా..

### - 2024 తర్వాత దేశంలో సంకీర్ణ ప్రభుత్వమే : సీఎం కేసీఆర్

నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటున్నాం. హిందూ, ముస్లిం, క్రైస్తవుల అనే తేడా లేకుండా అన్ని మతాల ప్రజలను కలుపుకొని పోతున్నాం. అందర్నీ సమానంగా ఆదరిస్తున్నాం. ప్రతి స్కీంలో అందరూ భాగస్వామ్యం అవుతున్నాం. అన్ని మతాల వారిని సమానంగా చూస్తున్నాం. తెలంగాణ కల్చర్ గంగా జమునా తెహజీబ్. హిందూ, ముస్లింలు అందరూ సోదరుల్లా కలిసి ఉండి మొత్తం ప్రపంచానికి ఉదాహరణగా ఉంటున్నాం. పదేండ్లలో ఒక్కసారంటే ఒక్కసారి కూడా కర్ఫ్యూ లేదు, కల్లోలం లేదు. బ్రహ్మాండంగా శాంతియుతంగా ముందుకు పోతున్నాం. లా అండ్ ఆర్డర్ పటిష్టంగా మెయింటెన్ చేస్తున్నాం. రాష్ట్రాన్ని అద్భుతంగా ముందుకు తీసుకుపోతున్నాం.. బీఆర్ఎస్ ముమ్మాటికి సెక్యులర్ పార్టీ అని కేసీఆర్ స్పష్టం చేశారు.

**బీజేపీ మతపిచ్చితోని మంటలు పెట్టే పార్టీ..**

బీజేపీ మతపిచ్చితోని మంటలు పెట్టే పార్టీ. మాటమాటకు మతం పిచ్చి మాటలు. ప్రజలను డివైడ్ చేయడం వంటి పనులు చేస్తోంది. బీజేపీ మనకు ఎంత మోసం చేసిందంటే.. దేశ వ్యాప్తంగా 157 మెడికల్ కాలేజీలు మంజూరు చేసి తెలంగాణకు ఒక్క మెడికల్ కాలేజీ ఇవ్వలేదు. 100 ఉత్తరాలు రాశాను కానీ ఒక్కటంటే ఒక్క మెడికల్ కాలేజీ ఇవ్వలేదు. నవోదయ పాఠశాలలు ఇవ్వలేదు. జిల్లాకో నవోదయ పాఠశాల ఉండాలన్న చట్టాన్ని ఉల్లంఘించారు మోదీ. వంద సార్లు అడిగాను. ఒక్క నవోదయ పాఠశాల ఇవ్వలేదు. బావుల కాడ మోటర్లకు మీటర్లు పెట్టాలని చెప్పరు.. నేను పెట్టలేదు. ఇందుకు ఐదేండ్లకు రూ. 25 వేల కోట్లు కట్ చేశారు. బడ్జెట్ కట్ చేసి, నవోదయ, మెడికల్ కాలేజీ ఇవ్వని బీజేపీకి ఎందుకు ఓటు వేయాలి. ఇవన్నీ ఆలోచించాలి. ఆలోచించి ఓటు వేయాలి. ఒక్క మెడికల్ కాలేజీ ఇవ్వని బీజేపీకి ఒక్క ఓటు కూడా వేయొద్దు. ఈ విషయాలపై బీజేపీ నాయకులను నిలదీసి అడగండి. కాంగ్రెస్, బీజేపీ తెలంగాణకు లాభం చేయలేదు.. నష్టం చేశాయి. తెలంగాణను కాంగ్రెస్ ముంచితే, బీజేపీ పదేండ్ల నుంచి కృష్ణాలో మన వాటా తేల్చదు. డబ్బులు రానివ్వదు. ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వదు.. ఇలా చాలా ఇబ్బంది పెడుతుంది అని కేసీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీకిజెజెలు



మద్నూర్ / నవంబర్ 15 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

జుక్కల్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోట లక్ష్మి కాంత రావు ఎన్నికల ప్రచారం భాగంగా ఊరు ఊరు వాడ వాడాలో ప్రచార జోరు కొనసాగించడం జరిగింది. బుధవారం రోజున మద్నూర్ మండలంలోని పెద్ద ఎక్లరా గ్రామం నుండి ఎన్నికల ప్రచారం ప్రారంభించడం జరిగింది. పెద్ద ఎక్లరా తో పాటు దోతి , మల్లాపూర్, మారేపల్లి, ఎంబురా, ఇలేగావ్, డో%శీ%గ్లీ, మాధన్ హిప్పర్గా, లింబుర్, చిన్న టాక్లీ, పెద్ద, టాక్లీ, సిర్పూర్ గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. ప్రచార భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోట లక్ష్మి కాంత రావు కు గ్రామాలలో స్వాగతలు పలుకు ప్రజలు పూర్తి స్థాయిగా మద్దతు తెలిపారు. ప్రచారంలో తోట లక్ష్మి కాంత రావు మాట్లాడుతూ జుక్కల్ నియోజక వర్గం లో ప్రజలు మార్పు కోరకోవడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికలో రాష్ట్రం తో పాటు జుక్కల్ నియోజక వర్గంలో భారీ మెజారిటీతో ప్రజల ఆశీర్వాదం తో గెలువబోతున్నాదని తెలిపారు. గత 15 సంవత్సరాల నుండి నుండి ఎమ్మెల్యే ప్రజలకు కానీ కార్యకర్తలకు పట్టించుకోకుండా పోవడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి హస్తం చేయి గుర్తుకు ఓటు వేసి నియోజక వర్గం అభివృద్ధి కొరకు పట్టుడాలని కోరారు. ఇప్పటి వరకు అభివృద్ధి నోచుకోలేని పనులను నేను ఎమ్మెల్యే గా గేల్చి పనులు పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇచ్చినటువంటి 6 హామీలను మొదటగా అమలు పర్చడం జరుగుతుందని తెలిపారు. అధికారం లోకి రాగానే ప్రతి కుటుంబానికి 200 వందల యూనిట్లు కరెంటు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రతి కుంబానికి ఉపయోగ పడే గ్యాస్ సిలిండర్ కేవలం 500 వందల రూపాయలకు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇండ్లు లేని వారికీ 5 లక్షల రూపాయలు ఆర్థిక సహాకారం తో ఇల్లు కట్టుకోవడానికి సహాకారం అందించడం జరుగుతుందని తెలిపారు. గత కాంగ్రెస్ పాలన రాష్ట్ర ప్రజల కోసం వారికీ ఊయోగ పడే అనేక సంక్షేమ పథకాలు అమలు పరచి లబ్ధిచేకూర్చడం జరిగిందని తెలిపారు. బి. ఆర్. ఎస్. పార్టీ ఇప్పటి వరకు రైతులకు రుణ మాఫీ చేయక రైతులు అప్పుల పాలుకవడం జరుగుందని తెలిపారు. రైతులు కూడా వారికీ ఓట్ల రూపంలో బుద్ధి చెప్పడం జరుగుతుందని తెలిపారు. నవంబర్ 30న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోట లక్ష్మి కాంత రావు కు చెయ్యి గుర్తుకు ఓటు వేసి సహాకారం అందించాలని కోరారు. ఊరు ఊర కాంగ్రెస్ జెండాలు ప్రచార భాగంలో రెప రెప లాడటం జరిగింది. ఎన్నికల ప్రచార భాగంలో ఉమ్మడి మండలాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# బీజేఎంసీలో బీఆర్ ఎస్ పార్టీ జోరుగా ప్రచారం

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 14/ అక్షరం న్యూస్ : రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బీఆర్ ఎస్ పార్టీ గెలుపు ఖాయమని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ అన్నారు. బుధవారం కార్పోరేషన్ పరిధిలో పలు చోట్ల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ మాట్లాడుతూ.. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో రాజేంద్ర నగర్ నియోజకవర్గం, బారాస ఎమ్మెల్యే అభ్యర్థి టీ.ప్రకాష్ గౌడ్ చేసిన అభివృద్దే ఆయనను గెలిపిస్తుందన్నారు. ఇంటింటికి ప్రచారంలో ప్రజలు స్వచ్ఛందంగా తమకు మద్దతు తెలుపుతున్నారని ప్రజలు తమవెంట ఉన్నారన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ భారీ మెజారిటీతో గెలుపు తధ్యమని ధీమా వ్యక్తం చేసారు. వేరే ఇతర పార్టీ నాయకులూ ఎన్ని అబద్దాలు పలికినా వినే స్థితిలో ప్రజలు లేరని, రాష్ట్రంలో హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్, రాజేంద్రనగర్ నియోజకవర్గంలో హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా ప్రకాష్ గౌడ్ లు నిలుస్తారని పేర్కొన్నారు.



## వేలం పాట లో ఆలయానికి రూ.1కోటి33లక్షల 90వేలు ఆదాయం

గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్15/అక్షరం న్యూస్:-మండల పరిధిలో

వేలం పాట ద్వారా ఆలయానికి రూ.1కోటి33లక్షల90వేలు ఆదాయం. అలంపురం జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వారి ఆలయంలో బుధవారం నిర్వహించినట్లు బహిరంగ వేలంలో కాయిశిదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం సిడీలు పుస్తకాలు ఫోటోలు విక్రయించుకునేందుకు నిర్వహించినటువంటి వేలంపాటలు కే సురేష్ 5లక్షల50వేల రూపాయలకు పాటను కైవసం చేసుకున్నారు. ఇదిలా ఉండగా కొబ్బరి చిప్పలు పోగు చేసుకునేందుకు నిర్వహించిన వేలంపాటలో ఉషారాణి 12 లక్షల ఇరవై వేలకు పాటను కైవసం చేసుకున్నారు. వాహన పార్కింగ్ కు సంబంధించిన వేలంపాటలు సత్య నగేష్ అనే వ్యక్తి 55 లక్షలకు పాటను కైవసం చేసుకున్నారు. టెంకాయలు పూజా సామాగ్రికి సంబంధించిన వేలం పాటలో ఎస్. ఆంజనేయులు 55 లక్షల 20వేలకు పాటను కైవసం చేసుకున్నారు. అలాగే శౌచాలయాల నిర్వాహణ కోసం రూ.6 లక్షలకు వేలం పాటను ఏ. శివరాముడు కైవసం చేసుకున్నారు. మొత్తం పై వేలం పాటల ద్వారా 1 కోటి 33 లక్షల 90 వేల ఆదాయంవచ్చినట్టు ఆలయ ఇవో పురేంధర్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో చైర్మేన్ చిన్న కృష్ణయ్య,ఆలయ దర్మకర్తలు జల్లాపురం వెంకటేశ్వర్ రెడ్డి, వెంకట నారాయణ, సి. వెంకటేష్, కాశన్న, అడవప్ప, ఆలయ ముఖ్య అర్చకులు మరియు ఎక్స్ అఫిషియో మెంబర్ ఆనంద్ శర్మ, జూ. అసిస్టెంట్ శేఖర్, శ్రీను, రాజేష్ , రికార్డ్ అసిస్టెంట్ శ్రీకాంత్ , ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల ప్రచారంలో మాట్లాడిన ఈటల రాజేందర్

కరీంనగర్ జిల్లా బ్యూరో, హుజురాబాద్/ నవంబర్ 14 (అక్షరం న్యూస్): ఉపఎన్నికల్లో ఇదే చౌరస్తాలో చంపుకుంటారా? సాదుకుంటారా? అని కోరితే హుజూరాబాద్ ప్రజలు తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని గెలిపించారు అని ఈటెల రాజేందర్అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా హుజరాబాద్ సూపర్ బజార్ కార్నర్ మీటింగులో మంగళవారం ఈటెల రాజేందర్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, మొన్నటి ఎన్నికల తరువాత హుజూరాబాద్ కీర్తి ప్రపంచం నలుమూలల తెలిసింది. మిమ్మల్ని ఎంత కీర్తించిన సరిపోదని నా చర్మం వలిచి చెప్పులు కుట్టించిన నా రుణం తీరదని అప్పుడు చెప్పాను ఇప్పుడు కూడా చెబుతున్నాను

తెలంగాణా ఉద్యమంలో అమరులు అయిన వారి జ్ఞాపకార్థం అమరవీరుల స్థూపం చందాలు వేసి కట్టుకుంటే దాన్ని కూల్చి కొత్తది కట్టారు. మానుకొటలో మా రక్తాన్ని కళ్ళచూసిన ద్రోహి. ఆనాడు13 మందికి తూటాలు తగిలాయి. మాకు ఈ చిల్లరగాళ్లు కనిపించడం లేదు. కొడితే కుంభస్థలం కొట్టాలి అని గజ్వేల్ లో పోటీచేశా. మీ ఆశీర్వాదంతో కెసిఆర్ మీద కొట్లడుతున్న. మోదీ, అమిత్ షా ఒక్కటే చెప్పారు. ప్రజాస్వామ్యం మీద దాడి చేస్తున్న కెసిఆర్ నీ ఓడించే శక్తి నీకే ఉంది అని చెప్పారు. రెండు సీట్లు పోటీ చేసే అరుదైన అవకాశం ఇచ్చారు. మోదీ చట్టసభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ ఇచ్చి గౌరవించారు.

2029 హుజూరాబాద్ నియోజకవర్గం కూడా మహిళా రిజర్వేషన్ వస్తుందో ,లేదో చూడాలి. కెసిఆర్ చెప్పేవన్నీ అబద్ధాలే.పిల్లలకి పరీక్షలు పెడితే 17 పేపర్లు లీక్ అయ్యాయి. కట్టిన డబుల్ బెడ్ రూం ఇల్లు పంచేదమ్ము లేదు. ఫాం హౌజ్ లో పడుకోవడానికి తీరిక ఉంది కానీ ఇవి పంచే తీరిక లేదు. మానేరు వాగు ఇసుక దోచుకునే తీరిక ఉంది కానీ రేషన్ కార్డులు ఇచ్చే తీరిక లేదు. గ్రామపంచాయతీ, మున్సిపల్ కార్మికులకు జీతాలు కూడా కేంద్రం ఇచ్చే డబ్బులతో ఇస్తున్నారు. కరెంటు బిల్లు రెండు నెలకు వచ్చేది ఇప్పుడు నెలకే వస్తుంది. కెసిఆర్ కుట్టేది గమ్మత్తుగా కుడతాడు. బస్ చార్జీలు పెంచారు. బీజేపీ నీ ఆశీర్వదిస్తే, మహిళలకు 4200 కోట్ల బకాయిలు చెల్లిస్తాం. ప్రతి మూడు నెలలకు బాకీ చెల్లిస్తాం. ముసలి వాళ్ళు ఇద్దరికీ పెన్షన్ ఇస్తాం.



రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ 5 లక్షల భీమా అందిస్తాం. ప్రతి ఆరు నెలలకు ఉద్యోగ నోటిఫికేషన్లు ఇస్తాం.యువత ఉపాధికి అవకాశం కల్పిస్తామని హామీ ఇస్తున్నా. ఉచిత విద్య వైద్యం అందిస్తాం. ఉచిత బియ్యం కొనసాగిస్తాం. మొత్తం తెలంగాణ దివాలా తీసింది. కాళేశ్వరం కుంగిపోయింది. ఈటల రాజేందర్ అనేవాడు ఒక రోజు కూడా జ్వరం వచ్చింది అని ఇంట్లో పడుకోలేదు.రాష్ట్రంలో ఎవరి సమస్య ఉన్న స్పందించడం నా కర్తవ్యం. తెలంగాణ బాగుపడాలి అంటే కెసిఆర్ ను రాజకీయంగా బొందపెట్టాలి. మంచి అవకాశం వస్తుంది. దాన్ని అందుకు పుచ్చుకోవాలని అన్నారు

## ఘనంగా బాలల దినోత్సవం విజ్ఞాన్ లో వేడుకగా స్వయంపాలన



**రాజన్న సిరిసిల్ల/ స్టాపర్/ నవంబర్ -(అక్షరం న్యూస్):**
పిల్లలు పెద్దోల్లయ్యారు...పెద్దరికాన్ని ఆపాదించుకొని ఒక్కరోజు ఉపాధ్యాయులుగా తమ ప్రతిభ సామర్థ్యాలను ప్రదర్శించారు. స్వయంపరిపాలన దినోత్సవం సందర్భంగా, స్థానిక విజ్ఞాన్ హైస్కూల్లో బుధవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వహించిన స్వయంపరిపాలన దినోత్సవ కార్యక్రమంలో సుమారు 80 మంది విద్యార్థినీ,విద్యార్థులు ఒక్కరోజు విద్యార్థులుగా ప్రతిభ చాటుకున్నారు.. ప్రతిరోజూ పాఠాలు విన్న చిన్నారులే శ్రద్ధగా పాఠాలు చెప్పే పంతుళ్ళయ్యారు... పసిప్రాయంలో తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి సరికొత్త అనుభూతికిలోనయ్యారు... తదుపరి మధ్యాహ్నం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో సైతం తమ సృజనాత్మకతను చాటుకున్నారు. ఆద్యంతం వేడుకగా జరిగిన కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు బొద్దుల సుదర్శన్, ప్రిన్సిపాల్ గణేష్ , సురేందర్ , ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులుగా పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గా పిట్టల హరికృష్ణ నియామకం

కరీంనగర్ జిల్లా బ్యూరో,14 నవంబర్ (అక్షరం న్యూస్):
రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికై అధిష్టానం నూతన నియమాకాలకు శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో కరీంనగర్ నియోజకవర్గం కొత్తపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు పంజాల స్వామి గౌడ్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డా. కవ్వంపల్లి సత్యరాయణ ఆదేశాల మేరకు మండల కమిటీ కి సంబందించి పలునూతన నియామకాలు చెప్పట్టారు. ఇందులో భాగంగా కొత్తపల్లి మండల కేంద్రం చింతకుంట గ్రామానికి చెందిన పిట్టల హరికృష్ణ ని కొత్తపల్లి మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గా నియమిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసారు. ఈ సందర్బంగా పిట్టల హరికృష్ణ మాట్లాడుతూ పార్టీ కోసం చేసిన సేవలను గుర్తించి ఈ అత్యున్నత అవకాశాన్ని ఇచ్చినందుకి ఎంతో సంతోషంగా ఉందని, తన నియామకానికి సహకటించిన మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్ కు, జిల్లా అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ కు, టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేనేని రోహిత్ రావుకి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు సిరిపురం నాగప్రసాద్, కొత్తపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు పంజాల స్వామి గౌడ్ కి మరియు జిల్లా నాయకులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## ఓటు యొక్క విలువ" దాని "ప్రాముఖ్యత"

**అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా జమాతే ఇస్లామీ హింద్ కరీంనగర్ శాఖ వారి ఆధ్వర్యంలో అవగాహన**






కరీంనగర్ జిల్లా బ్యూరో,14 నవంబర్ (అక్షరం న్యూస్):
జమాతే ఇస్లామీ హింద్ కరీంనగర్ శాఖ వారు ఒక ఉద్యమాన్ని కొనసాగిస్తున్నారు. ఈ ఉద్యమం నేటి నుండి 30 నవంబర్ 2023.ఎన్నిక రోజు వరకు కొనసాగుతుంది. ఈ ఉద్యమంలో దరిదాపు జమాతే ఇస్లామీ హింద్ కరీంనగర్ శాఖ వారి సభ్యులు, కార్యకర్తలు, సానిభూతిపరులు, మొదలగు రెండువేల మంది వరకు పాల్గొంటారు. ఈ ఉద్యమంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రజాస్వామ్య భారతదేశంలో ఓటు ఒక విలువను దాని ప్రాముఖ్యతను తెలియపరచడం జరుగుతుంది. ఇందుకోసం చిరు కరపత్రాలను మరి వాల్ పోస్టర్లను కూడా ప్రచురించడం జరిగింది. జమాతే ఇస్లామీ ముఖ్య ఉద్దేశ్యం ఏమిటంటే ప్రజాస్వామ్య భారతదేశంలో పోలింగ్ శాతాన్ని పెంచడం. ఎన్నికల రోజున ప్రతి వ్యక్తి తన ఇంటి నుంచి వచ్చి తన ఓటు హక్కును వినియోగించుకోవాలి, 100% పోలింగ్ జరిగేలా కృషి చేయాలని ఉద్దేశంతో ఈ ఉద్యమాన్ని జమాతే ఇస్లామీ హింద్ కొనసాగిస్తుంది. అవసరమైన చోట పోలింగ్ స్టేషన్లకు తీసుకురావడానికి రవాణా సౌకర్యాలను కూడా కలిగిస్తున్నాము ఈ ఉద్యమంలో కేవలం పురుషులే గాక మహిళలు కూడా అధిక సంఖ్యలో పాల్గొంటున్నారు.

## ఘనంగా వాస్విక్ ఫౌండేషన్ వార్షికోత్సవం...

### - రామచంద్రపురంలో క్రీడా వస్తువుల పంపిణీ..



**బచ్చన్నపేట/నవంబర్14/అక్షరం న్యూస్:**
బచ్చన్నపేట మండలంలోని రామచంద్రపురంలో వాస్విక్ ఫౌండేషన్ నాలుగవ వార్షికోత్సవ వేడుకలు చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్, వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా క్రీడా వస్తువులను అందజేశారు. ఆముదాల భూపాల్ రెడ్డి విద్యార్థులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శమ్మోహనరాజు, నోడల్ ఆఫీసర్ మూర్తి, ఎస్ఎంసి చైర్మన్ సుధాకర్, వాస్విక్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఆముదాల భూపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు ఐలయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు గొట్టి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్ వాడి కేంద్రాలలో బాలల దినోత్సవ వేడుకలు



భద్రాద్రి కొత్తగూడెం చర్ల అక్షరం న్యూస్ నవంబర్ 15:- బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల ప్రాజెక్టు పరిధిలోని అన్ని అంగన్ వాడి కేంద్రాలలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగిందని ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి చైతన్య తెలిపారు. ఈ సందర్భంగా పిల్లల యొక్క మేధాశక్తిని ప్రజ్ఞ శక్తిని పరిశీలించారు. అనంతరం పిల్లలకు ఆటల పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ అంగన్ వాడి టీచర్స్ ఆయాలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కొమరం భీం విద్యార్థులకు జవ్వాది కుటుంబం బియ్యం వితరణ





**భద్రాద్రి కొత్తగూడెం చర్ల అక్షరం న్యూస్ నవంబర్ 14**
గుంటూరు వాస్తవ్యులు కుబేర శ్రీకాంత్ కుమారులు నిశాంత్ కనిష్క జన్మదినాన్ని మరియు బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని జవ్వాది మురళీకృష్ణ ( హెచ్ఎం టివి సీనియర్ జర్నలిస్ట్) ద్వారా వనవాసి కళ్యాణ పరిషత్ కొమరం భీమ్ విద్యాలయం విద్యార్థులకు 50 కేజీల బియ్యం ఒక పూట భోజనము మరియు స్వీట్స్ పండ్లను ఏర్పాటు చేశారు. దాతలకు నిలయ కమిటీ సభ్యులు హృదయ పూర్వకమైన కృతజ్ఞతాభినందనములు తెలియజేశారు.

## సర్వాయి పేట సర్దార్ సర్వాయి పాపన్న గుట్టను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం

### హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి,మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్.



**కరీంనగర్/సైదా పూర్,నవంబర్15(అక్షరం న్యూస్):**
మండలంలోని సర్వాయిపేట సర్దార్ సర్వాయి పాపన్న గుట్టను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి,మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ అన్నారు.
బుధవారం పొన్నం ప్రభాకర్ ప్రచార కార్యక్రమంలో భాగంగా సైదాపూర్ మండలంలో పర్యటించారు.ఈ సందర్భంగా సర్వాయిపేటలో పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. రాచరికపు వ్యవస్థ నీడలో జమీందార్ల,జాగీర్దార్ల అరాచకాలను సహించలేక కడుపుమండి కత్తి పట్టిన వీరుడు సర్వాయి పాపన్న అని, దళిత,బహుజనులు ఏకమై పోరాడితేనే రాజ్యాధికారం సాధించవచ్చని నిరూపించిన సామాన్యుడు పాపన్న అని పొన్నం అన్నారు.నిజాం నిరంకుశవాదుల దుర్మార్గాలకు వ్యతిరేకంగా పోరాడిన సర్వాయి పాపన్న నివాసమున్న ఈ గొప్ప ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని పొన్నం ప్రభాకర్ అన్నారు.సర్వాయి పాపన్న జీవిత చరిత్ర లో అత్యంత కీలక ఘట్టమైన సర్వాయి పేట చరిత్ర ను పర్యాటకులు సందర్శించేలా రూపొందిస్తామని పొన్నం హామీ ఇచ్చారు.సర్వాయి పేట ను పర్యాటక కేంద్రంగా మారిస్తే ఈ ప్రాంత ప్రజలకు ఎన్నో రకాల ఉపాధి అవకాశాలు దొరుకుతాయని పొన్నం అభిప్రాయ పడ్డారు.తాను హుస్నాబాద్ ఎమ్మెల్యే గా గెలవగానే సర్వాయి పేట అభివృద్ధి కొరకు కృషి చేస్తానని పొన్నం పొన్నం ప్రభాకర్ సర్వాయి పేట ప్రజలకు హామీ ఇచ్చారు.ఇక్కడ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దొంత సుధాకర్,కాంగ్రెస్ నాయకులు కర్ణకంటి మంజుల రెడ్డి,ప్రొఫెసర్ వీరన్న,మిట్టపెల్లి కిష్టయ్య, ఊసకోయిల రాఘవులు,మల్లేష్,కొమురయ్య,కొండల్ రెడ్డి,మల్లయ్య,పాషా,భాస్కర్ నాయక్,సీపీఐ జిల్లా నాయకులు బత్తుల బాబు,రవి,రాజు,సందీప్,కాంగ్రెస్ నాయకులు,సిపి ఐ,కార్యకర్తలు,మహిళలు పాల్గొన్నారు.



## తిరిగి సొంత గూటికి చేరిన వార్డ్ సభ్యుడు...!



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, నవంబర్ - 15 (అక్షరం న్యూస్):**
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం చీర్లవంచ ఆర్ అండ్ ఆర్ కాలనీకి చెందిన వార్డు సభ్యుడు జహంగీర్ తిరిగి సొంతగూటికి చేరాడు. అనుకోని పరిణామాల మధ్య కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిన ఆయన అక్కడి విధానాలు నచ్చక తిరిగి బుధవారం బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మీ నరసింహారావు సమక్షంలో బి.ఆర్.ఎస్ పార్టీలో చేరారు. వేములవాడ పట్టణంలోని చల్మెడ నివాసంలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో జడ్పిటిసి మ్యాకల రవి, సెస్ డైరెక్టర్ రేగులపాటి హరి చరణ్ రావుల ఆధ్వర్యంలో పార్టీలో చేరిన ఆయనకు లక్ష్మీనరసింహారావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అట్లాగ్గే అనుపురం గ్రామ మాజీ ఎంపిటిసి కాశ నాంపల్లి చల్మెడను మర్యాదపూర్వకంగా కలిసి పలు విషయాలపై చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో తమ సంపూర్ణ మద్దతు బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి లక్ష్మీనరసింహారావుకే ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటరమణ రావు, నాయకులు బూర బాబు తదితరులు పాల్గొన్నారు.

## కలిసి నడుద్దాం...కారు గుర్తును గెలిపిద్దాం...!

### ప్రముఖ సీనియర్ న్యాయవాది నాగుల సత్యనారాయణను కోరిన చల్మెడ.





**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, నవంబర్ - 15 (అక్షరం న్యూస్):**
నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తు గెలుపే లక్ష్యంగా కలిసి పనిచేద్దామని వేములవాడ పట్టణానికి చెందిన ప్రముఖ సీనియర్ న్యాయవాది, చేనేత వస్త్ర సహకార సంఘం అధ్యక్షుడు నాగుల సత్యనారాయణను బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహ రావు కోరారు. బుధవారం సత్యనారాయణ ఇంటికి వెళ్లిన చల్మెడ పలు విషయాలపై చర్చించారు. ముఖ్యంగా ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించుకున్నారు. గతాన్ని మర్చిపోయి రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, సేవ చేయాలనే లక్ష్యంతో వస్తున్న తన గెలుపు కొరకు సహాయ సహకారాలు అందించాలని, గెలిచిన తర్వాత తన వంతు సహకారం తప్పనిసరిగా ఎల్లవేళలా ఉంటుందని హామీ ఇచ్చారు. ఆయన వెంట కౌన్సిలర్ జోగిని శంకర్, సీనియర్ నాయకులు గజానంద రావు, ప్రసాద రావు, భాస్కర్ రావు, నరాల దేవేందర్, సుంకపాక రాజు, దుర్గం పర్శరాములు, మహమ్మద్ రఫీ, టైలర్ శ్రీను తదితరులు ఉన్నారు.

## ముస్లిం మైనార్టీ బిజెపి ఆత్మీయ సమ్మేళ కార్యక్రమం...!

### ఒక్కసారి ప్రజలందరికీ ఎమ్మెల్యేగా సేవ చేసే అవకాశం కల్పించాలని కోరిన చెన్నమనేని వికాస్ రావు.

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, నవంబర్ - 15 (అక్షరం న్యూస్):**
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని భీమేశ్వర గార్డెన్లో బుధవారం రోజున బిజెపి పట్టణ ముస్లిం మైనార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి వికాస్ రావు మాట్లాడుతూ ముస్లిం మైనార్టీల అభివృద్ధికి బిజెపి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, దేశంలో రాష్ట్రంలో డబల్ ఇంజన్ సర్కార్ వచ్చేలా ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా తనను భారీ మెజార్టీతో గెలిపించాలని సభ ముఖంగా కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిజెపి అధ్యక్షులు రేగుల సంతోష్ బాబు, రూరల్ మండలం అధ్యక్షులు జక్కుల తిరుపతి, ముస్లిం మైనార్టీ మత పెద్దలు, భారీగా ముస్లింసోదరీమణులు పాల్గొన్నారు...



## ఉపాధ్యాయ వేషధారణ విద్యార్థులు...!

**బాల్యం తరగతి గదిలోనే తీర్చేదిద్దబడుతుంది..**
**వాణి విద్యాలయంలో బాలల దినోత్సవం..**








**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, నవంబర్ - 15 (అక్షరం న్యూస్):**
తరగతి గదిలోని విద్యార్థుల బాల్యం తీర్చిదిద్ద పడుతుందని వాణి విద్యాలయ కరస్పాండెంట్ లు అనంతరెడ్డి, మహేష్ లు అన్నారు..బాలల దినోత్సవం భాగంగా బుధవారం వాణి విద్యాలయం హైస్కూల్లో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. బాల దినోత్సవం పురస్కరించుకొని పిల్లలు ఉపాధ్యాయులుగా మారి వారి కేటాయించిన తరగతికి వెళ్లి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఉపాధ్యాయులు విద్యార్థులతో ఉపాధ్యాయ అర్హత అంటే ఒక ఛాలెంజ్ గా విద్యార్థులకు అనుభవాలను పంచుకోవడం పంచుకున్నారు. నేటి బాలలే రేపటి పౌరులు వారే దేశాన్ని గర్వకారణం అని అన్నారు.కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్స్ బద్దం అనంతరెడ్డి , పిల్లి మహేష్, పాఠశాల ప్రిన్సిపాల్ బత్తిని రాము, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు.

## దుద్దెనపల్లిలో జోరుగా బిఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం



**కరీంనగర్/సైదాపూర్,నవంబర్15(అక్షరం న్యూస్):**
మండలంలోని దుద్దెనపల్లి గ్రామంలో బుధవారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామంలో ఇంటింటి ప్రచారం జోరుగా నిర్వహిస్తున్నారు.ప్రచారంలో భాగంగా హుస్నాబాద్ ఎమ్మెల్యే బిఆర్ఎస్ అభ్యర్థి వొడితల సతీష్ కుమార్ చేసిన అభివృద్ధి పనులు,ఓటర్లకు తెలుపుతూ,రాములపల్లిలో గుడికి నిర్మాణం కోసం తన సొంత నిధులతో సహాయం అందించిన ప్రదాత అని,తెలియజేస్తూ కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఆసరా పెన్షన్స్,రైతుబంధు రైతు భీమా,కళ్యాణ లక్ష్మి,కెసిఆర్ కిట్టు,రుణమాఫీ దళిత బంధు,సీఎం రిలీఫ్ ఫండ్ తదితర విషయాలు తెలియజేస్తూ గ్రామంలోని అందరూ సతీష్ కుమార్ కి ఓటు వేయాలని ప్రచారం నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సోమారపు రాజయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీనివాస్,సర్పంచ్ యుగేందర్ రెడ్డి,ఉపసర్పంచ్ హరీష్,వార్డు సభ్యులు విజయ్,కృష్ణ,సురేష్, సమ్మయ్య,నారాయణ,వేణు వెంకటేష్,సంపత్,అజయ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ లో జోరుగా సాగుతున్న చేరికలు.

**రేవూరి ప్రకాష్ రెడ్డి సమక్షంలో భారీ చేరికలు.**
**స్థానిక ఎమ్మెల్యే ధర్మారెడ్డి వైఖరి నచ్చక ఆ పార్టీ కీ రాజీనామా.**

**హనుమకొండ/అత్మకూర్, నవంబర్ 15 ,అక్షరం న్యూస్,**
హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం కామారం గ్రామం బిఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులు,యూత్ నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు ఆ పార్టీ కీ రాజీనామా చేసి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్, మండల కాంగ్రెస్ పార్టీ జడ్పీటీసీ కక్కేర్ల రాధిక-రాజు,లక్కర్సు లింగమూర్తి ఆధ్వర్యంలో పరకాల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి సమక్షంలో పార్టీ లో చేరారు వారి అందరికి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీ లోకి సాధారంగా ఆహ్వానించారు.
ఈ సందర్భంగా రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ మార్పు కోసం ఒక్క అవకాశం ఇవ్వండి మీకు రుణపడి ఉంటా గత పది యేండ్లుగా నియోజకవర్గంలో బిఆర్ఎస్ పాలకుల మొకం చూసి ప్రజలు విసిగిపోయారని ఏ గ్రామానికి వెళ్లిన ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు వచ్చారాంటే తండోపతాండలుగా వస్తున్నారని అన్నారు,ఇచ్చిన హామీలు నెరవేచ్చకుండా ప్రభుత్వం పచ్చి మోసం చేసిందన్నారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో వైఫల్యం చెందిందని అన్నారు. కెసిఆర్ పాలనలో దగా అవినీతి కుటుంబ రాజకీయాలు చేస్తూ కుంభకోణాలు నిరుద్యోగులను మోసం చేస్తుందనీ అన్నారు.ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ కీ మద్దతు గా నిలబడి నియంతృత్వ నిరంకుశ పాలనకు గద్దె దించాలన్నారు. పరకాల నియోజకవర్గం కాంగ్రెస్ కు వస్తున్న ఆదరణ చూసి బిఆర్ఎస్ పార్టీకీ భయం పుట్టుకుందనీ,కాంగ్రెస్ ప్రభంజనాన్ని ఎవరు ఆపలేరు, పది యేండ్లలో పరకాల నియోజకవర్గం లో ఏమి అభివృద్ధి చేశారో అధికార పార్టీ నేతలు సమాధానం చెప్పలన్నారు,ఇప్పటికే కారుకు ఆల్రెడీ టైర్లలో గాలి పోయిందన్నారు,కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన 6గ్యారంటీ పథకాలు ప్రజలు ఆకర్షితులు అవుతున్నారని, ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్ పార్టీ సాధ్యమన్నారు, ఈ రోజు ఎన్నికల వచ్చేసరికి సిలిండర్ రూ -400 ఇస్తామని చెప్పడం వారి బిఆర్ఎస్ ప్రభుత్వం మూర?త్వానికి నిదర్శనమని అన్నారు. కేసీఆర్ ఇచ్చిన మేనిఫెస్టో మొత్తం అబద్ధమని ఇచ్చిన హామీలు ఏమాత్రం నెరవేర్చలేదని విమర్శించారు.పరకాల నియోజకవర్గం మార్పుతో పాటు కుటుంబ పాలన నుంచి విముక్తి కోసం కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కామరం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పది సంవత్సరాలు అధికారం లో ఉండి ప్రజలకు పంగనామాలు పెట్టారు.

**బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు తోడు**
**తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం**
**రాజేంద్రనగర్ అభివృద్ధి జరగలేదు : కస్తూరి నరేందర్**
**తెలంగాణ లో బీ ఆర్ ఎస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు : కస్తూరి నరేందర్**
**గోషామహల్ లో ఎంఐఎం పార్టీ అభ్యర్థిని ఎందుకు నిలబెట్ట లేక పోతుంది.**
**ఏఐసీసీ మీడియా స్పోక్స్ పర్సన్, తెలంగాణ ఎలక్షన్ అబ్జర్వర్ శ్యామ మహమ్మద్**
**ఎంఐఎం పార్టీ ఫ్యామిలీ పార్టీ : శ్యామ మహమ్మద్**

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 15/ అక్షరం న్యూస్ :**
తెలంగాణ రాష్ట్రం లో బీ ఆర్ ఎస్ పార్టీ పది సంవత్సరాలు అధికారం లో ఉండి ప్రజలను పట్టించుకోలేదు అన్ని కస్తూరి నరేందర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో తమ ఓటమి ఖాయమని ముఖ్యమంత్రి కేసిఆర్కు తెలిసిపోయిందని కాంగ్రెస్ అధికారంలోకి రావడం తథ్యమని తెలిసిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ విషయాన్ని జీర్ణించుకోలేకపోతుందని ఏఐసీసీ మీడియా స్పోక్స్ పర్సన్, తెలంగాణ ఎలక్షన్ అబ్జర్వర్ శ్యామ మహమ్మద్ అన్నారు. ఈడీ దర్యాప్తులో ఎమ్మెల్సీ కవితను తప్పించడానికి తెలంగాణ ముఖ్యమంత్రి కేసిఆర్ భారతీయ జనతా పార్టీతో చీకటి ఒప్పందం కుదుర్చుకున్నారని శ్యామ మహమ్మద్ ఆరోపించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం మణికొండ మున్సిపాలిటీ పరిధిలో రాజేంద్రనగర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కస్తూరి నరేందర్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏఐసీసీ మీడియా స్పోక్స్ పర్సన్, తెలంగాణ ఎన్నికల అబ్జర్వర్ శ్యామ మహమ్మద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్యామ మహమ్మద్ మాట్లాడుతూ బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు తోడు దొంగలే అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేసిన మెగా ఇంజనీరింగ్ సంస్థ రాష్ట్రాలలో కేంద్ర ప్రభుత్వం అధికారంలో ఉన్న ప్రాంతాలలో నిర్మాణాలు సాగిస్తుందన్నారు. అందుకుగాను బీజేపీకి 336.5 కోట్లు, బీ ఆర్ ఎస్ కి 40కోట్లు ఇచ్చారు అన్ని ఆరోపించారు. బీజేపీ పార్టీకి మిత్రపక్షంగా బీఆర్ఎస్, ఎంఐఎం పని చేస్తున్నాయని ఈ విషయం ప్రజలకు అర్థమైపోయిందన్నారు. లిక్కర్ కేసులో ఈడి దర్యాప్తులో భాగంగా ఢిల్లీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియాను ఈడి అధికారులు అదుపులోకి తీసుకున్నారని ఇప్పటి వరకు కల్వకుంట్ల కవితను ఎందుకు అదుపులోకి తీసుకోలేదు అన్ని ప్రశ్నించారు. ఈడీ దర్యాపులో కవిత పేరును తప్పించడానికి బీజేపీ తో కెసిఆర్ చీకటి ఒప్పందం చేసుకున్నారన్నారు.
ఎంఐఎం పార్టీ ఉత్తరప్రదేశ్లో 96 స్థానాలు, గుజరాత్లో 13 స్థానాలు, బీహార్లో 26 స్థానాలలో పోటీ చేసిన హైదరాబాద్ కేవలం 9 స్థానాలలో మాత్రమే పోటీ చేస్తుందని, ప్రధానంగా గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాజాసింగ్పై ఎంఐఎం ఎందుకు పోటీ చేయడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ హామీలను అమలు చేస్తామన్నారు. ఇది వరకే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో గ్యారెంటీ పథకాలను అమలు చేస్తున్నామని తెలంగాణలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ తెలంగాణకు ఆరు గ్యారెంటీ హామీలను కూడా నేరవేరుస్తామన్నారు. ఈ సమావేశంలో గండిపేట్ మండల్ అధ్యక్షులు అశోక్ యాదవ్ , మణికొండ మున్సిపాలిటీ అధ్యక్షులు జితేందర్ ,టీపీసీసీ సెక్రటరీ షాబుదిన్, కౌన్సిలర్ లక్ష్మీనారాయణ , సీనియర్ నాయకులు కిరణ్, బీ బ్లాక్ అధ్యక్షులు ఖాలీద్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగేందర్ రెడ్డి , కో ఆప్షన్ మెంబర్ తాజుదిన్, మణికొండ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సతీష్ తదితరులు పాల్గొన్నారు.





## కటాక్షపూర్ చెరువు నీటిని దోచుకుంటున్న వ్రిద్ధి కంపెనీ.


**-చోద్యం చూస్తున్న అధికారులు.**
**-నీటి కొరతతో యాసంగి పంట సాగు కష్టమే అంటున్న రైతులు.**
**-నీటి దోపిడీని ఆపాలని రైతుల డిమాండ్.**



హనుమకొండ/అత్మకూర్, నవంబర్ 15 ,అక్షరం న్యూస్,
హనుమకొండ జిల్లా అత్మకూర్ మండలం కటాక్షపూర్ పెద్ద చెరువులోని నీటిని ఎలాంటి అనుమతి లేకుండా గత నేల రోజులుగా 163 వ జాతీయ రహదారి నిర్మాణం గుత్తేదారు (వ్రిద్ధి కంపెనీ) వారు రాత్రింబవళ్లు వందలాది ట్యాంకర్ల తో తీసుకెళ్తున్నారు. తద్వారా చెరువులోని నీటి నిల్వ గణనీయంగా తగ్గాయని రైతులు ఆవేదన వెలిబుచ్చారు. ఒక సారి చెరువు నిండితే రెండు పంటలకు నీరు సమృద్ధిగా ఉండేవి, అలాంటిది వృద్ధి కంపెనీ వారు నీటిని రోడ్డు నిర్మాణంలో వాడు కోవడం తో నీటి కోరత ఏర్పడే దుస్థితి నెలకొందని అన్నారు. కటాక్షాపూర్ చెరువు ఆయకట్టు కింద ప్రతి ఏటా దాదాపు 1500 ఎకరాలు పంట సాగు జరుగుతోంది. చెరువు నిటి పారకం హౌజుబుజుర్గు కటాక్షపూర్, రెళకుంట , నీరుకుళ్ళ,నేరేడు పల్లి, గ్రామాల శివారు వరకు ఉంటుంది. ప్రతి సంవత్సరానికి రెండు పంటలు సాగు చేసుకుంటాం.కాని ఈ సంవత్సరం యాసంగీ పంట వృద్ధి కంపెనీ నీటి దోపిడీ తో సాగు కష్టమే అని వాపోతున్నారు. ఇంత జరుగుతున్న సంబంధిత ఇరిగేషన్ అధికారులు చోద్యం చూస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. అధికారులకు ముడుపులు ముట్ట యేమో అందుకే చర్యలు తీసుకోవడం లేదని రైతులు అనుమానం వ్యక్తం చేశారు. వెంటనే సంబంధిత ఇరిగేషన్ అధికారులు స్పందించి కటాక్షపూర్ చెరువు లోని నిటి దోపిడీని ఆపాలని, లేని తరుణం లో జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేస్తామని తెలిపారు.

## మరియాపురంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

**-మరోసారి దీవించండి మరింత అభివృద్ధి చేస్తా..**
**-యువత భవిష్యత్తుకు బాటలు వేస్తా.మరియాపురం గ్రామం నుంచి అత్యధిక మెజార్టీ ఇస్తాం.**
**-ప్రజల మంచి కోరుకునే మంచి మనిషి చల్లా ధర్మారెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలి..సర్పంచ్ అల్లం బాల్ రెడ్డి.**



**వరంగల్ జిల్లా /గీసుకొండ మండలం /పరకాల నియోజకవర్గం**
గీసుకొండ మండల మరియాపురం గ్రామంలో బుధవారం సాయంత్రం పరకాల ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు.ఈ సందర్భంగా చల్లా మాట్లాడుతూ.. మరియాపురం గ్రామం నుండి ఏకపక్షంగా బిఆర్ఎస్ కు మద్దతు తెలిపిన గ్రామ ప్రజలందరికీ ,అల్లం బాల్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.ఒక్క సారి ఆలోచించండి తొమ్మిది ఎండ్ల క్రితం మరియాపురం గ్రామం ఏ విధంగా ఉందో..ఇప్పుడు ఎలా ఉందో గుర్తుచేసేసుకొండి..బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి చూసి కాంగ్రెస్,బిజెపి పార్టీలకు గుండెల్లో దడ పుడుతోంది.అందుకే ప్రతిపక్షాలు బిఆర్ఎస్ ప్రభుత్వంపై దుస్ప్రచారాలు,కుట్రలు చేస్తున్నారు.వాటిని తిప్పికొట్టాల్సిన భాధ్యత మనపై ఉందన్నారు.నేడు సిఎం కేసీఆర్ గారు రైతులకు ఉచిత విద్యుత్, రైతుబంధు,రైతుభీమ ఇచ్చి అండగా నిలిచారు,కనుమరుగవుతున్న కులవృత్తులకు ప్రోత్సాహకాలు అందించారు,ఆసరాతో పేద ప్రజలకు అండగా నిలిచారు,గూడు లేని వారికి గృహలక్ష్మి ఇండ్లు మంజూరు చేశారు,ఆడపడుచు పెళ్లికి లక్ష రూపాయల కళ్యాణలక్ష్మి కానుక ఇచ్చారు.ఇన్ని చేసినా కేసీఆర్ కు మనమేమివ్వాలి.మద్దతివ్వాలి. మద్దతిచ్చి మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలి.సీఎంగా కేసీఆర్ ఉంటేనే మన రాష్ట్రం సురక్షితంగా ఉ%శీ%టుంది.కాంగ్రెస్ బిజెపి పార్టీలను నమ్మితే రాష్ట్రాన్ని ఆగం చేస్తారు.దయచేసి ప్రజలారా ఆలోచించండి. ఆగం కాకండి,కేసీఆర్ ను గెలిపి%శీ%చుకుందాం మన తెలంగాణాను కాపాడుకుందమన్నాడు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ప్రజలందరూ నిర్భయంగా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి: ఎస్పీ డా.వినీత్.జి ఐపిఎస్

**కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫ్లాగ్ మార్చ్ లో పాల్గొన్న జిల్లా ఎస్పీ**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ అక్షరం న్యూస్/ నవంబర్ 15:**
లక్ష్మీదేవిపల్లి మార్కెట్ యార్డ్ నుండి కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ వరకు నిర్వహించిన ఫ్లాగ్ మార్చ్ నందు జిల్లా ఎస్పీ డా.వినీత్.జి ఐపిఎస్ పాల్గొన్నారు.ఈ నెల 30వ తేదీన తెలంగాణ రాష్ట్ర సార్వత్రిక ఎన్నికల సందర్భంగా జరగనున్న పోలింగ్ నకు ప్రజలంతా హాజరై తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేందుకు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలింగ్ కేంద్రాలలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ డా.వినీత్.జి ఐపిఎస్ తెలిపారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా అన్ని విధాల చర్యలు చేపడుతున్నామని అన్నారు.ప్రజలలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకే జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ లను నిర్వహించడం జరుగుతుందని అన్నారు.మద్యం,నగదు మరియు ఇతర వస్తువుల ద్వారా ఎవరైనా ఓటర్లను ప్రలోభపెడుతున్నట్లు తమ దృష్టికి వస్తే ఎన్నికల నియమాలు ప్రకారం వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఎవరైనా ప్రవరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## కుట్రలతో వస్తున్న కాంగ్రెస్, బిజెపి పార్టీ లను తరిమికొట్టండి - ఎమ్మెల్యే చల్లా

**టెక్స్ టైల్ పార్క్ ద్వారా యువత భవిష్యత్ కు బాటలు వేస్తాం.**



**వరంగల్ జిల్లా /గీసుకొండ మండలం /అక్షరం న్యూస్ :**
పరకాల నియోజకవర్గంలోని గీసుగొండ మండల కేంద్రంలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా పాల్గొన్న పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న కర్ణాటక రాష్ట్రంలో అమలు కానీ సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో ఎలా ఇస్తారని ప్రజలు ప్రశ్నించాలి.రైతులకు 24 గంటల కరెంట్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని,ఆనాడు కరెంట్ లేక రైతులు ఇబ్బంది పడ్డారని అప్పుడు పరిస్థితి నేటి పరిస్థితి గురించి ఆలోచించాలని అన్నాడు.తెలంగాణ రాష్ట్రంను ఎడారిగా మార్చింది కాంగ్రెస్ పార్టీని,రైతులకు పెట్టుబడి సాయం అందిస్తున్న నాయకుడు కేసీఆర్ గారని,రైతు బీమా పథకం ద్వారా రైతు కుటుంబంకు ధీమా కల్పిస్తున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని,రైతు బీమా మాదిరిగా తెల్ల రేషన్ కార్డు కేసీఆర్ బీమా ద్వారా అమలు చేసి రాష్ట్రంలోని ప్రజలందరికీ బీమా చెల్లించి కడుపులో పెట్టి కాపాడుకునే నాయకుడు కేసీఆర్ గారని,అభివృద్ధి, సంక్షేమం మరింత జరగాలంటే మళ్ళీ కేసీఆర్ రే రావాలని అన్నాడు.కుట్రలతో కాంగ్రెస్ పార్టీ ఉందని,అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను అయోమయంలో ఉండాలని ఓట్లు దండుకోవాలని చూస్తున్నారని ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని అన్నాడు.టెక్స్ టైల్ పార్క్ నియోజకవర్గంకు తీసుకువచ్చామని దాని ద్వారా ఎంతో మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు దక్కించుకుంటామని అన్నాడు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు..



# తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యం

**ఆమరణ నిరాహార దీక్ష చేస్తేనే తెలంగాణ వచ్చింది**
**50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రజలకు చేసిందేమి లేదు**
**వ్యవసాయానికి 5 గంటల కరెంటు కావాలా 24 గంటల కరెంటు కావాలా**
**అభ్యర్థి గుణ గణాలను చూసి ఓటేయండి**
**ఎల్లారెడ్డిని అభివృద్ధి చేయడానికే కామా రెడ్డి లో పోటీచేస్తున్న**
**బి ఆర్ ఎస్ అభ్యర్థి జజాల సురేందర్ ను భారీ మెజార్టీతో గెలిపించండి**
**ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్**





కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్ 15/అక్షరం న్యూస్: తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కేవలం బి.ఆర్.ఎస్ తోనే సాధ్యమని ము ఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు బుధవారం ఎ ల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్ర జా ఆశీర్వాద సభలో ఆయన ప్రసంగించా రు 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తీరని అన్యాయం జరిగింద ని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కాంగ్రెస్ ఎ ప్పుడు అడ్డంకులే సృష్టించిందని గతంలో తెలంగాణను ఆంధ్రలో కలిపింది కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు ఎంతోమంది విద్యా ర్థుల బలిదానాలతో కొట్లాడి తెలంగాణను సాధించుకున్నామనీ అన్నారు ఎల్లారెడ్డి ని యోజక వర్గాన్ని ఊహించిన రీతిలో అభి వృద్ధి చేస్తానని అందుకే తాను కామారెడ్డి నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్నానని తెలిపారు సురేందర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కామారెడ్డి పట్టణానికి దీటు గా ఎల్లారెడ్డి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయిస్తానని అన్నారు రైతుల శ్రేయస్సు కో రి ప్రారంభించిన రైతు బంధు పథకం 24 గంటల ఉచిత కరెంటును కాంగ్రెస్ పార్టీ నాయకులు వృధా అంటున్నారని రైతు లకు ఎంతో సౌకర్యవంతంగా ఉన్న ధరణిని తీసుకుపోయి బంగాళాఖాతంలో కలిపేస్తా మని అంటున్నారని దీనికి ప్రజలే తమ ఓటు ద్వారా బుద్ధి చెప్పి కాంగ్రెస్ పార్టీనే బంగాళాఖాతంలోకలిపేయాలని సూచిం చారు బీ ఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తే రైతులకు అందించే రైతుబంధును విడతల వారీగా 16000 అందజేస్తామని తెలిపారు అభివృద్ధిలో సంక్షేమ పథకాల అమలుతో పాటు వ్యవసాయ రంగంలో తెలంగాణ దే శంలోనే నెంబర్ వన్ గా నిలిచిందని తెలి పారు సమైక్య రాష్ట్రంలో రైతుల పరిస్థితి అత్యంత దారుణంగా ఉండేదని వ్యవసా యదారునికి ఎవరు పిల్లను ఇవ్వడానికి ముందుకు రాలేరని ప్రస్తుతం పిల్లను ఇవ్వ డానికి భూమి ఎంత ఉందని అడుగుతు న్నారని అన్నారు తెలంగాణ సాధించుకు న్నాక భూముల ధరలకు రెక్కలు వచ్చా యని ఎకరా భూమినీ రైతులు 35 లక్షలకు అమ్ముకుంటున్నారని తెలిపారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు కరెంటు కష్టాలు తప్పవని ధరణి రద్దవుతుందని మ ళ్లీ పైరవీకారుల రాజ్యం ఏలుతుందని తె లిపారు తెలంగాణ రాష్ట్రంలో విద్య వైద్య రంగంలో ఎంతో అభివృద్ధి సాధించుకున్నా మని జిల్లాకొక మెడికల్ కళాశాలను ఏర్పా టు చేసుకొని వేల సంఖ్యలో డాక్టర్లను త యారు చేసుకుంటున్నామని ప్రైవేటు ఆ సుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రు లలో సేవలు అందుతున్నాయని తెలిపారు మూడు కోట్ల మందికి ఉచితంగా కంటి ప రీక్షలను వారి గ్రామాలలోనే చేయించికంటి అద్దాలను అందించామని విద్యాభివృద్ధిలో భాగంగా గురుకులాలను స్థాపించి కార్పొ రేట్ తరహాలో విద్యార్థులకు విద్యను అం దిస్తున్నామని తెలిపారు ఎల్లారెడ్డి బీ ఆర్ ఎస్ అభ్యర్థి జాజాల సురేందర్ తెలంగాణ ఉద్యమకారుడని మంచి మనసున్న వ్యక్తి గా పేర్కొంటూ స్థానికంగా ఉండి ప్రజలకు సేవలందిస్తాడని మనిషిని గుర్తించి సురేం దర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని సూచించారు ఈ కార్యక్రమంలో మాజీ స్పీ కర్ మధుసూదనాచారి మాజీ మంత్రి నేరెళ్ల ఆంజనేయులు మాజీ ఎమ్మెల్యే జనార్ధన్ గౌడ్ హైదరాబాద్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ రావుజిల్లా పరిషత్ చైర్పర్సన్ దఫేదర్ శోభ రాజు మునిసిపల్ చైర్మన్ కు డుముల సత్యనారాయణ జెడ్పిటిసిలు ఉ షా గౌడ్ మనోహర్ రెడ్డి ఎంపీపీ మాధవి బా ల్రాజ్ గౌడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ కాశీ నా రాయణ డిసిసిబి డైరెక్టర్ కాసాల శ్రీనివాస రెడ్డి సొసైటీ చైర్మన్ ఏగుల నర్సింలు మైనా రిటీ సీనియర్ నాయకుడు మహమ్మద్ ష రీఫ్ తదితరులు టిఆర్ఎస్ పార్టీ నాయకు లు కార్యకర్తలు నియోజకవర్గ ప్రజలు భారీ సంఖ్యలో హాజరయ్యారు

# కాంగ్రెస్ కు ఓటేస్తే ప్రజలు ఆగమైతరు..

- **ఆరు సూత్రాలు నమ్మితే ప్రజలు ఆగమవ్వడం ఖాయం..**
- **యువత చూపు అంతా బీఆర్ఎస్ వైపే ఉంది**
- **అన్నివర్గాల అభ్యున్నతి కోసమే బీఆర్ఎస్మేనిఫెస్టో**

**జోరుగా బీఆర్ఎస్ అభ్యర్థి రసమయి ప్రచారం**



**కరీంనగర్, తిమ్మాపూర్ నవంబర్ 15 (అక్షరం న్యూస్)**
కాంగ్రెస్ మాయమాటలు మోసపూరిత హామీలు, వారంటీ గ్యారెంటీ లేని ఆరు సూత్రాల దొంగ కాంగ్రెస్ హామీలను నమ్మి ప్రజలు ఓటేస్తే ఆగమైతరని మళ్లీ ఊర్లను అంధకారం చేస్తారని మానకొండూర్ ఎమ్మెల్యే, తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ రసమయి బాలకిషన్ అన్నారు.తిమ్మాపూర్ మండలంలోని మల్లాపూర్, పోలంపల్లి, నర్సింగపూర్, రామక్రిష్ణ కాలనీ, పర్లపల్లి గ్రామాలలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ప్రజలు వందలాది సంఖ్యలో తరలివచ్చి ప్రజానేత రసమయయి కి బొట్టుపెట్టి, మంగళహారతులు పట్టి బతుకమ్మలతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మాట్లాడుతూ..కాంగ్రెస్ పాలనలో ఊర్లలో త్రాగునీళ్లు లేవని, పంటలకు సాగునీళ్లు లేక ప్రజలు ఊర్లను వదిలి పట్టణాలకు పోయి బ్రతికారని పేర్కొన్నారు.కేసీఆర్ సీఎం అయ్యాక మిషన్ భగీరథ ద్వారా ఊరూరా త్రాగునీళ్లు, కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా సాగునీళ్లు ఇచ్చి రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని పేర్కొన్నారు.నెర్రెలు భారిన నెలలకు గోదావరి నీళ్లు ఇచ్చి పచ్చటి మాగానులుగా తీర్చిదిద్దడం జరిగిందని,రైతుబంధు ద్వారా ఎకరాకు 10వేల పెట్టుబడి సాయం, రైతుభీమా ద్వారా 5లక్షల సాయం ఇచ్చి అదుకున్నామని అన్నారు.కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకాల ద్వారా పేదింటి ఆడబిడ్డలకు లక్ష 116 సాయం అందించడం జరుగుతుందన్నారు.కాంగ్రెస్ అభ్యర్థి కవ్వంపల్లి కి సంస్కారం లేదని, కనీస జ్ఞానం లేకుండా ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నాడని, కాంగ్రెస్ మాయాలోపడి ప్రజలు ఆగం కావొద్దన్నారు.కరోనా సమయంలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్న సమయంలో అప్పుడు కాంగ్రెస్ అభ్యర్థి కవ్వంపల్లి కి ప్రజలు ఎందుకు గుర్తు రాలేదని, ఇప్పుడు ప్రజలను కలిసేందుకు కవ్వంపల్లి ఏ ముఖం పెట్టుకుని ఊర్లలోకి వస్తున్నాడని అన్నారు.ప్రతి దళిత కుటుంబానికి 10లక్షల సాయం చేస్తామని, ప్రభుత్వ భూములకు పట్టాలు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు.మల్లాపూర్ ప్రచారంలో ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు డా. బత్తిని కీర్తి లత గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బీఆర్ఎస్ పార్టీ పటిష్టతకు సైనికుడిగా పనిచేయాలని బీఆర్ఎస్ అభ్యర్థి డా.రసమయి బాలకిషన్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి తోడ్పడే విధంగా మ్యానిఫెస్టో ఉందని, సబ్బండ వర్గాల ప్రజలకు ఉపయోగంగా రాబోయే ఎన్నికల్లో విజయం తథ్యమని, బీఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రావుల రమేష్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు డా. బత్తిని కీర్తి లత గౌడ్, నుస్తూలపూర్ సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రవీందర్ రెడ్డి, ఆయా గ్రామల సర్పంచులు, ఎంపిటిసిలు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## ఉరేసుకుని యువకుడు ఆత్మహత్య...




**బచ్చన్నపేట/నవంబర్15/అక్షరం న్యూస్:**
అనుమానాస్పద స్థితిలో ఓ యువకుడు ఉరేసుకుని మృతి చెందిన ఘటన బచ్చన్నపేటలో బుధవారం తెల్లవారుజామున జరిగింది. ఎస్సై కంకాల సతీష్ తెలిపిన వివరాల ప్రకారం... బచ్చన్నపేట మండలంలోని గోపాల్ నగర్ గ్రామానికి చెందిన వద్ది దుర్గేష్ (22) మంగళవారం రాత్రి మళ్ళీ వస్తా అని ఇంట్లో చెప్పి వెళ్లి, తెల్లవారుజామున వరకు తిరిగి రాలేదని తల్లి భాగ్య పిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. బుధవారం తెల్లవారుజామున మండలంలోని నారాయణపూర్ శివారు దుర్గమ్మ ఆలయం వెనక చెట్టుకు ఉరేసుకుని మృతి చెందినట్లు తెలిపారు. తల్లి భాగ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు. మృతి చెందడానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

## కడియం సమక్షంలో బిఆర్ఎస్ లో చేరిన యువకులు

**జనగామ జిల్లా/రఘునాథపల్లి, /( అక్షరం న్యూస్)నవంబర్ 15:**
రఘునాథపల్లి మండలం కుర్చపల్లి గ్రామంలోని యువకులు పలువురు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బుధవారం గ్రామంలో జరిగిన బిఆర్ఎస్ ఆత్మీయ సభకు కడియం శ్రీహరి ముఖ్యఅతిథిగా హాజరు కాగా జడ్పీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు, స్థానిక జడ్పీటీసీ బొల్లం అజయ్, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు దుబ్బాక హరీష్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామంలోని యువకులు తోకల అనీల్, పార్నంది కార్తీక్, సంతోష్, శ్యామ్, శ్రీధర్, కొట్టె వర్ధన్, ప్రవీణ్. సరేష్, సింగపురం సందీప్, తోకల అజయ్, శ్రీకాంత్, పవన్, మునుపట్ల రాజశేఖర్. తోకల రాజేష్, అనీల్, రాజ్ కుమార్, సందీప్, సాగర్, సరుగుల అశోక్, పార్నంది సాకేత్, వంశీ, తోకల విక్రమ్, రాకేష్, పార్నంది ప్రవీణ్, ముశుపట్ల పోక్కయ్య. తోకల సుధాకర్, ఎల్లయ్య, భాస్కర్, బొమ్మగల్ల యాకుబ్, మండ స స్. ఇమామ్ సరేష్ బాబు, చాగంటి దిలీప్ బీఆర్ఎస్ లో చేరగా వారికి కడియం శ్రీహరి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కెసిఆర్ ద్వారానే తెలంగాణ సంక్షేమంగా ఉంటుంది..

### కాంగ్రెస్ వస్తే మళ్ళీ కరెంటు కష్టాలే..

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ నవంబర్ 15 /అక్షరం న్యూస్ :**
మూడు గంటలు కరెంట్ ఇవ్వమన్నా కాంగ్రెస్ కావాలా 24 గంటలు ఉచిత కరెంటు ఇస్తున్న టిఆర్ఎస్ కావాలా..తేల్చాల్సింది ప్రజలే రాముడి ప్రతిమ పేరుతో రాజకీయ చేయడం తగదు.
మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు ఇచ్చింది రాముడు ప్రతిమే కదా...కెసిఆర్ కంటే దైవభక్తి కాంగ్రెస్ కి ఎక్కువగా ఉందా.కాంగ్రెస్ పార్టీపై విరుచుకుపడ్డ ఎమ్మెల్సీ తాత మధు..భద్రాద్రి ఎమ్మెల్యేగా గెలిపిస్తే పోదెం వీరయ్య చేసింది ఏమిటి..
భద్రాచలంలో ములుగు సాంప్రదాయం. ములుగు దందా తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్న ఎమ్మెల్యే.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం మొత్తం ములుగు ప్రజలతో నిండిపోయి ఉంటుంది..భద్రాచలం నియోజకవర్గంలో గిరిజన ప్రజలు లేరా. భద్రాద్రి ప్రజల అభివృద్ధి కొరకే పార్టీ మారాను. భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య పైకి కనపడేంత మంచి వ్యక్తి కాదు.పొదెం వీరయ్యను ములుగు పంపండి.... మన ప్రాంత వ్యక్తి తెల్లం వెంకట్రావు ను ఆశీర్వదించండి...రావులపల్లి రాంప్రసాద్. పట్టణంలో ఇటీవల టిఆర్ఎస్ పార్టీలో చేరిన రావులపల్లి రాంప్రసాద్ స్వగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ తాత మధు మాట్లాడుతూ కాంగ్రెస్ 50 ఏళ్ల కాలంలో ఏం చేసిందో ప్రజలందరికీ తెలుసునని తొమ్మిదిన్నేర కాలంలో బంగారు తెలంగాణగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్కే దక్కుతుందని అన్నారు.. కాంగ్రెస్ నాయకులు చదువుకొని మాట్లాడుతున్నారో చదువు లేక మాట్లాడుతున్నారు అర్థం కావడం లేదని మూడు గంటలు కరెంటు రైతులకు ఇస్తే సరిపోతుందని అద్దెకు తెచ్చుకున్న పిసిసి ప్రెసిడెంట్ మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని అన్నారు.. రాముడి పేరుతో రాజకీయం తగదని మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు బహుకరించిన ప్రతిమ రాముడు కాదా అని ప్రశ్నించారు కేసీఆర్ కంటే దైవభక్తి కాంగ్రెస్ పార్టీకి ఉందా అయోధ్య బాబ్లీ మసీద్ వివాదాన్ని లేపింది కాంగ్రెస్ పార్టీ కాదా అని ప్రశ్నించారు.ఈ మీడియా సమావేశంలో మల్లెల రవిచంద్ర.గూడపటి శ్రీను. బి ఆర్ ఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు అరికెల తిరుపతిరావు. కోండిశెట్టి కృష్ణమూర్తి.అకోజు సునీల్.కోలా రాజు.హాలిమ్ ఖాన్. నర్సింహులు. మరెడ్డి గణేష్.కొలిపాక శివ.విశ్వనాథ్. తదితరులు పాల్గొన్నారు



## పేదలకు కాలనీలను నిర్మించిన చరిత్ర సిపిఐఎం ది...

**పేదల భూములు గుంజుకున్న ఘనత కాంగ్రెస్ బిఆర్ఎస్ ది..**
**పేదల గొంతుక కారం పుల్లయ్యను గెలిపించండి**
**సిపిఐఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్**



**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /నవంబర్ 15/ అక్షరం న్యూస్ :**
పట్టణంలో పేదల కోసం పోరాటం చేసి నివాస కాలనీలను ఏర్పాటు చేసిన చరిత్ర సిపిఐఎం కి ఉందని పేదల భూములు గుంజుకొని రియల్ ఎస్టేట్ అపారాలు చేసే ఘనత కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీ నాయకులకి దక్కుతుందని సిపిఐఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్ అన్నారు.
పట్టణంలోని శ్రీలంక అశోక్ నగర్ కొత్త కాలనీలలో సిపిఐఎం నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.భద్రాచలం ప్రజల దహార్తి తీర్చేందుకు మూడు వాటర్ ట్యాంకులను ఏర్పాటు చేసిన ఘనత అమర జీవులైన సున్నం రాజయ్య కుంజ బుజ్జి లకే దక్కుతుందని అన్నారు. భద్రాచలం పట్టణానికి డిగ్రీ పీజీ కాలేజీలను సాధించి ఏజెన్సీ పిల్లలకు ఉన్నత విద్యను అందేలాగా సిపిఎం పార్టీ ప్రజాప్రతినిధులు కృషి చేశారని గుర్తు చేశారు. సిపిఐఎం ప్రజా ప్రతినిధులు పుంజా బుజ్జి సున్నం రాజయ్య మీడియం బాపూరాల తో పాటు జడ్పిటిసి ప్రభావతి ఆయంలోనే భద్రాచలం పట్టణంలో అనేక రకాల మౌలిక సదుపాయాలను కల్పించామని అన్నారు.పేదల తరఫున అనేక రకాల పోరాటాలు చేసి సాధించే ప్రస్తుత ఎమ్మెల్యే భద్రాచలం పట్టణానికి ఒక రూపాయి నిధులు కూడా తీసుక రాలేక చేతకాని ఎమ్మెల్యేగా మిగిలారని విమర్శించారు. భద్రాచలం అభివృద్ధి ఐదు సంవత్సరాలుగా నిలిచిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి చేయకపోగా ప్రభుత్వ పథకాలలో సైతం అవినీతికి పాలుపడ్డ ఘనత కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య కె దక్కుతుందని అన్నారు. ఒక అవకాశం వస్తే భద్రాచలం మొత్తాన్ని దోచుకోవాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎదురుచూస్తున్నారని ఈ ప్రమాదాన్ని గుర్తించి పట్టణ ప్రజలు సిపిఐఎం పార్టీకి ఓటు వేసి పోరాడే కారం పుల్లయ్యను అసెంబ్లీకి పంపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రశెట్టి వెంకట రామారావు సంతోష్ శాఖ సభ్యులు సతీష్ బాబు పుణ్యవతి గణపతి అమ్మ గౌతమి రవణమ్మ సులోచన రజిని తదితరులు పాల్గొన్నారు

# వార్ వన్ సైడ్....

**అహంకారానికి.. ఆత్మగౌరవానికి.. మధ్య జరిగే పోరులో వీరన్నకే జై అంటున్న భద్రాచలం ఓటర్లు**





**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /నవంబర్ 15/ అక్షరం న్యూస్ :**
ఈనెల 30 తారీఖున జరగనున్న సార్వత్రిక ఎన్నికల పోరులో భద్రాచలం నియోజవర్గంలో హోరా హోరి తప్పదు అనుకున్నప్పటికీ మారుతున్న సమీకరణ నేపథ్యంలో వార్ వన్ సైడ్ అని స్పష్టంగా కనబడుతుంది. కెసిఆర్ అహంకార పూరిత వైఖరికి భద్రాచలం ప్రజల ఆత్మ గౌరవానికి ప్రతీకగా నిలిచిన పొదెం వీరయ్యకు మధ్య జరిగే పోరు లో భద్రాచలం నియోజకవర్గం ఓటర్లు వీరన్న కె జై అంటున్నారు. డబ్బు కోసమో పదవి కోసమో నమ్ముకున్న పార్టీని నమ్మిన ప్రజలను వంచించకుండా నిస్వార్థ రాజకీయపరుడుగా నిలిచిన పొదెం వీరయ్య పట్ల భద్రాచలం నియోజవర్గంలో అంతకంతకు ఆదరణ పెరుగుతుందని తెలుస్తుంది. ఐదేళ్ల కాలంలో మూడు పార్టీలను మార్చి రాజకీయాలంటే వ్యాపార లాగా చూసే వెంకట్రావుకి ఎన్నికల్లో మరోసారి ఘోర ఓటమి తప్పదని స్పష్టమైన సర్వేలు వినబడుతున్నాయి. భద్రాచలం పట్టణం నుండి వాజేడు మండలం వరకు పొదెం వీరయ్య ప్రచారానికి వేలాదిక తరలివస్తున్న ప్రజలు ఎన్నికలలో వీరన్నకి మెజార్టీ సైతం అదే స్థాయిలో ఇస్తారని అర్థమవుతుంది. మరోపక్క రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ గాలి వీస్తున్న కచ్చితంగా ఈ ఎన్నికలలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపడతాదని స్పష్టమవుతున్న నేపథ్యంలో భద్రాచలం నియోజకవర్గం లో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే అభివృద్ధిలో భద్రాద్రి అగ్రస్థానంలో నిలుస్తుందని ప్రజల అంచనా వేస్తున్నారు.ఒకవైపు బాలసాని లక్ష్మీనారాయణ తన రాజకీయ చాతుర్యంతో ఓటర్లను ఆకట్టుకోవటమే కాక గ్రామాలలో కీలకమైన వ్యక్తులను కాంగ్రెస్ పార్టీలో తీసుకరావడంలో విజయం సాధిస్తున్నారు. మరోపక్క తెలుగుదేశం సిపిఐ మిత్ర పక్షాలు కూడా తమదైన స్థాయిలో వీరన్న గెలిపించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారు.భద్రాద్రి అభివృద్ధి పట్ల బిఆర్ఎస్ పార్టీ అవలంబిస్తున్న విధానాలను చూసి ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి ఎన్నికలు తగిన బుద్ధి చెప్పటం కోసం కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజార్టీని కట్టబెడతారని ఇప్పటికే అన్ని సర్వేలు స్పష్టం చేశారు. ఏదేమైనప్పటికీ భద్రాద్రి మన్యం ప్రజలు మరోసారి వీరన్న కె ఎమ్మెల్యే పదవి కట్ట పెడతారని స్పష్టమైనది

## భూపాలపట్నం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గడప గడప కు ప్రచారం



**చొప్పదండి /కరీంనగర్,నవంబర్ 15 (అక్షరం న్యూస్ )**
కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం భూపాలపట్నం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలను గడప గడపకు ఓటర్లకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మేడిపల్లి సత్యం ను అధిక మెజార్టీ తో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దతు కోరినారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మునిగాల సుధాకర్ గౌడ్,దాడి హన్మయ్య,మంద రవి, మడి పెల్లి స్వామి,బత్తిని సాగర్, మాచర్ల అజయ్ యూత్ కాంగ్రెస్ నాయకులు బండారి అఖిల్ గౌడ్, మునిగాల కిరణ్,మంద ప్రవీణ్ ,మునిగాల ఆదర్శ్ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ కి పెరుగుతున్న జనాధారణ చూసి ఓర్వలేకే బి.ఆర్.ఎస్ నాయకులు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు.

**స్వచ్ఛందంగా ప్రజలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు,అది చూసి బి.ఆర్.ఎస్ నాయకులకు మతిభ్రమించి మాట్లాడుతున్నారు. పది సంవత్సరాల్లో అభివృద్ధి ఎందుకు చేయలేదని,బి.ఆర్.ఎస్ నాయకులను ప్రతి చోట నిలదీస్తున్న ప్రజలు,ప్రజల ఓట్లు ఎలా అడగాలో తెలియకనాపై బురద జల్లుతున్నారు.భద్రాచల శాసన సభ్యులు,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదెం వీరయ్య.మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ.**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /నవంబర్ 15 /అక్షరం న్యూస్ : ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో భద్రాచల శాసనసభ్యులు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదెం వీరయ్య మాట్లాడుతూ.పది సంవత్సరాల లో బి.ఆర్.ఎస్ పార్టీ భద్రాచల ప్రాంత సమస్యలను గాలికి వదిలేసి,100 కోట్లు, 1000 కోట్లు అని భద్రాచల రామయ్యను, భద్రాచల ప్రజలను చేసిన మోసం ప్రజలందరికీ అర్థమైంది.

సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ పార్టీ ఏం మండలానికి ప్రచారానికి వెళ్లిన ప్రజలందరూ 10 సంవత్సరాలలో ఈ ప్రాంతానికి మీరు ఏం చేశారని ఓట్లు అడుగుతున్నారని తిరగబడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అయితేనే భద్రాచల ప్రాంత సమస్యలను తీరుస్తుందని ప్రజల నమ్మి విశ్వసించి కాంగ్రెస్ పార్టీలో స్వచ్ఛందంగా చేరుతున్నారని. కాంగ్రెస్ పార్టీకి వస్తున్న జనాధారణ చూసి బిఆర్ఎస్ నాయకులకు మతిభ్రమించి, ఏమి చేయాలో పాలు పోక, నాపై బురదజల్లే ప్రయత్నం చేస్తూ ప్రజలను మోసం చేసి ఓట్లు దండుకోవాలని చూస్తున్నారు అని, మీరు నాపై వేసే నిందలు నిజమా అబద్ధాల మీ విజ్ఞతకే వదిలేస్తున్నానని వీరయ్య మాట్లాడారు.అనంతరం బాలసాని లక్ష్మీనారాయణ మాట్లాడుతూ. నాపై కానీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఉన్న వీరయ్య పై గానీ అణిచిత వ్యాఖ్యలు చేయటానికి ఎమ్మెల్సీ తాతా మధుకి అర్హత లేదని....

నిన్ను ఈ సార్వత్రిక ఎన్నికలకు భద్రాచల నియోజకవర్గం ఇన్చార్జిగా వేస్తే, నువ్వే అభ్యర్థులు లాగా ఫీల్ అవుతూ వెంకట్రావుని తోలుబొమ్మను చేసి ఆడుకుంటున్నావని. వీరన్న స్థానికుడు కాదని చెప్పే నువ్వు, కొన్ని రోజుల క్రితమే అమెరికా నుంచి వచ్చి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ పదవి వెలగబెడుతున్నావు తప్ప నువ్వు ఈ ప్రాంతం వాడివా అని,నీకు ఈ ప్రాంతంలో ఎక్కడ ఏ ప్రాజెక్టు ఏ టైం లో నిర్మించారో తెలియదు,కనీసం భద్రాచలం యొక్క మూలాలు కూడా తెలియని వ్యక్తివి నువ్వు అని అన్నారు.ఎమ్మెల్సీ పదవుల్లో ఉండి ఏ రోజైనా భద్రాచల ప్రాంత సమస్యలపై సీఎం కేసీఆర్ దగ్గర నోరు తెరిచావా, ఈరోజు ఎన్నికల ఇన్చార్జిగా వచ్చి ఈ ప్రాంతానికి మా అభ్యర్థిని గెలిపిస్తే అది చేస్తాం ఇది చేస్తామని మాయమాటలు చెప్పుకుంటూ తిరుగుతున్నావు.

మీ బీఆర్ఎస్ పార్టీ నాయకులకు సవాలు విసురుతున్న, మీకు నిజంగా దమ్ము ధైర్యం ఉంటే ఈ ప్రాంతంలో మీరు చేసిన అభివృద్ధి గురించి గానీ, రామాలయానికి ఇక్కడి ప్రజలకు మీరు చేసిన మంచే ఏదైనా ఉంటే ఆ విషయాలను ప్రజలకు వివరించి ఓట్లు అడగాలని.

అంతేగాని వ్యక్తిగతంగా విమర్శించి బురద జల్లి, మాయమాటలతో ప్రజలను మోసం చేసి ఓట్లు దండుకుందామంటే ప్రజలు ఇంకా మీ చేతుల్లో మోసపోవడానికి సిద్ధంగా లేరని. దళిత బంధు విషయంలో సాక్షాత్తు మీ అధినాయకుడు సీఎం కేసీఆర్ ఏ నీ బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యేలే వసూళ్లకు పాల్పడ్డారని పత్రికాముఖంగా బహిర్గతంగా చెప్పారు ఇక్కడి కొత్తగూడెం నియోజకవర్గం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పై, ఒక వికలాంగుడు సైతం మూడు లక్షల రూపాయలు ఇస్తేనే దళిత బంధు ఇస్తారా అంటూ బి ఆర్ ఎస్ ప్రచార రథం ని ఆపిన విషయాలు మీకు కనబడటం లేదా.మీరు మా కాంగ్రెస్ పార్టీ నాయకులపై విమర్శలు చేస్తుంటే దొంగే దొంగ అన్నట్టుగా ఉంది. మీకు ఒకటే చెప్పదలుచుకున్నాం మీరు మాపై ఒక్క వేలు చూపిస్తే, మీ వైపు చూపిస్తాయి, మీరు మమ్మల్ని విమర్శించేంత శుద్ధపూసలేం కాదని విమర్శలు చేశారు. మీకు ఒకటే సవాలు విసురుతున్నాం భద్రాచలానికి ఎన్ని నిధులు తీసుకువచ్చి ఇక్కడ ఏ అభివృద్ధి పనులు చేశారో దమ్ము ధైర్యం ఉంటే అభివృద్ధి విషయంలో చర్చికి రావాలని,ప్రజల్లోకి వెళ్లి చర్చించుకోవడానికి మేము సిద్ధంగా ఉన్నామని ఆయన అన్నారు.

సిపిఐ నాయకులు రావులపల్లి రవికుమార్ మాట్లాడుతూ

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా సిపిఐ పార్టీ కాంగ్రెస్ పార్టీతో ఈ ఎన్నికల్లో పొత్తుల్లో ముందుకు వెళుతుందని..పోయిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా వీరయ్య విజయంలో సిపిఐ పార్టీ కీలక భూమిక పోషించిందని...ఈసారి కూడా మా పార్టీ సిద్ధాంతాలకు మా పార్టీ సూచనల మేరకు వీరయ్య విజయంలో కీలకపాత్ర పోషిస్తామని..కొంతమంది మా పార్టీని వీడి ఇంకా సిపిఐ పని అయిపోయింది సిపిఐ లో ఉన్న వాళ్ళందరూ కూడా టిఆర్ఎస్ పార్టీకే పని చేస్తారని చెప్పుకోవడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని....ఎర్రజెండా ఎప్పుడు రెపరెపలాడుతుంది తప్ప నేలకొరకే సమస్య లేదని, పార్టీ పని అయిపోయిందని చెప్పి విమర్శలు చేసే వారికి బుద్ధి చెప్పే విధంగా సిపిఐ పార్టీ వీరయ్య ని గెలిపించి మా సత్తా ఏంటో చూపిస్తామని సవాల్ విసిరారు ఈ సమావేశంలోటిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్,ఎల్డిఎం కోఆర్డినేటర్ నల్లపు దుర్గాప్రసాద్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు చింతరేల రవికుమార్, టిడిపి నాయకులు ఎస్కే అజిమ్,కోనేరు రాము కుంచాల రాజారాం,సిపిఐ నాయకులు రావులపల్లి రవికుమార్ కల్లూరు వెంకటేశ్వర్లు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బలుసు నాగ సతీష్, దొడ్డిపట్ల సత్య లింగం, ఎన్.ఎస్.యు.ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్,యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు చింతరెల సుధీర్, యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్, తమ్మల్ల వెంకటేశ్వర్లు,రాగం సుధాకర్,ఎండి జిందా, దొడ్డిపట్ల కోటేష్,చెంచు సుబ్బారావు, వరుణ్, సోషల్ మీడియా సిద్ధి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## మణికొండలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 15/ అక్షరం న్యూస్**
: కాంగ్రెస్ పార్టీని ప్రజలు విశ్వసిస్తున్నారని మాజీ ఎంపీటీసీ రాజు అన్నారు. బుధవారం మణికొండ తిరుమల హిల్స్, సెక్రటేరియట్ కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్ పార్టీనే విశ్వసిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు ప్రవీణ్ కుమార్, సుబ్బా రెడ్డి, శివారెడ్డి, బలరెడ్డి శివా, శ్రీనివాస్ చారి, రమేష్, సావిత్రీ, శరత్, శివాయ, సత్యనారయణ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధి కావాలంటే బీజేపీకి ఓటు వేయాలి

**-తోకల శ్రీనివాస్‌రెడ్డి**
**-బీజేపీ ప్రచారానికి బ్రహ్మరథం పడుతున్న ప్రజలు.**
**-ఎక్కడికి వెళ్లిన పూలు, శాలువాలతో సన్మానాలు, హారతులు.**



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 15/ అక్షరం న్యూస్ :**
కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి ఎంతో శ్రమిస్తుందని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండలం పెద్ద తూప్రా, ముచ్చింతల్, పాత తండా, మేకల బండ, జీవ ఆశ్రమంలో బీజేపీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రచారంలో పాల్గొన్న ఆయనకు స్థానిక ప్రజలు, నాయకులు ఘన స్వాగతం పలికి పూలు, శాలువాలతో సత్కరించి హారతులు ఇచ్చారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ కేసిఆర్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి ముమ్మరంగా తీసుకువెళు న్నామన్నారు. అలాగే రాజేంద్రనగర్ నియోజవర్గ ప్రజలను గత మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలుపొందిన మోసం చేసిన ప్రకాష్‌గౌడ్ వైఫల్యాలను సైతం ప్రజలకు అర్థం అయ్యేలా వివరిస్తున్నామన్నారు. మూడు సార్లు గెలిచిన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ప్రజల సమస్యలను ఏ మాత్రం పట్టించుకోలేదన్నారు. నాకు ప్రజలు ఒక్కసారి అవకాశం ఇస్తే చాలు రాజేంద్రనగర్ నియోజకవర్గంలో అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తానన్నారు. నరేంద్రమోడీ చేస్తున్న అభివృద్ధిని ఇంటింటికి వివరిస్తు ఈ సారి ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేయాలని కోరుతున్నామన్నారు. ప్రజలు తమ పూర్తి మద్దతు బీజేపీకే అందించాలన్నారు. తెలంగాణలో ప్రజల ఆశీర్వాదంతో బీజేపీ పార్టీ మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధి కావాలంటే బీజేపీ పార్టీ పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీల బూటకపు మాటలు నమ్మకండి.

## జీఎస్పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి.


**ములుగు/నూగూరు వెంకటాపురం/నవంబర్ 15/ అక్షరం న్యూస్:-**
ఎన్నికల సమయంలో రాజీకియ పార్టీ నేతలు ఇచ్చే బూటకపు హామీలను నమ్మి మోసపోవ ద్దని ఆదివాసి ప్రజలు విజ్ఞతతో ఆలోచించి సరైన నాయకుడిని ఎన్నుకోవాలని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి అన్నా రు.జి.ఎస్.పి ములుగు జిల్లా అధ్యక్షులు రేగ గణేష్ అధ్యక్షతన బుధవారం సుడిబాక గ్రామంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఆదివాసీ 9 తెగలకు అన్యాయం జరిగిందన్నారు.కొత్త జిల్లాల ఏర్పా టు పేరుతో ఆదివాసీ ప్రజలను విడదీశా రన్నారు.జీఓ.నం.3 చట్టం రద్దవుతుంటే ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహ రించిందన్నారు.గిరిజన సలహా మండలి ద్వారా సుప్రీంకోర్టుకు ఐదవ షెడ్యూల్ కు సంబంధించి బలమైన ఆధారాలను చూపకుండా మౌనం పాటించారని ఆవేదన వ్యక్తం చేశారు.ఓట్లకోసం కాంగ్రెస్ పార్టీ 1976లో లంబాడీలను,ఒక అగ్ర కులాన్ని గిరిజన తెగలలో కలపటం వలన గిరిజనులకు తీవ్రమైన నష్టం వాటిల్లిందని అన్నారు.ఆదివాసీ 9 తెగలకు ఏజెన్సీలో 100%, మైదాన ప్రాంతాల్లో నాలుగు శాతం అందాల్సిన విద్యా,ఉద్యోగ,ఉపాధి, రాజకీయ,రిజర్వేషన్ రంగాలలో అవకాశాలు అందడంలేదని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సైతం ఓటు బ్యాంక్ రాజకీయం కోసం ( సుమారు 40 లక్షల జనాభా కలిగిన)11 బీ.సీ కులాలను ఎస్టీ జాబితాలో కలపాలని ట్రైబల్ అడ్వైజరీ కమిటీ సమావేశంలో గిరిజన మంత్రి సత్యవతి రాథోడ్ చేసిన తీర్మానానికి గిరిజన ఎమ్మెల్యేలు గత అసెంబ్లీలో బిల్ పాస్ చేసి కేంద్రానికి పంపించటం బాధాకరమన్నారు.బిల్లు ఆమోదం పొందితే 9 తెగలకు అందవలసిన రిజర్వేషన్ అందకపోగా 11 కులాల వారితో విద్య,ఉద్యోగ, ఉపాధి,రాజకీయ రంగాలలో పోటీ పడాల్సి వస్తోందని అన్నారు.ఇకనైనా



ఆదివాసీ యువత మేల్కోవాలని కోరారు.గిరిజన చట్టా లకు,జి. ఓ లకు విరుద్ధంగా 317 జిఓ తీసుకోని వచ్చి షెడ్యూల్ ప్రాంతంలొ ఉద్యోగ ఖాళీలను గిరిజనేతర ఉద్యోగులతో నింపటం వలన ఆది వాసి నిరుద్యోగులకు ఏజెన్సీ ప్రాంతంలో ఉద్యో గం కలగానే మిగిలిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.బిఆర్ఎస్ పార్టీ మరోసారి అధికారంలోకి వస్తే గిరిజనేతరులకు కూడా పోడు పట్టాలు ఇస్తామని చెప్పటం బాధాకరమన్నారు.భవిష్యత్లో గిరిజన చట్టాలు కనుమరుగ య్యే ప్రమాదం పొంచి ఉన్నందున ఆదివాసీ ప్రజలు మేల్కొని ఓటు హక్కు ద్వారా సరైన నాయకుడిని ఎన్ను కోవాలని పిలుపునిచ్చారు,ఈ సమావేశంలో జి.ఎస్.పి జిల్లా నాయకులు పూణెం ప్రతాప్, చింత మోహన్,కనితి వెంకటకృష్ణ,పాయం కృష్ణ ,కార్యకర్తలు సందీప్,సుదర్శన్,పండు ,తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం మూడు పార్టీలు ఒక్కటే

**- డా.పెరుమాం రామకృష్ణ**



**హనుమకొండ/ నవంబర్ 15, అక్షరం న్యూస్,**
హనుమకొండ జిల్లా వరంగల్ వెస్ట్ నియోజకవర్గం మరియు పాలకుర్తి నియోజకవర్గం లో ఏఐసీసీ ఇంచార్జి సంజయ్ తో ఎమ్మెల్యే అభ్యర్థి యశస్విని రెడ్డి తో ప్రచారం అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి ఆఫీస్ లో టీపీసీసీ మీడియా కోఆర్డినేటర్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ బిఆర్ఎస్, బీజేపీ ఎంఐఎం మూడు పార్టీలు ఏకమై రాష్ట్రాన్ని దేశాన్ని దోచుకుంటున్నాయి మండిపడ్డారు. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఎమ్మెల్సీ కవిత ను ఎందుకు అరెస్ట్ చేయలేదో బిజెపి నాయకులను సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కెసిఆర్ కోరిక మేరకు మేరకే బిజెపి నాయకత్వాన్ని బండి సంజయ్ నీ తొలగించి కిషన్ రెడ్డిని నియమించారని ఆరోపించారు. ఎంఐఎం బీజేపీ వ్యతిరక ఓటును చిల్చడం వలన బీజేపీ బలపడుతుందని. బీజేపీ బిల్లులకు బిఆర్ఎస్ మద్దతుగా నిలుస్తుంది. ప్రజలందరూ గమనించారు మీ దోస్తులను మిమ్మల్ని నమ్మే పరిస్థితులో ప్రజలు లేరని అన్నారు.తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని వేడుకుంటున్నమఅని రామకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ శ్రవణ్ కలెబ్ సుధాకర్ అద్వకేట్ కార్తీక్ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కాలం చెల్లిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి లో టిఆర్ఎస్, నేను ధర్మన్న తోనే

**:వీరగోని. రాజ్ కుమార్**
**పరకాలలో ఓటమిని గ్రహించి కాంగ్రెస్సోళ్లు నాపై అసత్య ప్రచారం**
**నాకు రాజకీయ జీవితమిచ్చిన బీఆర్ఎస్..అండగా ఉన్న చల్లా ధర్మారెడ్డి తోనే నా పయనం**
**ఆరునూరైన పరకాలలో గెలిచేది చల్లా ధర్మారెడ్డి..ఎగిరేది గులాబీ జెండా**
**ఓటమిని గ్రహించి పార్టీ మారుతున్నరని బీఆర్ఎస్ నేతలపై కాంగ్రెస్ నేతలు అసత్య ప్రచారం**

### ఎవరు ఎన్ని కుట్రలు..కుతంత్రాలు చేసిన పరకాలలో చల్లా ధర్మారెడ్డి గెలుపును ఆపలేరు.

వరంగల్ జిల్లా /గీసుకొండ మండలం /అక్షరం న్యూస్ :పరకాల నియోజకవర్గంలో నేను పార్టీ మారుతున్నట్లు సోషల్ మీడియా వేదికగా కాంగ్రెస్ నేతలు ఆ పార్టీ కార్యకర్తలతో అసత్య ప్రచారం చేయిస్తున్నారు.. ఆరునూరైన నేను బీఆర్ఎస్ పార్టీతోనే ఉంటాను.. నవంబర్ ముప్పై తారీఖున జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో చల్లా ధర్మారెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించేలా కృషి చేస్తాను..తనపై వస్తున్న ప్రచారమంతా ఫేక్ ప్రచారమని గీసుకొండ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాజుకుమార్ తెలిపారు.సోషల్ మీడియా వేదికగా తనపై వస్తున్న వార్తల గురించి ఆయన మీడియాతో మాట్లాడుతూ..అరవై ఏండ్లుగా పాలించిన కాంగ్రెస్ పార్టీ వల్ల తెలంగాణకు జరిగిన లాభంలేదు. అసలు ఆరు దశాబ్ధాల తెలంగాణ ప్రజల గోసకు..పన్నెండు వందల మంది తెలంగాణ బిడ్డల ఆత్మబలిదానాలకు కారణమయిన కాంగ్రెస్ పార్టీ నుండి నేను బీఆర్ఎస్ లోకి వచ్చాను.బుద్ధి ఉన్నవాడు ఎవడైన మునిగిపోయిన కాలం చెల్లిన పార్టీలోకి వెళ్తారా..?.. బీఆర్ఎస్ పార్టీ నాకు అన్ని ఇచ్చింది.ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నాకు అండగా నిలబడ్డారు.తల్లిలాంటి బీఆర్ఎస్ ను. అన్నలాంటి చల్లా ధర్మారెడ్డి ని వదిలిపెట్టి ఎలా వెళ్తారు. పరకాలలో తమకు డిపాజిట్లు దక్కవని.ఓటమి ఖాయమని అర్థమై ఇలాంటి అసత్య ప్రచారాలకు కాంగ్రెస్ నాయకులు తెర తీశారు . నేను పార్టీ మారుతున్నట్లు వస్తున్న వార్తల్లో ఏలాంటి నిజం లేదు. గీసుకొండ మండల బీఆర్ఎస్ శ్రేణులు,అభిమానులు,ప్రజలు ఇలాంటి అసత్య ప్రచారాన్ని నమ్మద్దు. మళ్లీ గెలిచేది బీఆర్ఎస్ ప్రభుత్వమే.హ్యాట్రిక్ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గారే. నా జీవితమంతా బీఆర్ఎస్ లోనే కొనసాగుతా. నా అడుగులు చల్లాతోనే అని అన్నారు.



## అభివృద్ధిని చూసి ఓటు వేయండి



రాజన్న సిరిసిల్ల/గంభిరావుపేట/నవంబర్15(అక్షరం న్యూస్) మండల కేంద్రంలోనిసిరిసిల్ల అభ్యర్థి కేటీఆర్ కు మద్దతుగా మల్లారెడ్డిపెట్ గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా నాప స్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు మాట్లాడుతూ ఇంటింటా ప్రచారంలో భాగంగా కేటీఆర్ కు మద్దతుగా స్థానిక నేతలతోకలిసిఓట్లనుఅభ్యర్థించారు.భారతదేశంలో ఆదర్శమైన పథకాలు పింఛన్లు,రైతుబంధు, కళ్యాణ లక్ష్మి తదితర పథకాలను అమలుచేసి దశలవారీగా పథకాల పైసలు పెంచిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందన్నారు.సీఎం కేసీఆర్ మంత్రి కేటీఆర్ చేసిన అభివృద్ధిని స్వాగతిస్తూ తిరిగి వారిని ఆశీర్వదించి మూడవసారి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని ఓటర్లకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు తదితరులు పాల్గొన్నారు

## బీజేపీ పార్టీని గెలిపించాలి : కే.నరేందర్‌రెడ్డి

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 15/ అక్షరం న్యూస్ :**
మణికొండ మున్సిపాలిటీ పరిధిలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు రాజేంద్రనగర్ అసెంబ్లీ బీజేపీ అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డిని గెలిపించాలని మణికొండ గార్డెన్ కేపీఆర్ కాలనీ, సెక్రటేరియట్ కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మణికొండ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కే.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు బీజేపీ పార్టీనే విశ్వసిస్తున్నారని అన్నారు. గత కాంగ్రెస్, బీఆర్ ఎస్ ప్రభుత్వాలు ప్రజలను మోసం చేశాయన్నారు. అభివృద్ధి చేసిందేమీ లేదని, కేవలం రాజకీయం చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ బిజెపి అధ్యక్షులు సి బీరప్ప, కౌన్సిలర్స్ శ్రీకాంత్ స్వామి, శ్వేత, కో ఆప్షన్ మెంబర్ సిద్ధప్ప, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.రాఘవ రెడ్డి, నాయకులు వేణు, నర్సింగ్ రావు, కే.శ్రీనివాస రెడ్డి,బీ.రవికాంత్ రెడ్డి, ఇంద్ర, అనిత, సంగీత, జ్యోతి, సీమ, యాదయ్య, ఆనంద్ రావు, మధు, వెంకటాచారి, ప్రతాప్ రెడ్డి, రాజేష్, కాశీ, శంకర్ సింగ్, వివిధ బూత్ అధ్యక్షులు, కాలనీవాసులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్

కొడకండ్ల, నవంబర్15(అక్షరం న్యూస్):
కొడకండ్ల మండలంలో బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్,పాలకుర్తి నియోజక వర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్ ఆధ్వర్యం లో మండల కేంద్రంలోని చెరువు ముందు తండా గ్రామానికి చెందిన అధికార పార్టీ సర్పంచ్ ధరావత్ సునీత యాకు,వార్డు మెంబర్స్ వాంకుడోత్ రంగ్య,వాంకుడోత్ నిమ్మ,వాంకుడోత్ కిషన్,ధరావత్ కమలి రాములు,మాజీ వార్డు సభ్యులు టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ధరావత్ సర్వర్ నాయక్ లు పాలకుర్తి నియోజకవర్గ ఇంఛార్జి ఝాన్సి రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా యశస్విని రెడ్డి, ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి తప్పకుండా పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలకుర్తి నియోజక వర్గ అభ్రుద్ధికి కలిసి వస్తున్న ప్రతీ ఒక్కరికీధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చెరువు ముందు తండా అధ్యక్షులు ధరావత్ రవి నాయక్,చంద్రు నాయక్,దేవా నాయక్,బాలు నాయక్,సంతోష్ నాయక్,యాదగిరి నాయక్,నరేందర్ నాయక్,నరేష్ నాయక్,వాంకుడోతు సురేష్ నాయక్,వాంకుడోతు ఉపేందర్ నాయక్,గ్రామ సీనియర్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



## ఇంటింటి బొట్టు కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ



హనుమకొండ/ పరకాల/ నవంబర్ 15,అక్షరం న్యూస్.

చల్లా ధర్మ రెడ్డిని భారీ మెజార్టీ తో గెలిపించాలని బుధవారం 45వ బూత్ లో మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ ప్రతి ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ బిఆర్ యస్ పార్టీ ద్వారా నే ప్రజలకు అనేక పథకాలు అమలు చేయడం జరిగిందని తెలియజేస్తూ ఆరోగ్య బీమా 15 లక్షలు, అగ్రవర్ణ పేదల పిల్లల కోసం రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేయడం ఏర్పడుతుంది అంటూ ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయ్ పాల్ రెడ్డి , బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు డా,, మడికొండ శ్రీను , పట్టణ యూత్ అధ్యక్షులు మొలుగూరి శ్రీనివాస్, వార్డ్ అధ్యక్షులు బండి నరేష్ గౌడ్ , బూత్ అధ్యక్షులు, మహిళ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పరకాలలో బిజెపి పూర్వ వైభవం తీసుకురావాలి..

- బూత్ అధ్యక్షుల సమావేశంలో దిశా నిర్దేశం చేసిన బిజెపి నాయకులు



హనుమకొండ/ పరకాల/ నవంబర్ 15,అక్షరం న్యూస్.

పరకాల గడ్డ బిజెపి అడ్డగా ఉండేదని గతంలో ఉన్న మాదిరిగా ప్రస్తుతం పరకాలలో బిజెపికి పూర్వవైభవం తీసుకురావాలని బిజెపి నాయకులు టి. రాజేశ్వరరావు అన్నారు. బుధవారం పరకాల పట్టణంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి ఆధ్వర్యంలో బూత్ అధ్యక్షుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ టి. రాజేశ్వరరావు, పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి, గొర్రెల మేకల అభివృద్ధి సహకార సమాఖ్య లిమిటెడ్ మాజీ కార్పొరేషన్ చైర్మన్,కన్నెబోయిన రాజయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి, డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాజేశ్వరరావు మాట్లాడుతూ పరకాలలో ఒక అప్పుడు బిజెపి పార్టీ ఎమ్మెల్యేగా అత్యధిక సార్లు గెలుపొందిన ఘనత ఉందని, దానిని మరోసారి పునరావృతం చేయాలని బిజెపి భూత్ అధ్యక్షులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఇంటింటికి బిజెపి ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ, తెలంగాణ ప్రభుత్వ చేసిన మోసాలను తెలియజేస్తూ ప్రచారం చేయాలని తెలిపారు. పరకాలలో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళి ప్రసాద్ గెలుపుకై ప్రతి ఒక్కరు సైనికుల వలె పనిచేయాలని కోరారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుజ్జ సత్యనారాయణ రావు కాచం గురు ప్రసాద్ . రాష్ట్ర నాయకులు దేవునూరి మేఘనాథ్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మేకల రాజవీరు , జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ పి జయంతి లాల్, కార్యదర్శి ఎర్రం రామన్న,పరకాల పట్టణ ఎన్నికల ప్రచార కమిటీ కన్వీనర్ దుబాసి వెంకటస్వామి, మండల అధ్యక్షులు గోగుల రాజిరెడ్డి, పుట్ట రవీందర్, కౌన్సిలర్స్ కొలనుపాక భద్రయ్య,బెజ్జంకి పూర్ణ చారి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుకల దివాకర్, జిల్లా కిసాన్ రవీందర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి కంఠాత్మకూర్ ఎంపీటీసీ రాజు, మాజీ ఎంపీటీసీలు బండ రవీందర్, మాచ బోయిన బాబన్న,ధనంజయ మాజీ గ్రామపంచాయతీ సభ్యులు మామిళ్ల సారంగపాణి, దారుణ నారాయణదాసు, కామారెడ్డి పల్లె మాజీ సర్పంచ్ చిర్ర చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

## రేవూరి గెలుపుకై ఇంటింటి ప్రచారం చేస్తున్న బుర్ర దేవేందర్ గౌడ్...

- కారుకు బై బై చెప్పి... కాంగ్రెస్ ను గెలిపించాలి...
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్.



**హనుమకొండ/ పరకాల/ నవంబర్ 15,అక్షరం న్యూస్.**

పరకాల నియోజకవర్గంలోని నడికూడ మండలం నర్సక్కపల్లి గ్రామంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి గెలుపుకై కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ నర్సక్కపల్లి గ్రామంలో ఆరు గ్యారెంటీ పథకలతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గత పది సంవత్సరాల నుండి మాటలతో మాయలు చేస్తున్న బిఆర్ఎస్ మోసకారి మాటలను నమ్మొద్దని, ప్రజలను మోసం చేసిన బిఆర్ఎస్ పార్టీని బొంద పెట్టాలని అన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఎన్నో సంవత్సరాలు ప్రజాస్వామ్య పాలన చేసిన కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలని కోరారు. పరకాలలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి ఒక సౌమ్యుడని ప్రజలను కన్నబిడ్డలా చూసుకునే వ్యక్తి అని ఆయనను ఆదరించి కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు ఈ కార్యక్రమంలో. గ్రామ కమిటీ అధ్యక్షులు జుంకా జువా కుమారస్వామి, కామెడీ వెంకటరెడ్డి, ఎక్స్ వార్డ్ నెంబర్ రమణారెడ్డి, బుర్ర సురేందర్, తలగంప రాజు, తలగంప రవి, కోడెపాక ఐలయ్య, కిన్నెర మల్లేష్, ముంజ విజేందర్, ఆవుల సుమన్, తిప్పర్తి తిరుపతి రెడ్డి, గుండా శంకరయ్య, మల్లేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## పరకాలలో బోల్తా పడుతున్న కారు...

- బిజెపిలో చేరుతున్న బిఆర్ఎస్ నాయకులు...
- బిఆర్ఎస్ సీనియర్ మహిళా నాయకులు బిజెపిలో చేరిక....
- పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే మొలుగూరి..

హనుమకొండ/ పరకాల/ నవంబర్ 15,అక్షరం న్యూస్.

పరకాల పట్టణానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ మహిళా నాయకురాలు వెలిశెట్టి శారద ఆధ్వర్యంలో 100 మంది మహిళా బిఆర్ఎస్ కార్యకర్తలు పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో చేరారు. బుధవారం రోజు పరకాల బిజెపి పార్టీ కార్యాలయంలో పట్టణ బిఆర్ఎస్ మహిళ ముఖ్య నాయకులు బిఆర్ఎస్ కు రాజీనామా చేసి బిజెపి పార్టీలో చేరారు. వారికి పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన మహిళ నాయకులు మాట్లాడుతూ పరకాలలో చల్ల ధర్మారెడ్డి ఏకపక్ష నిర్ణయాలతోనే వ్యతిరేకత మొదలైందని అన్నారు. తెలంగాణ ఉద్యమం నుండి పార్టీని పట్టుకొని ఉన్న మా అందరినీ అలసత్వం చేస్తూ ఆయన వ్యతిరేక విధానాలు నచ్చక ఈరోజు పార్టీని వీడి బిజెపి పార్టీలో చేరినట్లు తెలిపారు. పరకాల పట్టణం నుండి మిగతా మహిళ నాయకులు అందరూ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి త్వరలో బిజెపి పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈరోజు నుండి బిజెపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళి ప్రసాద్ కోసం ఇంటింటికి వెళ్లి ప్రచారం చేస్తూ కాళీ ప్రసాద్ గెలుపుకై కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి మాట్లాడుతూ పరకాలలో కారు బోల్తా పడింది. బిజెపి కమలం పువ్వు గుర్తు వికసించిందని అన్నారు.దేశంలో నరేంద్ర మోడీ చేసిన సంక్షేమ పథకాలే తెలంగాణ రాష్ట్రంలో మనకు కనపడుతున్నాయని ప్రజలందరికీ నరేంద్ర మోడీ గురించి తెలిసి పరకాల నియోజకవర్గం లోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బిజెపి పార్టీలో చేరుతున్నారని అన్నారు. ఈరోజు పరకాల పట్టణనికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ మహిళ నాయకులు అందరూ బిజెపి పార్టీలో చేరారని వారందరిని తన కంటికి రెప్పలా కాపాడుకుంటన్నానని అన్నారు. బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళి ప్రసాద్ గెలుపుకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.పరకాల పట్టణ అధ్యక్షులు మార్త బిక్షపతి, ప్రధాన కార్యదర్శి గాజుల నిరంజన్, కుక్కల విజయ్, పిట్ట కిషోర్, కుంట మల్ల గణేష్,బలబద్ర రాజు, సంఘ పురుషోత్తం, మంద రామేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## దళితుల సంక్షేమం అభివృద్ధి విస్మరించిన పార్టీలను ఓడిద్దాం

**- డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్.**



నవంబర్15, అక్షరంన్యూస్:దళితుల సంక్షేమం, అభివృద్ధి రక్షణలకు ఎన్నికల హామీలలో మరిచిన పార్టీలను ఓడించాలని ,రాష్ట్రంలో దళితుల స్థితిగతుల ఆధ్యాయనానికి ఎస్సీ కమీషన్ వేయాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు.2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు డిబిఎఫ్ రూపొందించిన దళిత్ మ్యానిపేస్టో ను బుధవారం నాడు హనుమకొండ లో శంకర్ విడుదల చేశారు .ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూతరతరాలుగా అంటరానితనం కుల వివక్ష ,అణచివేత,దొపిడి,పీడన లకు గురవుతున్నారు నాణ్యమైన విద్య, ఉద్యోగం,వైద్యానికి,భూమి, ఉపాధి, సంపదకు, రాజకీయ ప్రాతినిధ్యానికి దూరంగా నెట్టివేయబడ్డ దళితుల సంక్షేమం ,అభివృద్ది,రక్షణలకు సమగ్ర అబివృద్ధికి కట్టుబడి వుంటూ దళిత సాధికారతకు సాధించెందుకు రాజకీయ పార్టీలు ఎన్నికల మ్యానిపెస్టో లలో హమీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.స్వేచ్ఛ, సమానత్వాన్ని,సొదర భావాన్ని అందించిన భారత రాజ్యాంగ రక్షణకు కట్టుబడి వుండాలి. రాజ్యాంగ స్పూర్తి కి విరుద్దమైన విధానాలను అమలు చేయబోమని,రాజ్యాంగాన్ని మార్చబోమని హమి ఇవ్వాలన్నారు. చట్టబద్ద రక్షణలు,హక్కులు తిరిగి కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కేయూ జాక్ చైర్మెన్ డాక్టర్ మంద వీర స్వామి,డిబిఎఫ్ రాష్ర కార్యదర్శి చుంచు రాజేందర్ ,డిబిఎఫ్ రాష్ర కార్యదర్శి పులి కల్పన,జిల్లా కార్యదర్శి చుంచు నరేష్,రాజు,కిరణ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- మండల వైద్యాధికారి డాక్టర్ రాజు..**

జఫర్ గడ్, నవంబర్15, అక్షరంన్యూస్: సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి డాక్టర్ రాజు అన్నారు.ఈ సందర్భంగా బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు.వైరల్ ఫీవర్ రాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. పరిశుభ్రమైన నీటిని,గోరు వెచ్చని నీటిని తీసుకోవాలని కోరారు.ఇంటి చుట్టూ శుభ్రంగా ఉంచుకోవాలని,వర్షపు నీరు ఇంటి చుట్టుపక్కల నిల్వ కాకుండా చూసుకోవాలని,జ్వరం ఉంటే డెంగ్యూ, మలేరియా,టైపాయిడ్ పరీక్షలు చేసుకోవాలని ప్రజలకు సూచించారు. అదేవిధంగా ప్రజలందరూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఎవరికైనా ఆరోగ్యం పట్ల ఇబ్బందులు ఉంటే సామాజిక ఆరోగ్య కేంద్రంకు వచ్చి పరీక్షలు చేసుకొని అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

## "స్టేషన్"లో కాంగ్రెస్ పార్టీకి గ్రీన్ సిగ్నల్..

- ఘనపూర్ గడ్డలో కాంగ్రెస్ హవా...
- ఆరు గ్యారెంటీ పథకాలు,గత పాలకుల వైఫల్యాలు కలిసొచ్చే అంశాలు..
- అపార అనుభవం ఉన్న నేత
- అధికార పార్టీ అభ్యర్థి అయినా ప్రజా వ్యతిరేకతతో అధికార పార్టీలో గుబులు...



జఫర్ గడ్, నవంబర్15, అక్షరం న్యూస్ : స్టేషన్ ఘనపూర్ లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమేనా అంటే అవుననే అంటున్నాయి ప్రజల నాడి. రాహుల్ గాంధీ పాదయాత్రతో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ గాలి వీస్తున్న సమయంలో తెలంగాణలోని కాంగ్రెస్ కు కలిసొస్తుందని చెప్పాలి. ఇటీవలే కర్ణాటకలో భారీ విజయం దీనికొక ఉదాహరణ..ఇదే ఊపు ఇప్పుడు తెలంగాణలోనూ కనిపిస్తుంది.కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ స్కీములను కాంగ్రెస్ శ్రేణులు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళు న్నారు.అదేవిధంగా మా మేనిఫెస్టోను కాపీ కొట్టి అధికార బీఆర్ఎస్ దానికి రెట్టింపు చేసి ప్రజలను మరోసారి మోసం చేయడానికి ప్రయత్నిస్తుందని ప్రజలలో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు.స్టేషన్ ఘన్పూర్ విషయానికొస్తే అధికార బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యను కాదని ప్రస్తుత ఎమ్మెల్సీ రాజకీయ కురువృద్ధుడు కడియం శ్రీహరికి అభ్యర్థిత్వం కట్టబెట్టింది.దీంతో గతంలో వీరిరువురూ ఒకరిపై ఒకరు చేసుకున్న ఆరోపణలను కాంగ్రెస్ ప్రచారాస్త్రాలుగా మలుచుకొని ముందుకు వెళు న్నారు.సిట్టింగ్ ఎమ్మెల్యే రాజయ్య కడియం పై ఎన్కౌంటర్ల సృష్టికర్త అనే ఆరోపణను,కడియం శ్రీహరి రాజయ్య పైచేసిన దళిత బంధు,అభివృద్ధి నిధులలో కమిషన్లు అనే ఆరోపణను కాంగ్రెస్ ముందుకు తీసుకెళ్తుంది.ఇప్పుడు రాజయ్య,కడియం శ్రీహరి ఇరువురు కలిసిపోగా గతంలో వారు చేసుకున్న ఆరోపణలు కాంగ్రెస్ ప్రచారంగా మలుచుకుంది. ఇవేగాక రాజయ్య పై వచ్చినటువంటి మహిళా నాయకురాళ్లపై అసభ్యకర ప్రవర్తనను కాంగ్రెస్ మరింత ప్రజల ముందుకు తీసుకెళ్తుంది.దీనితో కడియం శ్రీహరి రాజయ్యను ప్రచారానికి సైతం పిలవడం లేదని చర్చించుకుంటు న్నారు.మండలాల వారిగా రాజయ్య, కడియం గ్రూపులుగా పార్టీ విడిపోయింది. ప్రచారంలోనూ వర్గ పోరు కనబడుతుంది. పైగా వీరు ఇరువురు ఉప ముఖ్యమంత్రులు గా పనిచేసి నియోజకవర్గానికి ఒరగ పెట్టిందేమీ లేదని కాంగ్రెస్ విమర్శిస్తుంది. ఇవన్నీ కలిసొస్తే స్టేషన్ ఘనపూర్ లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం అని ప్రజలు చర్చించుకుంటున్నారు.

## జోరుగా గడపగడప ప్రచారం నిర్వహిస్తున్న బీఎస్పీ పార్టీ అభ్యర్థి కూతాడీ నర్సింలు...



మెదక్, బ్యూరో/ హత్నూర/ నవంబర్,15( అక్షరం న్యూస్):

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని నర్సాపూర్ నియోజకవర్గంలో బీఎస్పీ పార్టీ అభ్యర్థి కుతాడీ నర్సింలు నర్సాపూర్ మండలంలోని అవంచ ఎల్లాపూర్ హత్నూర మండలంలోని ఎల్లమ్మ గూడ లో గడపగడపకు తిరుగుతూ ప్రచారం నిర్వహించారు ఆయన మాట్లాడుతూ ప్రజలు నాకు ఆశీర్వదించి నాకు గెలిపిస్తే నర్సాపూర్ నియోజకవర్గంలో అభివృద్ధికి నా వంతు క్షయ శక్తులతో ముందుంటానని దీమా వ్యక్తం చేస్తూ తెలిపారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న నర్సాపూర్ నియోజకవర్గ బిఎస్పి అధ్యక్షులు తాళ్ల జనార్దన్ గౌడ్ నర్సాపూర్ ఇంచార్జ్ నర్సింలు బీఎస్పీ జిల్లా నాయకులు సత్యం స్వేరో స్టూడెంట్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అభిలాష్ యాదగిరి మల్లేష్ కృష్ణ శ్రీధర్ గల్లా సింహాద్రి రమేష్ ఎల్లమ్మ గూడ గ్రామా ఇన్చార్జ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## తండాలను గ్రామపంచాయతీలుగా మార్చిన ఘనత కేసీఆర్ దే ..

**స్టేషన్ ఘన్పూర్ బిఆర్ఎస్ అభ్యర్థి కడియం**



జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) నవంబర్ 15: గిరిజన సంక్షేమానికి కెసిఆర్ సర్కార్ పెద్దపీఠం వేయడంతో పాటు తండాలన గ్రామపంచాయతీలుగా మార్చిన ఘనత కెసిఆర్ కు దక్కుతుందని స్టేషన్ ఘనాపూర్ బి ఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి అన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని యాపలగడ్డతండ, కుసుంబాయితండ, మంగలి బండతండ,పొట్టిగుబ్బడితండ, ఆంధ్రతండ, గిద్దబండతండ, అయ్యవారిగూడెం, కుర్చపల్లి, కోమల్ల గ్రామాల్లో బుధవారం కడియం శ్రీహరి విస్తృత ప్రచారం. నిర్వహించారు. ఉదయం నుంచి రాత్రి వరకు జరిగిన కడియం శ్రీహరి ప్రచారానికి ప్రజల నుంచి భారీ స్పందన లభించింది. మహిళలు బతుకమ్మలు, మంగళహారతులతో, కార్యకర్తలు డప్పు చప్పులతో, గిరిజన మహిళలు నృత్యాలు చేస్తు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ గిరిజనుల సంక్షేమం కోసం కేసీఆర్ సర్కారు అంకితభావంతో కృషి చేస్తుందని, ఎస్టీ రిజర్వేషన్లను 6 శాతం నుండి 10 శాతం పెంచడం వల్ల గిరిజనులకు మరిన్ని ఉద్యోగాలతోపాటు ఉచితంగా ఉన్నత విద్యనభ్యసించే అవకాశాలు పెరుగుతాయని అన్నారు. ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్%శ్రీ%గెలిపించుకుంటే తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం, రూ.15 లక్షల ఆరోగ్య రక్ష. పేద మహిళలకు సౌభాగ్యలక్ష్మి3000 ద్వారా నెలకు రూ.3 వేలు, ఆసరా పెన్షన్లను 5 సంవత్సరాలలో రూ.5016కు పెంచడంతో పాటు రూ.400లకే గ్యాస్ సిలిండర్ అందిస్తామని అన్నారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్తుతో పాటు రైతు బంధు, రైతు భీమా, పేదలకు కళ్యాణలక్ష్మి,ఆసరా పెన్షన్లు అందిస్తున్న ఘనత సిఎం కేసీఆరికే దక్కుతుందని అన్నారు. ఎమ్మెల్యేగా మీకు సేవ చేసుకునే భాగ్యం కల్పించాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్కు ఓటేస్తే కష్టాలు కోరి తెచ్చుకున్నట్టేనని, కరెంటు కష్టాలు. మోటార్లు కాలిపోవడం, పంటలు ఎండిపోవడం, అభివృద్ధిలో ప ది ఏండ్లు వెనుక పోతామని అన్నారు కార్యక్రమంలో జడ్పీటిసి బొల్లం అజయ్ మణికంఠ,మండల పార్టీ అధ్యక్షులు వారాల రమేష్,మారుజోడు రాంబాబు, ఎర్రోళ్ల కుమార్ గౌడ్, మహమ్మద్ బాసు మియా, చెంచు రమేష్, ఏదునూరి గ ట్టేశం, కుర్ర జంకు,సీతారాం నాయక్,వెంకట్ నాయక్, అంజియా, పార్నంది కొమురయ్య, పద్మ,ప్రకాష్ రెడ్డి,రమేష్ నాయక్,బన్ సూర్య, తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన నియోజకవర్గ ఎన్నికల అధికారి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/నవంబర్ 15 సుజాతనగర్ మండలం అక్షరం న్యూస్ : ఈ నెల 30వ తేదీన జరుగనున్న శాసనసభ ఎన్నికలల్లో ఓటర్లు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఓటు హక్కు వినియోగానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గ సాధారణ ఎన్నికల పరిశీలకులు కమల్ కిషోర్ తెలిపారు. బుధవారం కొత్తగూడెం నియోజక వర్గ పరిధిలో గల సుజాతనగర్ మండలంలో వేపలగడ్డ పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అని పోలింగ్ కేంద్రాలలో సురక్షిత మంచినీరు, మరుగుదొడ్లు, విద్యుత్, దివ్యాంగులు, వయోవృద్ధుల కోసం ర్యాంపులు, దివ్యాంగుల సహాయార్థం వీల్ చైర్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఓటు హక్కు వినియోగంపై విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల్లో చేస్తున్న ఏర్పాట్లు పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ బూతు స్థాయి అధికారులను అభినందించారు.లైజన్ అధికారి జినుగు మరియన్న తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న మంజులక్క

### రేవంత్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిక

హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 15 (అక్షరం న్యూస్) హుస్నాబాద్ నియోజవర్గంలో సామాజిక సేవకురాలి గా పేరొందిన కర్ణ కంటి మంజుల రెడ్డి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మంగళవారం హైదరాబాదులోని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో టి పి సి సి చీఫ్ రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కర్ణ కంటి మంజుల రెడ్డి హుస్నాబాద్ నియోజవర్గ వ్యాప్తంగా మంజులక్క యువసేన ను ఏర్పాటు చేసి, ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారు.ఇటీవల బీజేపీ పార్టీలో చేరి,హుస్నాబాద్ బిజెపి టికెట్ ఆశించిన మంజుల రెడ్డి, టికెట్ రాకపోవడంతో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## జోరందుకున్న కారు స్పీడు

### కార్యకర్తల ఇంటింటి ప్రచారం



హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 15 (అక్షరం న్యూస్) బి.ఆర్.ఎస్ పార్టీ కార్యకర్తలు ఎన్నికల ప్రచారాన్ని జోరుగా కొనసాగిస్తున్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా వొడితెల సతీష్ కుమార్ గెలుపు కోసం బి ఆర్ ఎస్ కార్యకర్తలు మండలంలో ఇంటింటికి తిరుగుతూ విస్తృత ప్రచారం చేస్తున్నారు. భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలోని ఎస్సీ కాలనీలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలోని ప్రతి ఇంటికి తిరుగుతూ సతీష్ కుమార్ కి మద్దతు ఇవ్వాలని కోరారు. ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు నిధులను తెచ్చిన ఘనత సతీష్ కుమార్ కే దక్కుతుందని అన్నారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ ఎన్నికల్లో మరోసారి సతీష్ కుమార్ ని భారీ మెజారిటీతో హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలు గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్తూరి ప్రేమ్ రాజ్, పచ్చునూరి సదానందం, మాడుగుల అశోక్, దాట్ల రాజు, మాడుగుల రమేష్, తఖిల్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛందంగా కాంగ్రెస్‌లో చేరికలు...



మెదక్ బ్యూరో /నవంబర్ 15(అక్షరం న్యూస్ ):

కొల్చారం మండలం చిన్న ఘనపూర్ గ్రామంలో నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి గారి సతీమణి ఆవుల శైలజ రెడ్డి గారి సమక్షంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగుల గారి మల్లేశం గౌడ్, చిన్న ఘన్ పూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు పుల్లబోయిన మల్లేశం, సహకర సంఘం డైరెక్టర్ చందాపురం మధుసూదన్ రెడ్డి కొల్చారం మండల సోషల్ మీడియా కో అర్డినేటర్ తాటి సాయిబాబా గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గజబోయిన అశోక్. తాటి సత్యనారయణ ఆధ్వర్యంలో ముదిరాజ్ సంఘం సభ్యులు మహిళలు కాంగ్రెస్ పార్టీ చేరడం జరిగింది...ఈ కార్యక్రమంలోముదిరాజ్ సంఘం మత్స్య శాఖ అధ్యక్షుడు

మొర లక్ష్మయ్య, చిన్న ఘన్ పూర్ సహకార సంఘం చైర్మన్ మంద నాగయ్య, డైరెక్టర్లు పుల్లబోయిన నగేష్, తాటి మొగులమ్మ,చిన్న ఘనపూర్ దుర్గా భవాని ఆలయ చైర్మన్ వెంకటపురం సిద్ధి రాములు, ఆలయ వైస్ చైర్మన్ అంకమ్మ నర్సింలు,ఆలయ కమిటీ డైరెక్టర్లు అనుబోయిన వెంకటేశం, పుట్టి మల్లేశం, దండు దుర్గేశ్, తాటి శేఖర్, వెంకటాపురం మల్లేశ్, పుట్టి మల్లేశ్, ముదిరాజు సంఘం మాజీ అధ్యక్షుడు తాటి ఎల్లప్ప, తాటి రాములు, పుట్టి గంగులు, వెంకటాపురం నర్సింలు, పుల్లబోయిన నగేశ్, తాటి క్రిష్ణ, ఉన్నారు.



## గుట్టలు కొల్లగొట్టిన చల్లా....


- నడికూడ మండలంలో అభివృద్ధి శూన్యం
- మండల కార్యాలయాలకు సొంత భవనాలు లేవు..
- బీజేపి పరకాల అభ్యర్థి డాక్టర్ కాళీప్రసాద్.

హనుమకొండ/ పరకాల/ నవంబర్ 15,అక్షరం న్యూస్.

పరకాల నియోజకవర్గం లోని నడికుడ మండలం చౌటుపర్తి, ముస్తాలపల్లి, నడికుడ మండల కేంద్రంతో పాటు నర్సక్కపల్లి గ్రామంలో బీజేపీ పరకాల నియోజకవర్గం అభ్యర్థి డాక్టర్ కాళీ ప్రసాద్ బిజెపి ప్రచారం నిర్వహించారు. నడికూడ మండలంలోని గ్రామాలలో ఆయన ప్రచారానికి ప్రజలు బ్రమరథం పడుతూ మహిళలు మంగళహారతిలో స్వాగతం పలికారు. కోలాటాలతో డప్పు కళాకారులు, డప్పు సప్పులతో ఉత్సాహంగా ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారాల్లో ఆయన మాట్లాడుతూ అధికారం ఉందనే నెపంతో నియోజక వర్గంలో తమ కాంట్రాక్ట్ పనులకు ఎక్కడ మట్టి కనపడితే అక్కడ మట్టిని తవ్వడం చల్లా ధర్మారెడ్డి సహజ స్వరూపమని బీజేష్ అభ్యర్థి కాళీప్రసాద్ విమర్శించారు. మళ్ళీ ఎమ్మెల్యేగా ధర్మరెడ్డిని గెలిపిస్తే నడికూడ ఇక ఏమీ మిగలదన్నారు. అధికారం వాళ్ళ దే... అధికారులు తమ వారే... గ్రామాల్లో ప్రజాప్రతినిదులు తమ వారే ఇక అడిగే వారు లేరు. అడిగిన వారిని బెదిరింపులు.. ఇది నియోజక వర్గంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నిజ స్వరూపం అని అన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారు చల్లా ధర్మారెడ్డి ఎక్కడికి వెళ్ళినా నిరసనలు తెలుపుతున్నారు. నడికూడ మండల కేంద్రంలోని నడికూడ గుట్లను తమ కాంట్రాక్టు పనులకు తవ్వి బొందలు చేసిన ఘనత చల్లా ధర్మారెడ్డిదని, మట్టి దొంగను మళ్ళీ గెలిపిస్తే నడికూడ సంపద ఏమీ మిగలదు. ఇది గ్రామ ప్రజలు గమినించాలి. చెరువుల్లోంచి కూడా మట్టిని తవ్వించు దాని ఫలితం చెరువుల్లో బొందలు అయి వార్షాకాలంతో బొందలు నిండి ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి.నడికూడ రోడ్డు విస్తరణలో నష్టపోయిన వారికి ఎందుకు న్యాయం చేయలేకపోతున్నారు. రోడ్డు విస్తరణలో నష్టపోయిన నిర్వాసితులకు డబుల్ బెడ్రూమ్ ఇండ్ల పత్రాలు ఇచ్చి సంవత్సరం అవుతుంది కట్టుకున్న వారికి ఇప్పటికీ బిల్లులు ఎందుకు వస్తలేవని ప్రశ్నించారు. నడికూడ మండలం చేసి అభివృద్ధిని మరిచారు... మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలకు భవనాలు లేవు. తహశీల్దార్ కార్యాలయం ప్రారంభించి అధికారులు విదులు ఎందుకు నిర్వహించడం లేదు. కారణం అందులో కరెంట్ సప్లై లేదు. ఎంపిడిఒ కార్యాలయం ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థలంలో గ్రామపంచాయతీ కట్టి ఆరోగ్య కేంద్రంలకు అసలు భవనం లేకుండా చేశారు. ఇక ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎవరికి ఇచ్చారో అందిరికి తెలుసు, బిఆర్ఎస్ కార్యకర్తలకు, నాయకులకు.. ఇలాంటి ఎమ్మెల్యే అభ్యర్థి మనకు అవసరమా అని ప్రజలను అడిగారు. ప్రజలందరూ బిజెపి పార్టీని గెలిపిస్తామని నినాదాలతో సంకేతం ఇచ్చారు.

## దరఖాస్తు చేసుకుంటే తెలంగాణ రాష్ట్రం ఇవ్వలేదు..!

- కొట్లాడి సాధించుకున్నాం...
- అమరుల త్యాగాల ఫలితం తెలంగాణ..
- కాంగ్రెసోళ్లు చెప్పే మాయమాటలు నమ్మద్దు..
- జడ్పీ చైర్మన్ మారెపల్లి డాక్టర్ సుధీర్ కుమార్



హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 15 (అక్షరం న్యూస్) తెలంగాణ రాష్ట్రాన్ని దరఖాస్తు చేసుకుంటే ఇవ్వలేదని, 1200 మంది బలిదానాలతో, అమరుల త్యాగాలతో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని కొట్లాడి సాధించుకున్నామని హన్మకొండ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ మారెపల్లి సుధీర్ కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని ముల్కనూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2014 లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం జరిగిందని, ఉద్యమంలో అమరులైన కుటుంబాలకు ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పి మాట నిలబెట్టుకున్నామన్నారు. దానిని ప్రతిపక్షాలు వక్రీకరిస్తున్నాయని స్పష్టం చేశారు. గౌరవెల్లి ప్రాజెక్టును ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయని పేర్కొన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు 1.14 టీఎంసీ గా ఉంటే 8.23 టీఎంసీల సామర్థ్యంతో ప్రాజెక్టు పరిధిని పెంచిన ఘనత బి.ఆర్.ఎస్ పార్టీకి దక్కుతుందన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టులో భూమి కోల్పోయిన భూ నిర్వాసితులకు భారతదేశంలోనే ఏ రాష్ట్రం ఇవ్వనటు వంటి అత్యధిక పరిహారాన్ని తెలంగాణ రాష్ట్రం ఇచ్చిందన్నారు. ప్రతిపక్షాలు గౌరవెల్లి ప్రాజెక్టు ను అడ్డుకునేందుకు హైకోర్టులో గ్రీన్ ట్రిబ్యునల్ కేసు వేశారని, ఎన్నికలు వచ్చాయంటే ప్రతిపక్షాలు ఆగం చేస్తాయని కాంగ్రెసోళ్లు చెప్పే మాయ మాటలు నమ్మొద్దన్నారు. కులం, మతం ఓట్లు అంటూ మభ్యపెడితే ఆగమయ్యే పరిస్థితులు ఉన్నాయని, ప్రజల అభ్యున్నతికి కృషి చేసే వ్యక్తికి మాత్రమే ఓటు వేయాలని స్పష్టం చేశారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో, మన తెలంగాణలో జరిగిన అభివృద్ధి జరగలేదని వివరించారు. కాంగ్రెసోళ్లు గెలిస్తే తెలంగాణను ఆగం చేస్తారని, మంచికి మారుపేరైన సౌమ్యుడు సతీష్ కుమార్ కి ఓటు వేసి ముచ్చటగా మూడవసారి అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ లింగాల సాయన్న, జడ్పీటిసి వంగ రవీందర్, గద్దల రమేష్, మ్యాక నారాయణ, సర్పంచులు మాడుగుల కొమురయ్య, గూడెల్లి రాజిరెడ్డి, రాజ్ కుమార్, ఎంపీటీసీలు బొల్లంపల్లి రమేష్, అప్పని పద్మ, కార్యకర్తలు ఎల్తూరి ప్రేమ్ రాజ్, మాడుగుల తిరుపతి, గొర్రె సదానందం, గొర్రె నాగరాజు, లాజరస్ తదితరులు పాల్గొన్నారు.

## కలం చిన్ని కుటుంబానికి 50 కేజీ ల బియ్యాన్ని వితరణ గా అందించిన ఎంపీటీసీ చింతపంటి సత్యం...



భద్రాద్రి కొత్తగూడెం,పినపాక, నవంబర్ 15 (అక్షరంన్యూస్ ) :మండలంలోని తోగ్గూడెం పంచాయితీ గోవిందాపురం గ్రామానికి చెందిన కలం చిన్ని (55),ఆర్థిక ఇబ్బందులతో పురుగుల మందు తాగి కొన్ని రోజుల క్రితం మరణించారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎంపీటీసీ చింతపంటి సత్యం చిన్ని కుటుంబాన్ని పరామర్శించారు. క్షణికావేశంలో చిన్ని తప్పుడు నిర్ణయం తీసుకోవడం వల్ల కుటుంబం పెద్దదిక్కు కోల్పోయిందన్నారు .దశ దిన కర్మలకు గాను 50 కేజీల బియ్యాన్ని వితరణగా ఇచ్చారు చిన్ని కుటుంబానికి బి ఆర్ ఎస్ పార్టీ ఎల్లపుడు అండగా ఉంటుందని అన్నారు.ఎలాంటి సమస్యలున్న తమ దృష్టి కి తీసుకు రావాలన్నారు. పరిష్కార మార్గానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గొగ్గల బజారు, తోలెం నరసింహారావు, రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా లాటరీ విధానం ద్వారా స్వతంత్ర అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు- రామగుండం రిటర్నింగ్ అధికారి జే.అరుణశ్రీ



రామగుండం నియోజకవర్గంలో 23 మంది పోటీ జ్యోతి నగర్ నవంబర్ 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: రామగుండం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ప్రస్తుత ఎన్నికల్లో 23 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. ఎన్నికల్లో 31 మంది నామినేషన్ వేయగా, ఐదుగురు అభ్యర్థులు నామినేషన్ల తిరస్కరణకు గురయ్యాయి. బుధవారం ముగ్గురు అభ్యర్థులు ఉపసంహరించుకోవడంతో పోటీలో 23 మంది మిగిలారు.

పారదర్శకంగా ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు లాటరీ విధానం ద్వారా స్వతంత్ర అభ్యర్థులకు గుర్తులను కేటాయింపు చేసినట్లు, ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారనీ రామగుండం రిటర్నింగ్ అధికారి జే.అరుణశ్రీ తెలిపారు.బుధవారం రామగుండం రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ స్వతంత్ర అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు ప్రక్రియను పరిశీలించి పలు సూచనలు చేశారన్నారు.మొత్తం ఆమోదం పొందిన నామినేషన్ అభ్యర్థుల సంఖ్య 26 కాగా,నామినేషన్ ఉపసంహరణ చేసుకున్నవారు

1.దూట రాజు,2.ఎరుకుళ్ళ రాజ నర్సయ్య,3.ప్రశాంత్ ఈదునురీ గా తెలియజేశారు.

నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసిన తర్వాత రామగుండం నియోజకవర్గ పరిధిలో 23 అభ్యర్థులు ఉన్నారని, అందులో 11 మంది స్వతంత్ర అభ్యర్థులు, 8 మంది గుర్తింపు లేని రిజిస్టర్ పార్టీల అభ్యర్థులు ఉన్నారని, వీరికి గుర్తుల కేటాయింపు ప్రక్రియను ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు ప్రకారం లాటరీ విధానం ద్వారా చేపట్టినట్లు తెలిపారు.ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు వారి ప్రాధాన్యత క్రమంలో ఒకే గుర్తును ఎన్నుకున్నప్పుడు లాటరీ పద్ధతిన గుర్తుల కేటాయింపు జరుగుతుందని, పూర్తి పారదర్శకంగా గుర్తుల కేటాయింపు ప్రక్రియ పూర్తి చేసే విధంగా సంబంధిత అధికారులకు అర్.ఒ. జే.అరుణ శ్రీ సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి కుమార స్వామి, వివిధ పార్టీల అభ్యర్థులు, ప్రతినిధులు, సంభందిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అలంపూర్ లో 13 మంది శాసనసభ ఎన్నికల బరిలో 5 మంది అభ్యర్థులు విత్ డ్రా




గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్15/అక్షరం న్యూస్:-మండల పరిధిలో

అలంపూర్ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో బుధవారం 5 మంది అభ్యర్థులు విత్ డ్రా చేసుకున్నారని, మరియు 13 మంది శాసనసభ ఎన్నికల పోటీలో ఉన్నారని రిటర్నింగ్ అధికారి డీ చంద్రకళ ప్రకటించారు. అనంతరం బుధవారం అలంపూర్ ఆర్ఓ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ నవ తులసీ పార్టీకి చెందిన రాజా రమేష్, అయిహజకు చెందిన స్వతంత్ర అభ్యర్థి మేరమ్మ, వెంకట్రమణనగర్ చెందిన విజయ్ కుమార్, బీజేపీకి చెందిన బంగి లక్ష్మణ్, తెలంగాణ రాజ్య సమితి నుంచి బరిలో నిలిచిన ప్రేమలత కురువ పల్లయ్య తమ నామినేషన్ ను విత్ డ్రా చేసుకున్నారని తెలిపారు. మొత్తం 5 మంది విత్ డ్రా చేసుకోగా, 13 మంది అభ్యర్థులు చేశారు. అలంపూర్ నియోజకవర్గ శాసన సభ ఎన్నికల 2023 బరిలో ఉన్న అభ్యర్థుల వివరాలు, కేటాయించిన గుర్తులు ఇలా ఉన్నాయి. డా ప్రసన్న కుమార్, బీఎస్పీ(ఏనుగు) రాజగోపాల్ పెరుమాళ్ల, బీజేపీ(కమలం)విజయుడు, బీఆర్ఎస్ (కారు) డా ఎస్ ఏ సంపత్ కుమార్, కాంగ్రెస్, (హస్తం) అయ్యప్పగారి సునీల్, బీసీవై (చెరుకు రైతు) హెచ్ మద్దిలేటి, ఆల్ ఇండియా సమతా పార్టీ(పలక) లక్ష్మన్న, డీఎస్పీ(బ్యాటరీ టార్చ్) లింగన్న, ఏఐఎఫ్ బీ(సింహం)కే గోపాల్, స్వతంత్ర అభ్యర్థి(గ్యాస్ సిలిండర్)పేరపోగు ప్రసంగి, పిపిఐ(టీవీ)బీసన్న,స్వతంత్ర అభ్యర్థి(హార్మోనియం)పీ రాజు, స్వతంత్ర అభ్యర్థి(బ్రష్) విజయ్ బాబు, స్వతంత్ర అభ్యర్థి(రోడ్ రోలర్) ఉన్నట్టు రిటర్నింగ్ అధికారి డీ చంద్రకళ పేపర్ ప్రకటన లో ప్రకటించారు.



# ఐదోసారి ఎమ్మెల్యేగా వనమా చరిత్ర సృష్టిస్తారు

**తాత వనమా గెలుపుకై పాత పాల్వంచ లో రోడ్ షో నిర్వహించిన : డా. వనమా అలేఖ్య**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /పాల్వంచ/ నవంబర్.15/ అక్షరం న్యూస్‌బీ కొత్తగూడెం నియోజకవర్గంలో ఇంతవరకు ఎవరు కూడా ఐదు సార్లు ఎమ్మెల్యే కాలేదని, కానీ వనమా కొత్తగూడెం నియోజకవర్గానికి ఐదో సారి ఎమ్మెల్యే గ చరిత్ర సృష్టిస్తారని వనమా అలేఖ్య ఉన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా పాతపాల్వంచ యూత్ నిర్వహించిన రోడ్ షో కు హాజరైన వనమా అలేఖ్యకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి అనంతరం, పాత పాల్వంచ చర్చి లో ప్రత్యేక ప్రార్థనలు చేసి రోడ్ షో గా చర్చి లైన్ గ్రౌండ్ వద్ద ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. వనమా అలేఖ్య మాట్లాడుతూ మా సొంత ఊరు అయినా పాత పాల్వంచ ప్రజలు మాకు అండగా ఉన్నారని, బంపర్ మెజారిటీతో ప్రతిసారి గెలిపిస్తున్నారని, పాత పాల్వంచలో సెంటర్ నుంచి బొడ్రాయి వరకు వేసిన డబల్ బీటి రోడ్డు, సెంటర్ లో బస్ స్టాప్, కొత్తగా నిర్మించిన పశు ఆసుపత్రి, పెద్దబడి స్కూల్లో అదనపు తరగతుల నిర్మాణము ఇవన్నీ అభివృద్ధికి నిదర్శనమని రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేసుకుందామని, సీఎం కెసిఆర్ బలపరిచిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వనమా కారు గుర్తుకు ఓటేయాలని ప్రజలను అభ్యర్థించడం జరిగింది. వనమా మనీషా, బిఆర్ఎస్వి అధ్యక్షులు బత్తుల మధుచంద్, యూత్ నాయకులు ఫరీద్, తంబళ్ల నాగసత్యం,రెడ్డి మల్ల మణికంఠ, వాసుమల్ల రాంబాబు, ధర్మరాజుల శంకర్,దేవుడు సాయి,బర్ల అన్వేష్, కంచర్ల రామారావు, పెద్దలు ముక్తేవి రంగమ్మ, లింగమర్ల రాజ్యలక్ష్మి, సునీత, శ్రీదేవి, తిరుపతమ్మ, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రెండవ విడుత ర్యాండమైజేషన్ పూర్తి

- ఎన్నికల అధికారి వల్లూరు క్రాంతి




గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్15/అక్షరం న్యూస్:-మండల పరిధిలో రెండవ విడుత ర్యాండమైజేషన్ పూర్తి ఎన్నికల అధికారి వల్లూరు క్రాంతి.

అనంతరం ఎన్నికల సాధారణ పరిశీలకులు పి వసంత కుమార్ ఐఏఎస్, జిల్లా ఎన్నికల అధికారి వల్లూరు క్రాంతి ఆదనపు కలెక్టర్ లు అపుర్వ్ చౌహాన్, చీర్ల శ్రీనివాస్, నియోజక వర్గాల రిటర్నింగ్ అధికారుల సమక్షంలో పోలింగ్ సిబ్బంది రెండవ విడుత ర్యాండమైజేషన్ పూర్తి అయినది. బుధవారం ఐడిఓసి వీడియో కాన్ఫరెన్సు హాలు నందు రెండు అసెంబ్లీ నియోజక వర్గాలకు సంబంధించి మొత్తం 593 పోలింగ్ కేంద్రాలకు, గద్వాల్ నియోజక వర్గానికి సంబంధించి 303 పోలింగ్ కేంద్రాలకు గాను 364 టీంలు, ఆలంపూర్ నియోజక వర్గానికి సంబంధించి 290 పోలింగ్ కేంద్రాలకు గాను 348 టీంలు,మొత్తం 2848 మంది ఎన్నికల సిబ్బందిని 712 టీములను రెండవ విడుత ర్యాండమైజేషన్ ద్వారా ఎన్నిక చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రతి టీములో ఒక ప్రిసైడింగ్ ఆఫీసర్,ఒక అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్, ఇద్దరు అదర్ పోలింగ్ ఆఫీసర్లు ఉంటారని. నియోజక వర్గాలకు సంబంధించి ఒక్కొక్క నియోజకవర్గానికి 5 మహిళా టీములు,ఒక దివ్యాంగుల టీమ్,ఒక యువత టీము ఎన్నిక చేయడం జరిగిందని తెలిపారు.

## వనమా గెలుపే ధ్యేయంగా పనిచేస్తా..మిట్టపల్లి కిరణ్

- ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను సైతం నెరవేర్చిన ఘనత సీఎం కెసిఆర్ దే
- జిఎస్సార్ ట్రస్ట్ కొత్తగూడెం అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ తన 500 మంది యువతతో బీఆర్ఎస్ లో చేరిక
- గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎంపి వద్దిరాజు రవిచంద్ర



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /కొత్తగూడెం/ నవంబర్.15/ అక్షరం న్యూస్‌బీ ప్రజాభీష్టానికి అనుగుణంగా సీఎం కెసిఆర్ బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను రూపొందించారని, గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయిన కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు ప్రజాక్షేత్రంలో ప్రజలే తగిన గుణపాటం చెప్తారని జిఎస్సార్ ట్రస్ట్ కొత్తగూడెం అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ స్పష్టం చేశారు. పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పలు పంచాయతీలు, వార్డులకు సంబందించిన తన అనుచరులతో కలసి ఎంపి వద్దిరాజు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో ఆయన చేరారు. ఈ సందర్భంగా ఎంపి వద్దిరాజు రవిచంద్ర కిరణ్ అనుచర బృందానికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా మిట్టపల్లి కిరణ్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచేలా సీఎం కెసిఆర్ మేనిఫెస్టోను రూపొందించారని అన్నారు. రాష్ట్రంలోని 90 లక్షల కుటుంబాలకు దీమా కల్పించేలా 5 లక్షల జీవిత బీమా, అర్హులైన మహిళలకు 3 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించేలా హామీ ఇచ్చారన్నారు. 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్, అగ్రవర్ణ పేదల కోసం రెసిడెన్షియల్ స్కూల్ లు, దశల వారిగా అయిదు వేల రూపాయల ఆసరా పెన్షన్ల అందచేత, రైతు బంధు ఆర్థిక సహాయాన్ని 15 వేలకు పెంచడం, ఆరోగ్య శ్రీ కింద పదిహేను లక్షలకు గరిష్ట పరిమితి పెంపు వంటి ప్రజా శ్రేయస్సు కోరే హామీలను మేనిఫెస్టో లో పొందుపర్చారని అన్నారు. దివ్యాంగులకు సైతం 6016 రూపాయలకు పెన్షన్ ను పెంచే విధంగా హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. మానవీయ కోణంలో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ తెలంగాణ దేశానికే దిక్సూచిగా నిలుస్తోందని స్పష్టం చేశారు. ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను సైతం నెరవేర్చిన ఘనత సీఎం కెసిఆర్ కే దక్కుతుందని స్పష్టం చేసిన కిరణ్ రానున్న ఎన్నికల్లో నియోజకవర్గం అభివృద్ధికోసం అనుక్షణం ప్రజల్లో ఉంటున్న కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు గెలుపు కోసం 30 తారీకు వరకు తన యూత్ సభ్యులతో కలిసి అహర్నిశలు శ్రమిస్తామని అన్నారు. ఎవరెన్ని కుటిల రాజకీయాలతో కొత్తగూడెంలో వనమా గెలుపును ఎవరు అడ్డుకోలేరని రాబోయే ఎన్నికల్లో కొత్తగూడెం ఎమ్మెల్యేగా వనమా గెలుపు, సీఎంగా మూడోసారి కెసిఆర్ ప్రమాణస్వీకారం చేయడాన్ని ఎవరు అడ్డుకోలేరన్నారు.

# అభివృద్ధి ని చూసి ఓటు వెయ్యండి

- నాలుగు వేలు ఇచ్చే ప్రభుత్వం కావాల్న రెండు వందలు ఇచ్చే ప్రభుత్వం కావాల్న
- కొట్లాడి సాధించుకున్న తెలంగాణను ఢిల్లీ దొరల చేతుల పెడదామా
- కరెంట్ కావాలో.... కాంగ్రెస్ కావాలో నిర్ణయించుకునే సమయం అసన్నమైంది
- ఆడబిడ్డ కన్నీళ్ళకు కారణమైన బీజేపీ డిపాజిట్ గల్లంతు చేయాలే.
- రుద్రంగి రోడ్ షోలో కేటీర్ మాటాల యుద్ధ



రాజన్న సిరిసిల్ల/రుద్రంగి,నవంబర్ 15(అక్షరం న్యూస్)

13ఏండ్ల పాటు సుదీర్ఘ పోరాటం చేసిన తర్వాత సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని మళ్ళీ ఢిల్లీ దొరల చేతుల పెడదామా .....?అంటూ బి.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం రుద్రంగి లో రోడ్ షో నిర్వహించారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ 65 ఏళ్లు కాంగ్రెస్ పార్టీ చేయని అభివృద్ధి పనులను తొమ్మిదన్నరేళ్లలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిందని, ప్రజల సంక్షేమమే కేసిఆర్ ధ్యేయమన్నారు. రాష్ట్రంలో ఇంటింటికి త్రాగునీరు, రైతన్నలకు 24 గంటల కరెంటు అందజేశామని, కాంగ్రెస్, ఇతర పార్టీలు 65ఏండ్ల పాటు అధికారంలో ఉండి ఏమి చేశారని ప్రశ్నించారు. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులకు మూడు గంటల కరెంటు ఇస్తే చాలు 24 గంటల కరెంటు ఎందుకని అన్నాడని రైతన్నలకు మూడు గంటలు కరెంటు ఇచ్చే ప్రభుత్వం కావాలా.....?24 గంటలు ఇచ్చే ప్రభుత్వం కావాలా ఆలోచించుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 200 పింఛన్ ఇచ్చేందుకే ఇబ్బంది పడిందని, ఈ రాష్ట్ర ప్రభుత్వం రూ.2 వేలు ఇస్తూ రానున్న రోజుల్లో రూ.4 వేలు ఇస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించారన్నారు. నియోజకవర్గంలో ఒక అభ్యర్థి నాలుగు సార్లు ఓడిపోయాను, ఒక్కసారి అవకాశం ఇవ్వండి అంటూ ప్రజల వద్దకు వెళుతున్నాడే ఆయనే గెలిస్తే ప్రజలకు ఏం లాభం జరుగుతుందో ఒక్కసారి నియోజకవర్గ ప్రజలు ఆలోచించాలన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే 11 సార్లు కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చారని మరోసారి వారికి ఎందుకు అవకాశం ఇవ్వాలన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధికారంలోకి రాకముందు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ను సిలిండరు ధరలు ఎందుకు పెంచుతున్నారని ప్రశ్నించారే, మీరు కేంద్రంలో అధికారంలోకి రాగానే రూ 400 సిలెండరు ను రూ 1200 కి ఎందుకు పెంచారన్నారు. సీఎం కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కాగానే రాష్ట్రంలోని ఆడబిడ్డలందరికీ రూ 400 లకే సిలిండర్ అందజేస్తామన్నారు. 18 సంవత్సరాలు నిండిన ఆడపడుచులకు సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా ప్రతి నెలకు రూ 3 వేలు ఇస్తామని, ఆసరా పెన్షన్ తీసుకుంటున్న వారికి కూడా రూ 5 వేలు ఇస్తామన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే మేనమామ కట్నం కింద కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ 13 1/2 లక్షల మందికి అందజేశామన్నారు. ఇప్పటికే తెల్ల రేషన్ కార్డులు ఉన్న వారందరికీ దొడ్డు బియ్యం అందజేస్తున్నామని డిసెంబర్ మూడో తేదీ నుండి మేం అధికారంలోకి రాగానే తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం ఇస్తామన్నారు రాష్ట్రవ్యాప్తంగా 93 లక్షల తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయని వీరందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తామన్నారు. ఇటీవల కాలంలో కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ రాష్ట్రంలో పర్యటిస్తూ దొరల పాలన కావాలా.. ప్రజల పాలన కావాలని మాట్లాడాడే.. గతంలో ఢిల్లీ దొరలు రాష్ట్రాన్ని పాలించి ఏం చేశారో చెప్పండి అన్నారు.ఒక్క కేసీఆర్ గద్దె దింపేందుకు కాంగ్రెస్ ,బిజెపి పార్టీల నుండి కేంద్రం నుండి ఎంతోమంది ప్రచారానికి వస్తున్నారని, తెలంగాణ రాష్ట్ర ప్రజల అండదండలు ఉన్నంతసేపు ఏ ఢిల్లీ దొరలు వచ్చిన కేసీఆర్ కి ఏం కాదన్నారు. కాంగ్రెస్ బిజెపి పార్టీ ఎమ్మెల్యేలకు టికెట్లు ఇవ్వాలంటే హైదరాబాదులో ఇవ్వరని, ఢిల్లీ నుండే వారికి టికెట్ రావాలని అలాంటి వారికి మనం ఎందుకు పట్టం కట్టాలి.. ఒకసారి ప్రజలు ఆలోచించాలన్నారు. కలికోట సూరమ్మ ప్రాజెక్ట్ ఎప్పుడో పూర్తి కావాల్సి ఉందని కరోనా మహమ్మారి రావడం వల్ల ఆ ప్రాజెక్టు నిర్మాణంలో ఆలస్యమైందని రానున్న రోజుల్లో ప్రాజెక్టు నిర్మాణాన్ని నేనే పూర్తి చేసి 40 గ్రామాలకు సాగునీరు అందించే బాధ్యత నేను తీసుకుంటానన్నారు. . ఇటీవల కాలంలో తుల ఉమక్క తిరిగి సొంత పార్టీకి రావడం జరిగిందని ఆమెకు పార్టీలో సముచిత స్థానం తోమన్నారు. ఆమెకు బిజెపి పార్టీ వారు టికెట్ కేటాయించి బీఫామ్ ఇచ్చే సమయంలో బిజెపి నాయకత్వం మోసం చేసిందని ఆడబిడ్డను మోసం చేసిన బిజెపి పార్టీకి డిపాజిట్ కూడ రాకుండా చేయాలన్నారు.ఆడబిడ్డ కన్నీళ్లు పెడితే ఆ ఘోష వాళ్లకు తగులుతుందన్నారు. రాష్ట్ర ఏర్పడినప్పటి నుండి సీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశాడని, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో వేములవాడ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావును భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన గెలిస్తే వేములవాడ నియోజకవర్గంను నేను దత్తత తీసుకుంటానన్నారు. సిరిసిల్లను ఏ రకంగా అభివృద్ధి చేశానో అదే రకంగా వేములవాడ ను అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.

### మోసం చేసే పార్టీల ‘చేతి’కి రాష్ట్రాన్ని అప్పగించవద్దు: ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహా రావు

కొట్లాడి సాధించుకున్న తెలంగాణను మోసం చేసే పార్టీల ‘చేతి’కి అప్పగించవద్దు. నీళ్లు, నిధులు, నియామకాల పేరిట ఏర్పాటు చేసుకున్న రాష్ట్రంలో నేడు బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హయాంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో కాళేశ్వరం జలాలు, ఊహించని రీతిలో నిధులు, నియామకాలు పూర్తి చేసుకున్నాం. అలాంటి రాష్ట్రాన్ని మోసపూరిత పార్టీల చేతుల్లో పెట్టి మోసపోవద్దు. రాష్ట్రం ఏర్పాటైన తొమ్మిదన్నర ఏండ్లలో ఊహించని రీతిలో అభివృద్ధి చేసి, దేశంలోనే ఎక్కడ లేని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ. రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలన్నా, సంక్షేమ ఫలాలు సక్రమంగా అందాలన్నా మళ్ళీ బి.ఆర్.ఎస్ పార్టీకే అధికారం ఇవ్వాలి. సేవ చేయాలనే ఆశయంతో వస్తున్న తనకు ఒక్కసారి అవకాశం ఇస్తే రుద్రంగి మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రి, డిగ్రీ కళాశాల ఏర్పాటు, నియోజకవర్గంలోని అన్ని రకాల సమస్యలను మూడేళ్లలో తీర్చి, సమస్యలు లేని నియోజకవర్గంగా వేములవాడను తీర్చిదుద్దతా. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్, రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్పీ చైర్పర్సన్ న్యాలకొండ అరుణ-రాఘవరెడ్డి, జడ్పీ మాజీ చైర్ పర్సన్ తుల ఉమ, సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డి, ఉద్యమ నాయకులు దరువు ఎల్లన్న, మందాల భాస్కర్ రుద్రంగి ఎంపీపీ గంగం స్వరూప మహేష్ రెడ్డి జడ్పీటీసీ గట్ల మీనయ్య, ఎంపీటీసీ మంచే లావణ్య రాజేశం తో తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలలో అన్ని ఏర్పాట్లు పూర్తి

**జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి**



గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్15/అక్షరం న్యూస్:-

మండల పరిధిలో జిల్లాలో జరిగే సాధారణ ఎన్నికలలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు.అనంతరం బుధవారం ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ గద్వాల అలంపూర్ నియోజకవర్గాలలో నామినేషన్లు పరిశీలన ఉపసంహరణ పూర్తి అయ్యాయని తెలిపారు. గద్వాల నియోజకవర్గంలో 20 మంది అభ్యర్థులలో ఎవరుకూడా నామినేషన్లు ఉపసంహరించుకోలేదని తెలిపారు. అలాగే అలంపూర్ నియోజకవర్గంలో 18 మంది అభ్యర్థులలో ఐదు మంది నామినేషన్ లను ఉపసంహరించుకోగా 13 మంది పోటీలో ఉన్నారని తెలిపారు. జిల్లాలో ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ఎస్ఎస్ టి, ఎఫ్ఎస్ టి,వివిస్ టిటీం లను ఏర్పాటు చేసి నిరంతర పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

ఎన్నికలలో కోడ్ ఉల్లంఘిస్తే అట్టి సమాచారాన్ని సి విజిల్ ద్వారా చేరవేయవచ్చని తెలిపారు. ఫోటో గాని వీడియో గాని తీసి సి.విజన్లో అప్లోడ్ చేస్తే 100 నిమిషాల్లో ఉల్లంఘన పై చర్యలు తీసుకుంటారని కలెక్టర్ తెలిపారు. అలాగే 1950 ఫోన్ కు కాల్ చేయవచ్చని, ఓటర్ల సమాచారం కొరకు నిరంతరం పనిచేస్తుందన్నారు. ఈనెల 30న జరిగే పోలింగ్ ఉదయం 7 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు జరుగుతుందని, ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు వారి జన్మ హక్కుని మహిళలు, యువతీ యువకులు, వృద్ధులు తప్పక వారి ఓటుని వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం 171 బి సెక్షన్ ద్వారా ఓటును డబ్బు కానీ ఇతర ప్రలోభాలతో ఓటు కొనరాదని అలా చేస్తే సంవత్సరం జైలు శిక్ష, జరిమానా ఉంటుందన్నారు.

సెక్షన్ 171 సీ ద్వారా ఓటర్లను భయభ్రాంతులకు గురి చేయడం వల్ల వారికి శిక్ష తప్పదు అన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘన జరిగితే వెంటనే సి విజిల్ ద్వారా ఎన్నికల సంఘానికి తెలపాలన్నారు. జిల్లాలో 2848 మంది ఎన్నికల సిబ్బందివేయడం జరిగిందని, ఇంకా వివిధ టీములలో వెయ్యిమందికి పైగా పనిచేస్తున్నారని తెలిపారు. గద్వాల నియోజకవర్గంలో 34 రూట్ లకు 34 మంది రూట్ ఆఫీసర్లు ఉన్నారని వారికి పోలీస్ వారు ఉంటారని తెలిపారు. అలంపూర్ నియోజకవర్గంలో 31 రూట్లు ఉండి 31 మంది రూట్ అధికారులు ఉన్నారని తెలిపారు. 12 మంది స్టాటిస్టిక్స్ అధికారులు చెకింగ్ పాయింట్ల దగ్గర ఉంటారని తెలిపారు. ఎక్కడైనా నగదు పట్టుపడితే నగదు గ్రీవెన్స్ కమిటీకి అప్పజెబుతారని సరైన ఆధారాలు ఉంటే వాటిని తిరిగి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాస్, డిపిఆర్ఓ చెన్నమ్మ తదితరులు ఉన్నారు.



## కుంకుమేశ్వర ఆలయంలో కార్తీకమాస ప్రత్యేక పూజలు..

హనుమకొండ/ పరకాల/ నవంబర్ 15,అక్షరం న్యూస్.

పరకాల పట్టణంలోని శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానమునందు కార్తీక మాస పూజలు అత్యంత వైభవంగా జరుగుచున్నవి.బ్రహ్మశ్రీ కోమాళ్ళపల్లి సంపత్ కుమార్ శర్మ ఆచార్యత్వంన ఆలయ చైర్మన్ గందే వెంకటేశ్వర్లు అధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుంది. కార్తీక మాసం కార్యక్రమాల్లో భాగంగా బుధవారం రోజున ఉదయం సుప్రభాత సేవ, విగ్నేశ్వర పూజ అనంతరము పరకాల పట్టణం ఆర్ నరసింహమూర్తి జువెలర్స్ యజమాని ధర్మకర్త మండలి సభ్యులు రావులకొలను ప్రసాద్ దంపతులుచే భక్తులకి మహా అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో పరకాల మున్సిపల్ వైస్ ఛైర్మెన్ జయపాల్ రెడ్డి , కౌన్సిలర్ చందుపట్ల సుజాత సాయి తిరుపతిరెడ్డి, ఏఎంసి మార్కెట్ మాజీ ఛైర్మెన్ బండి సారంగపాణి, పిఎసిఎస్ ఛైర్మెన్ నలెల్లా లింగమూర్తి భక్తులు పాల్గొన్నారు.

## ప్రకృతి పరిరక్షణ మనందరి బాధ్యత

**ప్రధానోపాధ్యాయులు నిర్మల కుమారి.**



జాతీయ ప్రకృతి వైద్య దినోత్సవం పురస్కరించుకొని మండల స్థాయి ఉపన్యాస పోటీ లలో భాగంగా విద్యార్థులకు మానవ జీవన విధానంలో ప్రకృతి పాత్ర అను అంశంపై పోటీలను అత్మకూర్ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిర్మల కుమారి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రకృతి పై ఆధారపడి సమస్త ప్రాణులు మనుగడ సాగిస్తున్నందువల్ల పర్యావరణ పరిరక్షణ పట్ల అందరూ అవగాహన కలిగి ఉండాలని కోరారు.మండల స్థాయి పోటీలలో విజేతలుగా ఆర్.రాఘవ (జి.ప.ఉన్నత పాఠశాల ,ఆత్మకూరు) ప్రథమ స్థానం, బి.చెరిత (ఎం జే పి,పెద్దాపూర్) ద్వితీయ స్థానం పొందారు.పోటీల నిర్వహణలో సతీష్ ప్రకాష్,వసంత,కర్రె సుజాత,కేతిరి సుజాత విద్యార్థులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి నియోజకవర్గంలో అభివృద్ధిని చూసి ఓటు వేయాలని...

- గడపగడపకు బీఆర్ఎస్ పథకాలను వివరిస్తూ ప్రజల అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే సండ్ర తనయులు భార్గవ్, తేజ
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని
- కరపత్రాలు పంచుతూ గ్రామ గ్రామాన ప్రచారం..



ఖమ్మం/ తల్లాడ నవంబర్ 15 (అక్షరంన్యూస్)

సత్తుపల్లి బి.ఆర్. యస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్య విజయాన్ని కాంక్షిస్తూ గడప గడప కి ఎన్నికల సండ్ర భార్గవ్, తేజ ప్రచార నిర్వహించారు.

సత్తుపల్లి నియోజకవర్గం లో రాజకీయాలకు అతీతంగా అందరికి సంపూర్ణంగా ప్రతి ఒక్క దళిత కుటుంబనికి దళితబంధు ఇచ్చే విధంగా ఎమ్మెల్యే సండ్ర కృషి ఉంటుంది: భార్గవ్, తేజ తల్లాడ మండలం రంగంబంజార, నూతనకల్గ్రామం లో యస్. టి. కాలనీ లో ఉన్న ప్రతి ఇంటికి గడప గడప తిరుగుతూ సత్తుపల్లి బి.ఆర్. యస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సండ్ర. వెంకట వీరయ్య విజయాన్ని కాంక్షిస్తూ ఈ నెల 30 వ తారీకు జరిగే అసెంబ్లీ ఎన్నికలలో కార్ గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యే సండ్ర. వెంకట వీరయ్య ని గెలిపించాలని, ప్రతి ఒక్కరిని కలుస్తున్న ఎమ్మెల్యే సండ్ర కుమారులు భార్గవ్, తేజ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లోసండ్ర భార్గవ్, తేజ మాట్లాడుతూ..గత 15 సంవత్సరాలనుండి సత్తుపల్లి లో

మా నాన్న ని గెలిపించి అసెంబ్లీకి పంపిస్తున్నారు. నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ అనుక్షణం నియోజకవర్గ ప్రజల గురించే ఆయన తపన,ఈ నియోజకవర్గం అభివృద్ధి కి 1000 కోట్ల రూపాయల నిధులు తెచ్చి సత్తుపల్లి నీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి మీ ముందు ఉంచారు. మళ్ళీ నల్గొవ సారి ఈ నెల 30 వ తారీకు జరిగే అసెంబ్లీ ఎన్నికలలో కార్ గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో మళ్ళీ మీ అందరూ ఆశీర్వాదించి, గెలిపించి అసెంబ్లీ కి పంపే బాధ్యత మీదే, సత్తుపల్లి అభివృద్ధి కి మనము అందరం మరింతగా కృషి చేయాలనీ కోరారు.

తల్లాడ మండలం లక్ష్మీపురం రామాలయం గుడి లో బుధవారం అయ్యప్ప స్వాముల ఇరుముడి, కార్యక్రమంలో ఎమ్మెల్యే సండ్ర కుమారులు భార్గవ్, తేజ, హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరంభార్గవ్ తేజలను సర్పంచ్ ఓబుల సీతరామిరెడ్డిశాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో నూతనకల్ సర్పంచ్ తూము శ్రీనివాసరావు, రంగంబంజార సర్పంచ్ ఎస్ కె. బాబు, ఎంపీటీసీ మోహన్, మాజీ సర్పంచ్ శెట్టిపల్లి లక్ష్మణరావు, వైరా వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ నాయుడు. శ్రీనివాసరావు, లక్ష్మీపురం సర్పంచ్ ఓబుల. సీతారామిరెడ్డి, ఉపసర్పంచ్ శీలం.ముత్త రెడ్డి,యువజన విభాగం నాయకులు ధూపాటి నరేష్ రాజు, బి.ఆర్. యస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు శీలం. శ్రీనివాసరెడ్డి, యూత్ ప్రధాన కార్యదర్శి కంపాటి. శశి కుమార్, యూత్ ప్రచార కార్యదర్శి పమ్మి.క్రిష్ణ రావు, సోసైటీ చైర్మన్ అయి లూరి. ప్రదీప్ రెడ్డి, ఉపసర్పంచ్ షేక్. సితారములు, నాయకులు గొల్లమండల శ్రీనివాసరావు, తూము సాయి, బలవంతపు. రవీందర్, ఉస్మానియా స్టూడెంట్స్ పవన్ దేవాన్ష్, మేడి. అనిల్, బీఆర్.ఎస్ గ్రామ యూత్ పమ్మి నరసింహారావు, పమ్మి. రాజా, సురేష్, సిహెచ్. అంజయ్య, మల్లికార్జున్, ముకరా రవి, తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ ఉద్యమకారుల చేరికలు

**కాంగ్రెస్ పార్టీలో కరీంనగర్ నియోజకవర్గం నుండి.పెద్ద మొత్తంలో జాయినింగ్ అయినారు.**



కరీంనగర్ జిల్లా బ్యూరో 15 నవంబర్ (అక్షరం న్యూస్):

కరీంనగర్ నియోజకవర్గంలో, తెలంగాణ ఉద్యమకారులు, టిఆర్ఎస్ పార్టీ. రాష్ట్రస్థాయి జిల్లా స్థాయి కార్యకర్తలు కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు సుడా డైరెక్టర్లు.సర్పంచులు ఉప సర్పంచ్. వార్డ్ మెంబర్స్ టిఆర్ఎస్ పార్టీకి చెందిన. మాజీ ఎంపీటీసీలు. పలువురు కార్యకర్తలు ఈనెల15 బుధవారం రోజు రేవంత్ రెడ్డి సమక్షంలో కామారెడ్డి లో కాంగ్రెస్ పార్టీలో చేరినారు. కరీంనగర్ కాంగ్రెస్ శాసనసభ నియోజకవర్గ అభ్యర్థి, పురుమల్ల శ్రీనివాస్, ఆధ్వర్యంలో, కట్ల విద్య సతీష్ కుమార్ మాజీ కార్పొరేటర్ టిఆర్ఎస్ కరీంనగర్ జిల్లా యూత్ వింగ్ మాజీ అధ్యక్షులు జంగపల్లి కుమార్ టిఆర్ఎస్ యూత్ వింగ్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, భామల్ల నరేందర్ టిఆర్ఎస్ రాష్ట్రనాయకులు, కోడూరు రవీందర్ గౌడ్ మాజీ కార్పొరేటర్ .వెంకటరెడ్డి టిఆర్ఎస్ పార్టీ రాష్ట్రనాయకులు .టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు దేవేందర్ పటేల్ శ్రీపతి పటేల్, సయ్యద్ నిజాముద్దీన్, హమీద్, మల్లికార్జున శైలజ భార్గవి, రమాదేవి అనిత తెలంగాణ రాష్ట్ర టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు శ్యాము, చేగుర్తి మాజీ ఎంపీటీసీ మల్లేష్ యాదవ్ హరీష్ జిల్లా పార్టీ కార్యకర్తలు చందు, రమా దేవి అఫ్జల్, ఉమా, పహీద్, రామ్ రెడ్డి, వెంకటయ్య. గాలి రమేష్ యాదవ్, మాధవి, బి అజయ్, వి అజయ్ కుమార్,మల్లేశం,నవ్య,తెలంగాణ పార్టీ ఉద్యమకారులు దాదాపుగా 200 మంది ఈరోజు 15 తారీకు ఉదయం కామారెడ్డి లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరటం జరిగినది, వీరందరూ టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసినారు. వీరందరినీ.ఆహ్వానించి రేవంత్ రెడ్డి ధన్యవాదాలు కృతజ్ఞతలుచెప్పడం జరిగినది. ఈ సందర్భంగా, వారు మాట్లాడుతూ. గంగుల కమలాకర్ తను నియోజకవర్గంలో,ప్రజా జీవితాలు బాగుపడే పథకాలు ఏలాంటివి అభివృద్ధి చేయలేదని, తను పౌరసరఫరాల మంత్రి అయి కూడా కొత్త రేషన్ కార్డులు, రేషన్ కార్డుల్లో మార్పు చేర్పులు నియోజకవర్గంలో తన స్వార్థం కోసం పనిచేశాడని. తనకు నచ్చిన వారికే దళిత బంధు బీసీ బందు డబుల్ బెడ్ రూమ్ లు, కార్పొరేటర్ టిక్కెట్లు ఎంపీటీసీ టికెట్లు. ఇప్పించుకున్నాడని పార్టీలో ఉద్యమకారులకుచాలామందికి అన్యాయం చేశాడని, ఏ ఒక్కరికి నామినేట్ పోస్ట్ ఇప్పించలేదని ఉద్యమకారు లను పక్కపెట్టినాడని.ఆవేదన వ్యక్తం చేశారు ఉద్యమ కారులకు, టిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులకు అన్యాయం చేశాడని పలువురు టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఉద్యమకారులు సర్పంచులు ఆవేదన చెంది పెద్ద మొత్తంలో కరీంనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో తదితరులు చేరినారు. చేరి కాంగ్రెస్ పార్టీ కరీంనగర్.శాసనసభ నియోజకవర్గం అభ్యర్థి, భారీ మెజార్టీతో గెలవబోతున్నారని ఈ సందర్భంగా.మీడియా కు.చెప్పడం జరిగినది. జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్ చేతి గుర్తుకే మన ఓటు.

# ప్రతిపక్షాల మాటలు నీటిమూటలే..

- బీ ఆర్ ఎస్ తోనే అభివృద్ధి సాధ్యం
- మళ్ళీ సి ఎం గా కేసీఆర్
- మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు
- దామెర, దండేపల్లి గ్రామాల్లో కెప్టెన్ ప్రచారం



హన్మకొండ/ఎల్కతుర్తి/నవంబర్ 15 (అక్షరం న్యూస్) అధికారం కోసం ప్రతిపక్షాలు అబద్దపు హామీల్ని ఇచ్చి ప్రజల్ని నమ్మించాలని చూస్తున్నాయని, వారి మాటలు నమ్మి మోసపోవద్దని, కొత్త రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిన ఘనత సి ఎం కేసీఆర్ దే నని మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ వి. లక్ష్మికాంత రావు అన్నారు. బుధవారం ఎల్కతుర్తి మండలం దామెర, దండేపల్లి గ్రామాల్లో అయన ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో కెప్టెన్ కు ఘన స్వాగతం పలికారు. వివిధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలతో మాట్లాడారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం బీ ఆర్ ఎస్ పార్టీ పనిచేస్తోందని, దేశంలోనే ఎక్కడ లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తోందని అన్నారు. గతంలో కాంగ్రెస్ పాలనను చూశామని రైతులను నీళ్లు ఇవ్వలేదని, విత్తనాలు, ఎరువుల కొరత ఉండేదని, రైతులు ఆత్మహత్యలు చూసుకునేవారని గుర్తు చేసారు. నేడు బీ ఆర్ ఎస్ ప్రభుత్వం 24 గంటల విద్యుత్ ఇస్తోందని, గోదావరి జలాలు బీడు భూములను సస్యశ్యాలమం అయ్యాయని అన్నారు. పల్లెల్లోనూ సిసి రోడ్లు, స్మశానవాటికలు, హరితహారం, డంపు యార్డులు వంటి కార్యక్రమాలు అవుతున్నాయని అన్నారు. విద్య, వైద్య రంగాల్లో పెద్ద పురోగతిని తెలంగాణ సాధించిందని అన్నారు. ఈ అభివృద్ధి ఇలాగె కొనసాగాలంటే మళ్ళీ బీ ఆర్ ఎస్ అధికారంలోకి రావాలని అన్నారు. ఈ సందర్భంగా ఉద్యమ జ్ఞాపకాలను కార్యకర్తలు నెమరు వేసుకున్నారు.

**ఇంటింటికి వెళ్లి ఓట్లు అభ్యర్థించాలి**

ఎన్నికల విషయమై బీ ఆర్ ఎస్ శ్రేణులు గ్రామాల్లో అప్రమత్తంగా ఉండాలని మాజీ ఎంపీ కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు పిలుపునిచ్చారు. గ్రామాల్లో ప్రతి ఇంటికి, ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందాయని, ప్రతి ఒక్క ఇంటికి వెళ్లి అభివృద్ధి సంక్షేమ పథకాలు వివరించి ఓట్లు అభ్యర్థించాలని కోరారు. “కారు” గుర్తు ఈ వి ఎం లో ఎక్కడ ఉందో ఎలా ఓట్లు వేయాలో చెప్పాలని కోరారు. వృద్దులు, వికలాంగులను పోలింగు బూతుల వరకు తీసుకువెళ్లి ఓట్లు వేయించాలని కోరారు. ప్రతిపక్షాల దుష్ప్రచారాలు ఎప్పటికప్పుడు ఖండించాలని కోరారు. ఈ సమావేశాల్లో జిల్లా పరిషత్ చైర్మన్ డా. ఎం సుధీర్ కుమార్, వైస్ ఎంపిపి తంగెడ నగేష్, సర్పంచ్ కొమ్మిడి నిరంజన్ రెడ్డి, పుట్ట మధు, ఎంపీటీసీ రజని, బీ ఆర్ ఎస్ సీనియర్ నేతలు పెద్ది శ్రీనివాస్ రెడ్డి, పోరెడ్డి రవీందర్ రెడ్డి, తంగెడ మహేందర్, మల్లయ్య, పిట్టల మహేందర్, సాతూరి వెంకన్న, చిట్టి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

**తనయుని విజయం కోసం...**

మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు తనయుడు వొడితల సతీష్ కుమార్ మూడోసారి హుస్నాబాద్ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. కెప్టెన్ గ్రామాల్లో పర్యటించి తన తనయుడు సతీష్ కుమార్ విజయం కోసం గ్రామాల్లో పర్యటించి పలువురిని కలిసి విజ్ఞప్తి చేస్తున్నారు. గ్రామాల్లో సమావేశాలు ఏర్పాటు చేసి సతీష్ బాబును మూడోసారి గెలిపించాలని, కేసీఆర్ మరో సారి సి ఎం అవడం ఖాయమని చెప్తున్నారు. అభివృద్ధి సంక్షేమ ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించుకోవాలని కోరుతున్నారు. సతీష్ కుమార్ నియోజకవర్గ అభివృద్ధి కి కృషి చేసారని, మరో సారి అవకాశం కల్పించాలని కోరుతున్నారు. విభేదాలు పక్కనబెట్టి సమన్వయంతో పనిచేయాలని కోరుతున్నారు. కెప్టెన్ ప్రచారం అందరిని ఆకట్టుకుంటోంది. ఆయనతో తమ అనుబంధాన్ని గుర్తుచేసుకుని కార్యకర్తలు భావోద్వేగానికి గురవుతున్నారు. తమ గ్రామానికి కెప్టెన్ రావడం హర్షణీయమని తాము సతీష్ బాబు విజయానికి కృషి చేస్తామని స్పష్టం చేస్తున్నారు.



# జుక్కల్ నియోజకవర్గంలో కాషాయం జెండా బండి సంజయ్

మద్నూర్ / నవంబర్ 15(అక్షరం న్యూస్ - కామారెడ్డి )

జుక్కల్ నియోజక వర్గం అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి రాష్ట్ర బీజేపీ మాజీ ఎంపీ బండి సంజయ్ పర్యటించడం జరిగింది. బిచ్కుంద మండలం పతలాపూర్ గ్రామం లోని ప్రసిద్ధమైన దేవాలయం లో పూజలు నిర్వహించి బిచ్కుంద కేంద్రానికి బండి సంజయ్ వందల కొద్దీ వాహనాల ద్వారా ర్యాలీగా బిచ్కుంద కేంద్రానికి చేరకోవడం జరిగింది. బీజేపీ పార్టీ అభ్యర్థి అరుణ తార , జిల్లా, నియోజక వర్గం బీజేపీ నాయకులు బండి సంజయ్ కు స్వాగతం తెలుపడం జరిగింది. బస్టాండ్ కేంద్రంలోని చౌరస్తా లో బండి సంజయ్ తన అమూల్యమైన్ సందేశం జుక్కల్ నియోజక వర్గం ప్రజలకు సందేశాలు ఇచ్చారు. బండి సంజయ్ రాక తో వేల జనాలు , కార్యకర్తలు , అభిమానులు గుమి గుడటం జరిగింది. సభలో బండి సంజయ్ మాట్లాడుతూ జుక్కల్ నియోజక వర్గం కు గతంలో అరుణ కుమారి ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు అభివృద్ధి తో పాటు అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందించి సేవాలు చేసిన రుణాన్ని ప్రజలు ఇప్పటి వరకు మర్చిపోలేదని తెలిపారు. మాయ మాటలు చెప్పి ఓట్లు దండుకొని నియోజక వర్గం కు గాలికి వదులేసి కనీసం కార్యకర్తలను గాని నియోజక వర్గం ప్రజలకు మాట్లాడే వారికీ ఓట్లు ఎలా వేస్తారు. నవంబర్ 30న కాషాయం (కమలం ) పువ్వు గుర్తుకు ఓటు వేసి నియోజక వర్గం అభివృద్ధి బాటలో భాగస్వామ్యం కావాలని ప్రజలను బండి సంజయ్ కోరడం జరిగింది. ఇతర పార్టీల నుండి అనేక ప్రజలు బీజేపీ పార్టీ లో చేరడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని తెలిపారు. ఎన్నికల ఆయా పార్టీల వారు చెప్పే మాటలు , వారిచ్చే డబ్బులను తీస్కొని కమలం గుర్తుకు ఓటు వేసి అరుణ తార కు భారీ మెజారిటీతో గెల్పించి అసెంబ్లీకి పంపాలని కోరారు. ప్రజలు అక్కడ ఉన్నటువంటి జనాలు నినాదాలతో హెూరేత్తించారు . వారికీ యొక్క జోష్ కు కమలం బీజేపీ పార్టీ జెండాలు రెప రెప లాడటం జరిగింది. సమావేశం లో బీజేపీ పార్టీ అభ్యర్థి అరుణ తార అభివృద్ధి పరిచే వారికీ ఓటు వేయాలని కమలం కు ఓటు వేసి నియోజక వర్గం అభివృద్ధి కు పాటుపడే విధంగా నియోజక వర్గం ఓటు వేసి సహకారం అందించాలని కోరారు. జిల్లా, నియోజక వర్గం బీజేపీ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. రాష్ట్ర బీజేపీ పార్టీ కౌన్సిల్ మెంబర్ ప్రసన్నజిత్ కాలే తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు ప్రచారం లో ఇంటి ఇంటికి..



కరీంనగర్ జిల్లా బ్యూరో,15 నవంబర్ (అక్షరం న్యూస్):

గురువారం రోజు కొత్తపల్లి మున్సిపల్ పట్టణంలో గల 12 బూత్ లలో ఇంఛార్జిల ఆధ్వర్యంలో 100 ఓట్ల ఇంఛార్జి లు ఇంటింటికి తిరిగి కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేయడం జరిగింది. ఈరోజు కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు కౌన్సిలర్లు గండు రాంబాబు, చింతల సత్యనారాయణ రెడ్డి లతో కలిసి పట్టణంలో గల 10వ వార్డు, 11వ వార్డు, పరిధిలో ఇంటింటికి తిరిగి మంత్రి గంగుల కమలాకర్ అన్న చేసిన అభివృద్ధి పనుల గురించి, వివరిస్తూ వారిని ఓట్లు అభ్యర్థించడం జరిగింది. కంగుల కమలాకర్ ని నాలుగో సారి భారీ మెజార్టీతో గెలిపిస్తే కొత్తపెల్లి మున్సిపల్ పట్టణాన్ని కౌన్సిలర్లు అందరి సహకారంతో మరింత ఆదర్శవంతంగా తీర్చిదిద్దాతనని తెలియ జేశారు. వీరి వెంట నాయకులు, చిప్ప ఆంజనేయులు, సుంకె సత్య నారాయణ,కరికాల విజయ్,అంకాల సదానందం, 100 ఓట్ల ఇన్చార్జిలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పల్లా గెలుపు కోసం ప్రచారం ముమ్మరం...

**- కేసిరెడ్డి పల్లిలో ఊపందుకున్న ప్రచారం జోరు...**



బచ్చన్నపేట/నవంబర్15/అక్షరం న్యూస్:

బచ్చన్నపేట మండలంలోని కేసిరెడ్డిపల్లిలో జనగామ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి గెలుపు కొరకు ప్రచారాన్ని ముమ్మరంగా చేపట్టారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి పలు సంక్షేమ పథకాలు గురించి వివరిస్తూ కారు గుర్తుకు ఓటేసి పల్లా రాజేశ్వర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కాపర్తి హరిప్రసాద్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఇంటిలోని వారినందరిని పలుకరిస్తూ బీఆర్ఎస్ కరపత్రాలను పంచుతూ పార్టీ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ గెలిస్తేనే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లవరం దివ్య-అరవింద్ రెడ్డి, ఎంపీటీసీ కర్ణాల వేణుగోపాల్, కార్యకర్తలు బాపిరాజు, మధుసూదన్ రెడ్డి, ఆగం రెడ్డి, సంతోష్ కుమార్, టి.సందీప్, వినయ్ రెడ్డి, వినోద్, గాలి తిరుపతి, భాస్కర్ గౌడ్, అనిల్ రెడ్డి, నరేష్, సుధాకర్, వేణు, తిరుపతి గౌడ్, పి.రమేష్, కె.భాస్కర్, మహేష్ రెడ్డి, లింగం, యాకుబ్, ఏ.రవి కుమార్, బందేల రాజు, లక్ష్మీనారాయణ, అంబాదాస్, సిద్దారెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## కేసముద్రంలో బిఆర్ఎస్ కు భారీ షాక్..

- ఖాళీ అవుతున్న కారు...
- కాంగ్రెస్ లో చేరిన ముఖ్య నేతలు...
- మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దామరకొండ ప్రవీణ్,గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్...

మహబూబాబాద్/కేసముద్రం/నవంబర్ 15/అక్షరం న్యూస్:–మహబూబాబాద్ అసెంబ్లీ సెగ్మెంట్లో బిఆర్ఎస్ కు గట్టిపట్టు ఉన్న కేసముద్రం మండలంలో బిఆర్ఎస్ పార్టీకి గట్టి షాక్ తగిలింది.మండల స్థాయి నాయకులతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు,వివిధ సంఘాల నాయకులు బుధవారం నాడు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.ఈ నేపథ్యంలో మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి,కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మురళి నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడంతో బీఆర్ఎస్ పార్టీకి కోలుకోలేని దెబ్బ తగిలినట్టయింది.మండల,పట్టణ నాయకులు బిఆర్ఎస్ పార్టీకి మూకుమ్మడిగా రాజీనామా చేసి కాంగ్రెస్ గూటికి చేరారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు కేసముద్రం మండల రైతు బంధు కోఆర్డినేటర్ దామర కొండ ప్రవీణ్ కుమార్,గోపా డివిజన్ అధ్యక్షుడు జిల్లా బీఆర్ఎస్ నాయకుడు,ఎస్జిఎఫ్ చైర్మన్ చిలువేరు సమ్మయ్య గౌడ్,కేసముద్రం మండల మాజీ జెడ్పిటిసి కదిర సురేందర్,మండల పార్టీ మాజీ అధ్యక్షుడు గంజి శ్రీనివాస్ రెడ్డిలు చేరారు.వీరితో పాటు బీఆర్ఎస్ జిల్లా నాయకులు రాచర్ల రాములు,గౌడ సంఘం జిల్లా కన్వీనర్ సమ్మెట వెంకన్న గౌడ్,దడువాయి సంఘం మండల అధ్యక్షుడు ఎర్రం శెట్టి అశోక్,మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు సామల నర్సయ్య,బాదావత్ రవి నాయక్,బాదావత్ శ్రీను,రాజా నాయక్,కొండేటి కళాధర్,మణికంఠ,షరీఫ్,సంధిరి శివకృష్ణ,పాషా,గౌస్,మల్లయ్య,శీను,ఆంగోతు వీరన్న తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా మురళి నాయక్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కష్టపడాలని సూచించారు,పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు.చేతి గుర్తుకి ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు,డిసిసి ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి,పిసిసి సభ్యుడు దసురు నాయక్, బండారు వెంకన్న,బండారు దయాకర్,పోలేపాక నాగరాజు,రావుల మురళి తదితరులు పాల్గొన్నారు...

## ఘనంగా వాస్విక్ ఫౌండేషన్ వార్షికోత్సవం...

**- రామచంద్రపురంలో క్రీడా వస్తువుల పంపిణీ..**

బచ్చన్నపేట/నవంబర్14/అక్షరం న్యూస్:



బచ్చన్నపేట మండలంలోని రామచంద్రపురంలో వాస్విక్ ఫౌండేషన్ నాలుగవ వార్షికోత్సవ వేడుకలు చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్, వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా క్రీడా వస్తువులను అందజేశారు. ఆముదాల భూపాల్ రెడ్డి విద్యార్థులకు పండ్లను పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శమ్మోహనరాజు, నోడల్ ఆఫీసర్ మూర్తి, ఎస్ఎంసి చైర్మన్ సుధాకర్, వాస్విక్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఆముదాల భూపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు ఐలయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు గొట్టి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకి అడ్లూరి లక్ష్మన్ కుమార్ ప్రచారం



వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:– వెల్గటూర్ మండలంలోని స్తంభంపెల్లి, పాసిగమా,కుమ్మరిపల్లె, వెల్గటూర్ లలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అడ్లూరి లక్ష్మన్ కుమార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గడపగడపకి ప్రచారం నిర్వహించారు. మొదట గ్రామాలకు వచ్చిన అడ్లూరికి పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామాలలోని ఇంటిఇంటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటిలు వివరించి ఈ ఎన్నికల్లో నాకు ఒక్క అవకాశం ఇవ్వమని ఓటర్లను కోరారు.ఈ ప్రచారంలో మండల అధ్యక్షుడు శైలేందర్ రెడ్డి, ఎండి బసీర్, ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు,పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ని ఆశీర్వదించి గెలిపించండి

**మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బత్తుల లక్ష్మారెడ్డి**



నల్గొండ/అడవిదేవులపల్లి/ నవంబర్ 15 /అక్షరం టౌన్ న్యూస్:

మిర్యాలగూడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బత్తుల లక్ష్మారెడ్డి బి ఎల్ అర్ ఎన్నికల ప్రచారంలో భాగంగా అడవిదేవులపల్లి మండలంలోని చింత చెట్టు తండా, బంగారి కుంట తండా, ముల్క చెర్ల, బాలాజీ తండా, బాలెం పల్లి, చిట్యాల కొత్త నందికొండ జీలకర్ర కుంట తండా హేముతండా అడవిదేవులపల్లి గ్రామాలలో పర్యటించడం జరిగింది గ్రామ గ్రామాన వారికి ఆత్మీయ ఆహ్వానం పలకడంతో పాటు బత్తుల లక్ష్మారెడ్డి బి ఎల్ అర్ చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఆకర్షితులైన కొందరు %దీ=ాా% పార్టీ నాయకులు %దీూ=% సమక్షంలో బాలాజీ తండా కు చెందిన పాతులోతు రమేష్, టిక్య, అశోక్, జతవత్ సేవులు %దీ=ాా% పార్టీ వార్డ్ సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నవంబర్ 30 వ తారీకు జరిగే శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటేసి గెలిపించాలన్నారు కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న ఆరు గ్యారెంటీ పథకాలు ప్రభుత్వం ఏర్పాటు కాగానే తక్షణమే అమలు చేస్తామన్నారు అంతేగాక రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేస్తామని మరియు పేదింటి ఆడబిడ్డ పెళ్లికి లక్ష రూపాయల తో పాటు ఒక తులం బంగారం ఇస్తామన్నారు టిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు బండి నరసింహారావు నాయకత్వంలో వందమంది కార్యకర్తలు బత్తుల లక్ష్మారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినారు ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిలశ్రీనివాస్ , మండల పార్టీ ప్రెసిడెంట్ బాలు నాయక్, మరియు బండి నాగేశ్వరరావు గోపగాని హనుమంతు గుండా శ్రీనివాస్ పెద్దింటి వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు మరియు %దీూ=% బ్రదర్స్ పాల్గొన్నారు.

# పేద మరియు పీడిత ప్రజల పక్షం

- తెలంగాణ ఉద్యమంలో న్యాయవాదుల పాత్ర కూడా ఉంది, ఇచ్చిన మాట నిలబెట్టుకో నందులకు పోటీ లో..
- కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయడం జరిగింది..
- ప్రముఖ సీనియర్ న్యాయవాది మహమ్మద్ అఖిల్ షాహిద్



కరీంనగర్ జిల్లా బ్యూరో,15 నవంబర్ (అక్షరం న్యూస్):

కరీంనగర్ అసెంబ్లీ బరిలో పోటీ చేయడానికి, తన నామినేషన్ దాఖలు చేసిన ప్రముఖ సీనియర్ న్యాయవాది మహమ్మద్ అఖిల్ షాహిద్, కరీంనగర్ కోర్టులో గత 25 సంవత్సరాల పైబడి న్యాయవాద వృత్తి కొనసాగిస్తున్నారు. ఒక సీనియర్ న్యాయవాదిగా స్థానికుడిగా న్యాయవాదులందరితో సఖ్యతగా ఉండే వ్యక్తి, కరీంనగర్ పట్టణంలో పుట్టి పెరిగి బావూపేట ఎలగందుల కొత్తపల్లి సంబంధించిన వారితో సమీప సంబంధాలు ఉన్న వ్యక్తి కావడం విశేషం. కరీంనగర్ పట్టణంలోని ప్రముఖుల అందరితో సత్సంబంధాలు కొనసాగిస్తూ సామాజిక కార్యక్రమాలలో పాల్గొంటూ అందరి ఆదరాభిమానాలు కలిగి ఉన్నవారు మహమ్మద్ అఖిల్ షాహిద్, తను మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంలో న్యాయవాదుల పాత్ర ప్రముఖమైనది, తెలంగాణ సాధన కోసం తమ విధులను కూడా బహిష్కరించిన న్యాయవాదులు, న్యాయవాదులు తెలంగాణ సాధన కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టి తెలంగాణ సాధించుకునే వరకు తమ వంతు బాధ్యతగా పోరాటంలో పాలుపంచుకున్నారన్నారు. ఉద్యమ కాలంలో మరియు తెలంగాణ వచ్చిన తర్వాత న్యాయవాదులకు ఇచ్చిన వాగ్దానాలు కానీ హామీలు కానీ కెసిఆర్ ప్రభుత్వం నెరవేర్చలేదని ఆరోపించారు. న్యాయవాదులకు ఇచ్చిన వాగ్దానాలను అమలుచేయని బిఆర్ఎస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. ఆ ధోరణిని నిరసిస్తూ, న్యాయవాదుల హక్కుల సాధన కోసం పోటీలో ఉంటున్నాను అన్నారు.

తెలంగాణ వస్తే మా జీవితాలు బాగుపడతాయని, ఉద్యోగాలు వస్తాయని ఉద్యమించిన యువత, తెలంగాణ వస్తే భవిష్యత్తు బాగుంటదనే లక్ష్యంతో పట్టుదలగా ఏకమై తెలంగాణ సాధనకు విశేష కృషి చేశారు.. అందులో అప్పటి పరిస్థితులను బట్టి తెలంగాణకు అడ్డుపడుతున్నారని ఆత్మబలిదానాలకు కూడా ఒడిగట్టారు.. ఇందులో యువకులు ఆత్మ త్యాగాలు చేసుకున్నారు.. అయితే తెలంగాణ వచ్చి పది సంవత్సరాలు గడిచిన యువతకు ఉద్యోగాలు ఇచ్చే విషయంలో, ఈ ఎలక్షన్ల ముందు గ్రూప్ వన్, గ్రూప్ టూ, గ్రూప్ త్రీ, గ్రూప్ ఫోర్ పరీక్షలకు నోటిఫికేషన్లు ఇవ్వడంతో, కష్టపడి ఎగ్జామ్స్ రాసిన తర్వాత పేపర్స్ లీక్ స్కాం తో రద్దు చేయడం జరిగింది, తదుపరి టిఎస్పిఎస్ సి మరొకసారి గ్రూప్ వన్ పరీక్షలు నిర్వహించి, కావాలని లోపాలను సృష్టించి రద్దు కు కారణమైన ప్రభుత్వం, గ్రూప్ టు షెడ్యూల్ ఇచ్చి కూడా రద్దు చేశారు. పై విధంగా ప్రభుత్వ లోపాల వలన, ఎంతోమంది నిరుద్యోగ పేద బడుగు బలహీన యువకులు, మారుమూల గ్రామాల నుంచి పట్టణాలకు వచ్చి కోచింగ్లు తీసుకొని, ఆర్థిక పరిస్థితులు బాగా లేకున్నా పరీక్ష ఫీజుల కోసం కూలి పని చేసి సంపాదించుకొని ఉద్యోగుల కోసం పరీక్షలు రాస్తే అవి రద్దు ఇవ్వడంతో నిరాశనిస్పృహలకు గురి అయ్యి కొంతమంది ఆత్మహత్యలు కూడా చేసుకున్నారు. యువత జీవితాలతో, ప్రభుత్వం చెలగాటమాడుతుంది. పోయిన వయసు రాదు, ఎంతోమంది ప్రభుత్వ ఇలాంటి తీరు వల్ల ఏజ్ బార్ అవుతారు. ఇలాంటి చర్య వల్ల బాధ కలిగింది అందుకే పోటీలో ఉంటున్నాను అన్నారు.

అలాగే తెలంగాణ వచ్చిన తర్వాత జీవితాలు బాగుపడతాయని ఆశించిన పేదల కలలు కన్నీళ్లుగా మిగిలాయి అన్నారు. పేదలు బాగుపడే పథకాలు ఏవి అమలు చేయలేదని, కరీంనగర్ నియోజకవర్గంలో ప్రభుత్వ బలహీనుల భూములు కబ్జాలకు గురవుతున్నాయని ప్రజల పక్షాన నిలబడే నాథుడు లేక,భూ మాఫియాలకు రక్షణగా మారడం వలన, అధికారం దుర్వినియోగం కావడంతో ప్రజలకు దిక్కులేని పరిస్థితి ఏర్పడ్డది, ఎందరో పేదలు తమ ఆస్తులను రక్షించుకోలేని పరిస్థితి ఈ పది సంవత్సరాల కాలంలో చోటుచేసుకుందని, పేద బాధితులకు న్యాయం జరగడం లేదని, ఆ లాంటి వారికి దిక్కుగా మారడం కోసమే నేను ఈ పోటీ బరిలో ఉంటున్నాను అన్నారు, ఈ మధ్యనే ఒక సామాజిక వర్గం సంబంధించిన 25 ఇండ్లు, న్యాయ ప్రక్రియకు విరుద్ధంగా కూల్చివేసినా, అటువంటి వారిపై చర్యలు తీసుకోకుండా ఆ దుష్టశక్తులకు రక్షణ కల్పించిన రాజకీయ శక్తులను చూసి, ఓటు హక్కును సద్వినియోగం చేసుకుని,నేర చరిత్రలకు ఎన్నుకోకుండా న్యాయపరంగా ప్రజలకు రక్షణగా ఉండే మంచి వ్యక్తులను గెలిపించుకోవాలని సందేశం ఇవ్వడానికి పోటీ చేస్తున్నాను అన్నారు.

అలాగే నేటి రాజకీయాల్లో రాజకీయ పార్టీలు, ముస్లింలకు పోటీ చేసే అవకాశాన్ని కల్పించడం లేదని, నాయకులుగా ఎదగనివ్వడం లేదని, ముస్లిం సమాజ నాయకత్వాన్ని అణచివేయడం జరిగిందని తెలిపారు, వివిధ పార్టీలలో పనిచేస్తున్న ముస్లిం నాయకులు వారు కేవలం పై నాయకుల సేవ కోసమే తప్ప ప్రజలహితం గురించి ఆలోచించి ప్రజలకు సేవలు చేసుకోవాలనే ఆలోచన కలిగి ప్రజల పక్షాన తమ గొంతును వినిపించి ప్రజలకు మేలు చేకూర్చేపనీ ముస్లిం సమాజ నాయకత్వంలో ఎవరు చేయలేదని వారు ఆవేదన తెలియజేశారు. ఈ సమాజ సమస్యలను పరిష్కరించ డానికి ఇందులో పేదరికాన్ని నిర్మూలించడానికి వీరికి ఉపాధి పథకాలను అందించడానికి తమ పార్టీ,తమ ప్రభుత్వంలో ఉన్న నాయకులు ఎవరు కూడా ఈ ప్రజల గొంతుకగా మారి వారికి అండగా నిలబడదామని ఏ నాయకుడు ఆలోచించడం లేదు, కెసిఆర్ సుధీర్ కమిటీ వేసి, పోర్టు తెప్పించుకొని, ఎస్సీ ఎస్టీల కటే వెనుకబడి ఉన్నారని చెప్పిన వ్యక్తి, ముస్లింలు బాగుపడే పథకాలు అమలు చేయక, గతంలో కంటే ఇంకా ఈ జాతి వెనుకబడిన చేశారు అన్నారు. కాబట్టే నేను పోటీలో ఉంటున్నాను అని అన్నారు. తనతో కార్యక్రమంలో మహమ్మద్ అబ్దుల్ జమీల్, గురుబీర్ సింగ్,అజ్ హరుద్దీన్ గ్రూప్ వన్,సల్మాన్ గ్రూప్ వన్, తదితరులు పాల్గొన్నారు.

# అవకాశం ఇవ్వండి..అభివృద్ధి చేస్తా..

**సిపిఐ(ఎం)అభ్యర్థి కారం పుల్లయ్య.**



ములుగు/నూగూరు వెంకటాపురం/నవంబర్ 15/ అక్షరం న్యూస్:–భద్రాచల నియోజకవర్గ అభివృద్ధికి,ఏజెన్సీ గ్రామాల అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషిచేసిన ఎమ్మెల్యేలు కుంజా బొజ్జి,సున్నం రాజయ్యల వారసుడిగా వచ్చాను.అవకాశం ఇవ్వండి.అభివృద్ధి చేస్తానని సిపిఐ(ఎం)పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్య అన్నారు. మండలంలోని మారుమూల అటవీ ప్రాంతం లోని కొత్త గుంపు, తిప్పాపురం ,కలిపాక,పెంక వాగు,ముత్తారం, సీతారాంపురం,రామచంద్రా పురం,గ్రామాలలో బుధవారం ఇంటింటి ప్రచారం చేశారు.పుల్లయ్య మాట్లాడుతూ..పది సంవ త్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో గిరిజన గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. పార్టీకి చెందిన ఎమ్మెల్యేల హయాంలో జరిగిన అభివృద్ధే గిరిజన గ్రామాల్లో కనిపిస్తోందన్నారు. మారుమూల గిరిజన గ్రామాల ప్రజలకు పక్కాఇండ్లు,రహదారులు,వైద్య సౌకర్యం వంటి మౌలిక వసతులు కల్పించలేక పోయారని విమర్శించారు.ఎమ్మెల్యే పొదెం వీరయ్య సైతం గిరిజన గ్రామాల అభివృద్ధిని మరిచిపోయారని అన్నారు. సిపిఐ(ఎం)పార్టీ అభ్యర్థిగా గెలిపిస్తే గిరిజన, గిరిజనేతరుల సమస్యలను అసెంబ్లీలో లేవనెత్తి పరిష్కరిస్తానన్నారు. ప్రభుత్వంపై పోరాడి నిధులను రాబట్టి గిరిజన గ్రామాల అభివృద్ధి చేస్తానని అన్నారు.ప్రభుత్వాలు అవలంబించే ప్రజా వ్యతిరేక విధానాలపై ఇరవై సంవత్సరాలుగా ప్రజల మద్దతుతో పోరాటాలు చేస్తున్న నాకు ప్రజా సేవకుడుగా పనిచేసే అవకాశం వచ్చింది అని అన్నారు.సిపిఐ(ఎం) అభ్యర్థిగా ఆదరించాలని కోరారు.ఎమ్మెల్యేగా గెలిపించాలని అభ్యర్థించారు.మీతోనేఉండి మీసమస్యలను పరిష్కారిస్తానని హామీ ఇచ్చారు.సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి,పార్టీ సీనియర్ నాయకులు యలమంచిలి రవికుమార్,ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి,మాజీ జడ్పిటిసి వంకా రాములు,మండల కార్యదర్శి కుమ్మరి శ్రీను,జిల్లా కమిటీ సభ్యులు ఎండీ గఫూర్, నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అభ్యర్థులకు గుర్తులు కేటాయించాలి :

**జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల..**



భద్రాద్రి జిల్లా/కొత్తగూడెం/నవంబర్15/అక్షరం న్యూస్ :

నామినేషన్ల ఉప సంహరణ తదుపరి పోటీ చేయు అభ్యర్థుల తుది జాబితా ప్రకటించినందున అభ్యర్థులకు గుర్తులు కేటాయింపులో ఎన్నికల సంగం నియమావళిని తు.చ. తప్పక పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల రిటర్నింగ్ అధికారులకు సూచించారు. బుధవారం ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లాలోని ఐదు నియోజకవర్గాల రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులతో ఐడిఓసి మినీ సమావేశపు హాలు నుండి టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎలాంటి పొరపాట్లుకు తావు లేకుండా అభ్యర్థులకు గుర్తులు కేటాయించాలని చెప్పారు. విధులు నిర్వహించు సిబ్బంది ఓటు హక్కు వినియోగానికి వచ్చిన దరఖాస్తులు రిజిస్టర్ లో నమోదులు చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో పినపాక, ఇల్లందు, కొత్తగూడెం, భద్రాచలం, అశ్వారావుపేట నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు ప్రతీక్ జైన్, కార్తిక్, శిరీష, మంగిలాల్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరిన బి.ఆర్.ఎస్ సర్పంచ్

హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 15 (అక్షరం న్యూస్):

బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన కొత్తపల్లి గ్రామ సర్పంచ్ పొన్నాల హేమలత మధుసూదన్ రెడ్డి, ఉప సర్పంచ్ మేకల వెంకన్న బుధవారం తన అనుచరులతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎల్కతుర్తి మండలం ఇంద్రనగర్ గ్రామంలో భీమదేవరపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఊసకోయిల ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్రశేఖర్ గుప్త ఆధ్వర్యంలో హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్ సమక్షంలో సుమారు 350 మంది అనుచరులతో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



## బీఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరికలు

కరీంనగర్/ చిగురుమామిడి/ నవంబర్ 15(అక్షరం న్యూస్)

చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామానికి చెందిన 30మంది యువకులు, బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు, ఎస్.కె సిరజ్ అధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే సతీష్ కుమార్ నాయకత్వాన్ని బలపరుస్తూ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి సతీష్ కుమార్ పార్టీలోకి ఆహ్వానించారు. ప్రతిరోజు వివిధ పార్టీల నుండి యువకులు, మహిళలు, నాయకులు పెద్ద ఎత్తున చేరుతున్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని వారందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ పార్టీలో అందరికీ సమున్నత స్థానం కల్పిస్తామని సతీష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య, మహిళా విభాగం అధ్యక్షురాలు అందే సుజాత, జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ జంగ రమణ రెడ్డి, వైస్ ఎంపీపీ రాజిరెడ్డి, కోమటి రెడ్డి జేయ్ పాల్ రెడ్డి, బీమర లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల సంగం నియమావళిని తు.చ. తప్పక పాటించాలి

**పొరపాట్లుకు తావు లేకుండా అభ్యర్థులకు గుర్తులు కేటాయించాలి ఎన్నికల అధికారి :ప్రియాంక అల**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్.15/అక్షరం న్యూస్‌బీ నామినేషన్లు ఉప సంహరణ తదుపరి పోటీ చేయు అభ్యర్థుల తుది జాబితా ప్రకటించినందున అభ్యర్థులకు గుర్తులు కేటాయింపులో ఎన్నికల సంగం నియమావళిని తు.చ. తప్పక పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల రిటర్నింగ్ అధికారులకు సూచించారు. బుధవారం ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లాలోని ఐదు నియోజకవర్గాల రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులతో ఐడిఓసి మినీ సమావేశపు హాలు నుండి టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎలాంటి పొరపాట్లుకు తావు లేకుండా అభ్యర్థులకు గుర్తులు కేటాయించాలని చెప్పారు. విధులు నిర్వహించు సిబ్బంది ఓటు హక్కు వినియోగానికి వచ్చిన దరఖాస్తులు రిజిస్టర్ లో నమోదులు చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో పినపాక, ఇల్లందు, కొత్తగూడెం, భద్రాచలం, అశ్వారావుపేట నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు ప్రతీక్ జైన్, కార్తిక్, శిరీష, మంగిలాల్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచ మైనార్టీల ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొన్న సీపీఐ అభ్యర్థి కూనంనేని



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ పాల్వంచ/ నవంబర్.15/అక్షరం న్యూస్ పాల్వంచ పట్టణ కేంద్రంలోని ఇందిరానగర్ కాలనీలో మైనార్టీల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని ప్రసంగించిన కాంగ్రెస్ సిపిఎం తెలంగాణ జన సమితి పార్టీలు బలపరిచిన సిపిఐ కొత్తగూడెం నియోజకవర్గ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగూడెం పాల్వంచ ను మరింత అభివృద్ధి చేసేందుకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు నాగ సీతారాములు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత తూము చౌదరి,సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు నర్రాటి ప్రసాద్, మైనార్టీ సంఘం నేతలు యస్కే గౌస్, ఖాజా అబ్దుల్, హాశం, రెహమాన్, కాంగ్రెస్, సిపిఐ, మైనార్టీ సంఘాల నేతలు పాల్గొన్నారు.

# మార్పు కోసం ప్రయత్నం చేద్దాం

- రూ.3వేల కోట్ల అభివృద్ధి ఎక్కడో చూపండి..
- అభివృద్ధి పనులపై శ్వేత పత్రం విడుదల చేయండి..
- రాజకీయాలకు నినాదం మారుస్తా..
- “రోబో” గుర్తుపై అమూల్యమైన ఓటు వేయండి
- మర మనిషిని కాదు మనసున్న మనిషిని..
- విలేకరుల సమావేశంలో కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే స్వతంత్ర అభ్యర్థి ఇమంది ఉదయకుమార్..




భద్రాద్రి కొత్తగూడెంజిల్లా/కొత్తగూడెం/నవంబర్ 15/అక్షరం న్యూస్ :

మార్పు కోసం తాను చేస్తున్న ప్రయత్నంలో అందరూ భాగస్వాములు కావాలని నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలకు సముచితమైన న్యాయం కావాలంటే హామీలు ఇచ్చి తప్పుకునే నేతలను మర్చిపోవాలని స్వచ్ఛమైన పాలన కోసం అనునిత్యం ప్రజల మధ్య ఉంటూ వాళ్ళ సమస్యల పరిష్కారానికి మార్గం చూపే నాయకుడిని ఎన్నుకోవాలని ఆజాద్ అధికార సేన పార్టీ బలపరుస్తున్న కొత్త కూడా నియోజకవర్గ ఎమ్మెల్యే స్వతంత్ర అభ్యర్థి ఇమంది ఉదయ్ కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలో కొత్తగూడెంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రోజుకో పార్టీ పూటకు ఒక కండువాను మార్చే నేతలను ఇంటిదారి పట్టించాలని ఎంతకాలం కొత్తగూడెం నియోజకవర్గం ప్రజలను మోసం చేస్తూ వస్తారని రూ 3 వేల కోట్ల రూపాయల అభివృద్ధి చేశామని చెప్పుకుంటున్న నేతలకు ఇదే నా సవాలు విసురుతున్నానని ఛాలెంజ్ చేశారు. 3000 కోట్ల రూపాయలతో అభివృద్ధి చెందితే కొత్తగూడెం మరో అమెరికాగా మారుతుందని గుంతలు పడ్డ రోడ్లు కంపు కొడుతున్న డ్రైనేజీలు అభివృద్ధికి నోచుకోని గ్రామాలు ఉండవని గత పాలకులు వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసిన మాట నిజమైతే రుజువులతో కూడిన శ్వేత పత్రాన్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. టూరిస్ట్ గా వచ్చి టూరిస్ట్ గా పోయే వారి మాటలు నమ్మొద్దని ప్రజలను కావాలనే మభ్య పెట్టేందుకు మాయదారి మోసాలతో మరోసారి పన్నాగం పండుతున్నారని కొత్తగూడెం నియోజకవర్గం ప్రజలు విశ్వసించరని ఎద్దేవా చేశారు. కొత్తగూడెం నియోజకవర్గం లో గతలో చేసిన ఎమ్మెల్యే జలగం వెంకటరావు తీసుకున్న దత్తత గ్రామం అయిన దంతెల బోరు పరిస్థితి చూస్తే ఇట్టే అర్థమవుతుందని గంపెడు మన్ను పోయలేదు ఒక బోరు కూడా వేయలేదని ఆరోపించారు. తాను ఎమ్మెల్యేగా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న తాను చుంచుపల్లి మండలంలోని గరిమెళ్ళ పాడు గ్రామాన్ని దత్తత తీసుకొని వారికి కూడు గూడు నీడ కల్పించడంలో విజయం సాధించానని వారికి ఇంటి స్థలాల సాధన కోసం దశలవారీగా పోరాటం చేసీ సాధించుకున్న చరిత్ర నాకు ఉందని అవసరమైతే ఆ గ్రామాన్ని స్వయంగా పాత్రికేయలే సందర్శించి నిజం తెలుసుకోవాలని సవాల్ విసిరారు. నీతిమాలిన రాజకీయాలను ప్రదర్శిస్తూ నమ్ముకున్న కార్యకర్తలను నట్టేట ముంచి ధృతరాష్ట్రుడి కౌగిలిగా వారు అనుకున్న శత్రువులను కౌగిలించుకొని వారితో మమేకమై స్వార్థపూరిత రాజకీయాలకు అర్థాన్ని ఇచ్చారని అలాంటి నాయకులు నమ్మే పరిస్థితి లేదని ఎద్దేవా చేశారు. కొత్తగూడెం నియోజకవర్గంలోని స్థానికుడిగా సాధారణమైన ఆర్టీసీ కుటుంబంలో పుట్టి జర్నలిస్టుగా సమస్యలపై పోరాడి జరిగే ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసేందుకు మీ ముందు నిలబడ్డానని పూర్తిస్థాయిలో తన ఎన్నికల గుర్తు “రోబో” పై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపించాలని కోరారు. ఈ సమావేశంలో ఆయన తనయుడు ఇమంది గణేష్, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



## లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే స్కానింగ్ సెంటర్లపై నిరంతర నిఘా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్.15 /అక్షరం న్యూస్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ లోని ఐడిఓసి కార్యాలయంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ జె.వి.ఎల్ శిరీష ఆధ్వర్యంలో పి సి పి ఎన్ డి టి జిల్లా అడ్వైజరీ కమిటీ సమావేశమును నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా అడ్వైజరీ కమిటీ నందు ఆరు కొత్తగా నియమించిన స్కానింగ్ సెంటర్లు మరియు నాలుగు సెంటర్లను రెన్యువల్ కు అనుమతి ఇవ్వడంపై తీర్మానం చేయడం జరిగినది. అదేవిధంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ... జిల్లాలో ఎక్కడైతే అబార్షన్ రేటు మరియు ఆడపిల్లల సంఖ్య తక్కువగా ఉన్న ఏరియాలలో నిర్వహిస్తున్న స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేయవలెనని, మరియు ఆయా ప్రాంతాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని , లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన స్కానింగ్ సెంటర్లపై నిఘా ఉంచి వారికి చట్టపరమైన శిక్షలు వేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు డాక్టర్ ముక్కంటేశ్వర, డాక్టర్ చైతన్య, డాక్టర్ కోరా శ్రీ డాక్టర్ అనూష, డాక్టర్ నరేందర్, డి పి ఆర్ ఓ శ్రీనివాస రావు, డిప్యూటీ డెమో ఎండి ఫయాజ్ మోయుద్దిన్,నాగలక్ష్మి ,బేబీ పాల్గొన్నారు.



## సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు గుగులోతుధర్మ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలి

**రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్..**

భద్రాద్రి జిల్లా/కొత్తగూడెం/నవంబర్15/అక్షరంన్యూస్ :

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఇటీవల మృతి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు గుగులోతు ధర్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ధర్మ దశదిన కర్మకాండ కొత్తగూడెం క్లబ్ ప్రాంగణంలో బుధవారం కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషుల మధ్య జరిగింది.ఈ కార్యక్రమానికి ఎంపీ రవిచంద్ర హాజరై ధర్మకు ఘనంగా నివాళులర్పించి ఆయన భార్య కౌసల్య, కుమారుడు రవికిరణ్,కుమార్తె విజయభాయి, అల్లుడు జీవన్ బాబులతో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు, సానుభూతి ప్రకటించారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ ధర్మతో తనకున్న పరిచయాన్ని, సాన్నిహిత్యాన్ని గుర్తు చేసుకున్నారు.ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.

## పొన్నం ప్రభాకర్ అన్న విజయం ఖాయం!

- అక్కన్నపేట అంతా పొన్నమన్న వెంటే..
- యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పాండ్రాల దాము..



అక్కనపెట్ /సిద్దిపేట నవంబర్ 16(అక్షరం న్యూస్ )

హుస్నాబాద్ నియోజకవర్గంలో పోన్నం ప్రభాకర్ అన్న గెలుపు ఖాయమని యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పాంద్రాల దాము అన్నారు. బుధవారం అక్కన్నపేట మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ముఖ్య నాయకులతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గిరిజన జనాభా ఉన్నటువంటి అక్కన్నపేట మండల కేంద్రం అభివృద్ధిలో వెనుకబడిపోయిందని అన్నారు. ఇప్పటివరకు ఎంపీడీవో, ఎమ్మార్వో కార్యాలయాలు కూడా నిర్మించలేదని అన్నారు. అసలు అక్కన్నపేట నాయకులకు చిత్తశుద్ధి ఉంటే ఈ మండల అభివృద్ధి కోసం పోరాడే వాళ్ళని, కొత్త మండలం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికార యంత్రాంగానికి సంబంధించి ఆఫీసులు ఏర్పాటు చేయలేదని వాపోయారు. అక్కన్నపేట మండలం అభివృద్ధిలో పూర్తిగా వెనుకబడిపోయిందని, హుస్నాబాద్ ఎమ్మెల్యే గిరిజనులను విస్మరించారని తెలియజేశారు. ఇక గౌరవెల్లి ప్రాజెక్టు కుర్చీ వేసుకుని నిర్మిస్తానని చెప్పిన సీఎం కేసీఆర్ ఇప్పటివరకు పూర్తి చేయకపోవడం సిగ్గుచేటని, ప్రాజెక్టు ద్వారా ఒక్క ఎకరాకు కూడా నీరు అందలేదని, ఇదే ఎమ్మెల్యే సతీష్ కుమార్ అసమర్థ పాలనకు నిదర్శనమని తెలియజేశారు. అలాగే నిర్వాసితులకు బేడీలు వేసిన గొప్ప ఎమ్మెల్యే సతీష్ కుమార్ అని అన్నారు. మండల కేంద్రంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా రాలేదని, బీసీ బందు పేరుతో ఊరించారని తెలియజేశారు. ఇలా అక్కన్నపేటను ఎలాంటి అభివృద్ధి కూడా చేయలేని ఎమ్మెల్యేను తప్పకుండా ప్రజలు ఓడిస్తారని, పొన్నం ప్రభాకర్ అన్న విజయం ఖాయమని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నకీర్తి మునిరాజ్,టౌన్ అధ్యక్షులు దేవునూరి రాజు, మండల ప్రధాన కార్యదర్శి పత్తిపాక త్రిమూర్తి, గ్రామ శాఖ యూత్ అధ్యక్షులు బండి రాజు, సూదిల సతీష్, మునిగే రాజు, చింతల సతీష్, సురేందర్, రమేష్, చెన్న రాయుడు,విక్రమ్,బండి అఖిల్,శ్రీధర్ యాదవ్, చిరంజీవి,సాంబరాజు,రాకేష్,అనిల్,శ్రీనివాస్,రమేష్ నాయక్, సాయికుమార్, శేఖర్, దిలీప్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ లోకి చేరికలు



వెల్గటూర్ /జగిత్యాల/అక్షరం న్యూస్ :- మండలంలోని కిషన్ రావు పేట గ్రామం నుండి రజక సంఘం సభ్యులు ఏదునూరీ నర్సింహస్వామి సంఘ సభ్యులు బిఆర్ఎస్ పార్టీకి కొప్పులఈశ్వర్ మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం చేసి మంత్రి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరడం జరిగింది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609